



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 29 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 154

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ చవితి సా.5.17, విశాఖ సా.5.55 వర్జ్యం రా.10.05 నుంచి 11.45 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.34 నుంచి 9.23 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.20 వరకు

# కాంగ్రెస్‌లోకి కేకే



## కూతురుతో సహా టీఆర్ఎస్‌కు ఝలక్

- ఫామ్ హౌస్‌కు వచ్చిన కేశవరావుపై కేసీఆర్ తీవ్ర అసహనం?
- పార్టీలో మీకు, కూతురుకు ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ పార్టీని ఎందుకు వీడతారన్న కేసీఆర్
- అధికారం పోగానే పార్టీని వీడుతున్నారని ఆవేదన
- కేకేతో పాటు పార్టీ వీడుతున్న పలువురు నేతలపై కేసీఆర్ తీవ్ర అసహనం



బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ కె.కేశవరావుపై ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. కేకే పార్టీ మారనున్నట్లుగా కొన్నిరోజులుగా జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈరోజు ఆయన ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్కు వెళ్లారు. తన కుటుంబం పార్టీ మారనున్నట్లు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారని, ఈ సమయంలో కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారని అంటున్నారు. మీడియా కథనాల మేరకు పార్టీలో కేకేకు, ఆయన కూతురుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ పార్టీని ఎందుకు వీడుతున్నారంటూ కేసీఆర్ నిలదీశారు.

3 లో

## మన భవిష్యత్తు కోసం

# సిద్ధంకండి


- ఈ చిన్నోడు చేసినంత ఆ ముసలాయన చేయలేకపోయాడు
- 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా?
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2 లో

అక్కాచెల్లెమ్మల ముఖాల్లో సంతోషం నింపేందుకు, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు గత 58 నెలల కాలంలో తాను బటన్‌లు నొక్కి నేరుగా అకౌంట్‌లలో నగదు జమ చేస్తున్నానని ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన ఆయన రెండో రోజైన గురువారం ఎర్రగుంట్లలో ప్రజలు, మేధావులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఎక్కడా లంచాలు, ఎక్కడా వివక్ష లేవు. ఏ పార్టీ అని చూడకుండా అర్హత ఉంటే చాలూ సంక్షేమ పథకాలు అంది స్తున్నాం. ప్రభుత్వ పథకాలతో కేవలం ఒక్క ఎర్రగుంట్లలోనే 93 శాతం మంది లబ్ధి పొందారు అని సీఎం జగన్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని స్వయంగా ఆయన గణాంకాలతో వివరించారు.

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు



- 655 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 203 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4 శాతం వరకు పెరిగిన బజాజ్ ఫిన్ సర్వ్ షేరు విలువ

5 లో

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఈడీ కస్టడీని పొడిగింపు



- ఏప్రిల్ 1 వరకు కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు
- తన భర్త ఆరోగ్యం బాగాలేదు... వేధిస్తున్నారన్న కేజ్రీవాల్ భార్య
- రౌస్ అవెన్యూ కోర్టు ప్రాంగణంలో కేజ్రీవాల్ ఆరోగ్యంపై మీడియా ప్రతినిధుల ప్రశ్న

6 లో

## తాగునీటిని వృధా కానివ్వొద్దు



- నీటి ఎద్దడి గల ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించండి
- అన్ని సిపిడబ్ల్యుఎస్ పథకాలను పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోండి
- తాగునీటి సరఫరా పరిస్థితులను గ్రామ స్థాయి వరకూ ప్రతి రోజు పర్యవేక్షించండి

7 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఇంటింటికి జాతీయ

# మేనిఫెస్టో



7 లో

- వ్యూహాత్మకంగా ముఖ్యమంత్రి అడుగులు
- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా రాష్ట్రంగా మారిన జాతీయ గ్యారెంటీలు
- కార్యాచరణ కమిటీ ఏర్పాటు

పజల ముంగిట్లోకి జాతీయ మేనిఫెస్టోని తెలంగాణ రాష్ట్రంలో తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ సీట్లను సాధించాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి మరియు టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టాన వర్గం సలహాలు, సూచనలతో ప్రత్యేకంగా జాతీయ మేనిఫెస్టోను ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.రాష్ట్రస్థాయిలో అంటే తెలంగాణలో నేషనల్ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలను ఆకర్షించేందుకు ఆయన ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నారు. అంతేకాకుండా పార్టీ యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేశారు.

## రాష్ట్రంలో జగనాసుర


# వధ తథ్యం

- దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చి దళితుల గొంతు కోశాడు
- శింగనమల తిరగబడుతుంది..చరిత్ర తిరగరాస్తుంది
- అనంతపురంలో కియా మన బ్రాండ్...జాకీ పారిపోవడం జగన్ రెడ్డి బ్రాండ్
- వివేకా హత్యపై జగన్ రెడ్డి చెప్పని అబద్ధమంటూ లేదు



2 లో

## అంతా ఇంతే!




సుధీర్ఘకాలం కాంగ్రెస్‌లో ఉండి వచ్చిన వ్యక్తి అప్పుడే వద్దంటే పోయేది

## ఫోన్ టాపింగ్ కేసును

# సిబిఐకి అప్పజెప్పాలి

- సీఎం రేవంత్ మాటల మరాఠీ
- బిఆర్ఎస్ సమయంలో జరిగిన అవినీతిపై విచారణ ఎందుకు జరపడం లేదు
- ఫోన్ టాపింగ్ వ్యవహారం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే
- కెసిఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు
- మంత్రిగా కేటీఆర్ గాడిద పళ్ళు తోమారా
- రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



3 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పరులను జైల్లో వేస్తామని మాటలకే పరిమితం అయ్యాడు తప్ప చర్యలు లేవని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డి లీక్ వీరుడు కాదు గ్రీక్ వీరుడు అని నిరూపించుకోవాలనుకుంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## ఆశీర్వదించండి

# సేవ చేస్తా



3 లో

- మోడీతోనే మేకింగ్ ఇండియా సాధ్యం
- అహంకారంతో ఊగిపోయిన కేసీఆర్ పని ఏమైంది
- విజ్ఞులైన ఓటర్లారా గెలిపించండి
- బిజెపి మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

## విశాఖ డ్రగ్స్ కేసుతో మాకు

# సంబంధం లేదు

- విశాఖ పోర్టులో డ్రగ్స్ కంటైనర్ కలకలం
- మీదంటే మీది అనుకుంటున్న అధికార, విపక్షాలు
- పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడి పేర్లు ప్రస్తావిస్తున్న వైసీపీ
- అనవసర ఆరోపణలు చేయొద్దన్న పురందేశ్వరి



7 లో

విశాఖ పోర్టుకు బ్రెజిల్ నుంచి వచ్చిన ఓ కంటైనర్ లో 25 వేల కిలోల డ్రగ్స్ ఉండడం కలకలం రేపింది. అయితే, ఇది వైసీపీ నేతలకు చెందిన డ్రగ్స్ డీల్ అని టీడీపీ ఆరోపిస్తుండగా... బీజేపీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడి ప్రస్తావన తీసుకువస్తూ వైసీపీ ఆరోపణలు చేస్తోంది.

## గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపండి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో అక్రమ మద్యం, గంజాయి సాగు, ఇతర మత్తు పదార్ధాల రవాణా,విక్రయ దారులపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో, పోలీస్ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఎక్సైజ్ , స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో, పోలీస్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోను అక్రమ మద్యాన్ని, గంజాయి తదితర మాదక ద్రవ్యాల సరఫరా,వాడకంపై ఉక్కు పాదం మోపాలని ఆయా విభాగాల అధికారులకు స్పష్టం చేశారు. ఇందుకు గాను సరిహద్దు రాష్ట్రాల డిజిపిల సమన్వయంతో వీటితో సంబంధం ఉన్న కింగ్ పిన్లను గుర్తించి వారిని పిడి యాక్టు కింద అరెస్టు చేయాలని ఆదేశించారు.అదే విధంగా సరిహద్దు రాష్ట్రాల చెక్కు పోస్టుల్లో నిఘాను మరింత పటిష్టం చేయాలని చెప్పారు.నిఘాను కేవలం చెక్కు పోస్టులకే పరిమితం కాకుండా ఆయా గ్రామాల్లోని ఇతర మార్గాలు,సోర్సులపై కూడా నిఘాను ముమ్మరం చేసి దీనిలో భాగస్వాములైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగుచేసే గిరిజనులకు ఆపరేషన్ పరివర్తన కింద గంజాయి సాగుకు ప్రత్యామ్నయంగా ఇతర పంటల సాగుకు ప్రోత్సంహించాలని పోలీస్, ఎక్సైజ్,సెబ్ విభాగాల అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. అక్రమ మద్యం,మాదక ద్రవ్యాల రావాణా,వినియోగం నియంత్రణ చర్యలు కేవలం ఎన్నికల వరకే పరిమితం చేయకుండా పూర్తి స్థాయిలో నియంత్రించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల నేపధ్యంలో రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం ముఖ్యంగా చీఫ్ లిక్కర్ తీసుకువచ్చే అవకాశాలున్నందున సరిహద్దు రాష్ట్రాల చెక్కు పోస్టులతో పాటు రాష్ట్రంలో గల అన్ని చెక్కు పోస్టుల్లోను నిఘాను అధికం చేసి అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రజల్లో ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో కమీషనర్ యం.రవిప్రకాశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 6 రాష్ట్రాలతో అంతర్ రాష్ట్ర సరిహద్దు కలిగి ఉందని తెలిపారు.

# భవిష్యత్తు కోసం సిద్ధంకండి

● ఈ చిన్నోడు చేసినంత ఆ ముసలాయన చేయలేకపోయాడు

● 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా?

● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నంద్యాల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అక్కాచెల్లెమ్మల ముఖాల్లో సంతోషం నింపేందుకు, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు గత 58 నెలల కాలంలో తాను బటన్‌లు నొక్కి నేరుగా అకౌంట్‌లలో నగదు జమ చేస్తున్నానని ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన ఆయన రెండో రోజైన గురువారం ఎర్రగుంట్లలో ప్రజలు, మేధావులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. సీఎం జగన్ మాట్లాడుతూ ఎక్కడా లంచాలు, ఎక్కడా వివక్ష లేవు. ఏ పార్టీ అని చూడకుండా అర్హత ఉంటే చాలూ సంక్షేమ పథకాలు అంది స్తున్నాం. ప్రభుత్వ పథకాలతో కేవలం ఒక్క ఎర్రగుంట్లలోనే 93 శాతం మంది లబ్ధి పొందారు అని సీఎం జగన్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని స్వయంగా ఆయన గణాంకాలతో వివరించారు. అమ్మ ఒడి కింద ఒక్క ఎర్రగుంట్లలో 1,043 మంది తల్లులకు లబ్ధి చేకూరింది. రూ. 4.69 కోట్లు అందించారు. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 3 కోట్లకు పైగా అందించారన్నారు.

మన భవిష్యత్తు కోసం ఓటేయాలి : ఎర్రగుంట్లలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 కోట్లకుపైగా అందించారని, ఎర్రగుంట్లలో 1,496 ఇళ్లకుగానూ 1391 ఇళ్లకు లబ్ధి చేకూరిందన్నారు. ఎర్రగుంట్లలో చేదోడు కింద రూ. 31.20 లక్షలు అందించారని, మొత్తంగా ఎర్రగుంట్లకు ఈ 58 నెలల కాలంలో రూ. 48.74 కోట్లు అందించారని, ఎర్రగుంట్లలో 93.06 శాతం మందికి సంక్షేమం అందిందన్నారు. నా కంటే ముందు చాలామంది సీఎంలుగా చేశారు. నా కన్నా వయసు, అనుభవం ఉన్న వ్యక్తులు ముఖ్యమంత్రులుగా చేశారు. నా కంటే ముందు 75 ఏళ్ల వయసున్న ఓ ముసలాయన కూడా పరిపాలన చేశాడు. వయసులో నేను చాలా చిన్నోడిని. ఈ చిన్నోడిగా అడుగుతున్నా. 14 ఏళ్లు ముఖ్యమంత్రి గా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా?. ఆలోచన చేయండి. ఈ మార్పు కొనసాగడం ఎంత అవసరమో ఆలోచన చేయండని సీఎం జగన్ ఎర్రగుంట్ల ప్రజలను కోరారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా గ్రామాలు బాగుపడ్డాయని, ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు నాడు-నేడుతో మారిపోయాయన్నారు. మీ బిడ్డ పాలనలో మార్పు ఏ స్థాయిలో జరిగిందో ఆలోచించండి. ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు. మన భవిష్యత్తు కోసం ఓటేయాలి. జరిగిన మంచిని చూసి ఓటేయండని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎర్రగుంట్ల ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో వికలాంగుడైన లబ్ధిదారుడు ప్రసాద్ మాట్లాడుతూ నేను, నా భార్య వికలాంగులం. మాకు పెన్షన్ ఆరు వేలు వస్తోంది. జగనన్న అందిస్తున్న సాయం వల్ల మేము ఎంతో సంతోషంగా ఉన్నాం. జగనన్న మేలు మా జీవితంలో మరిచిపోలేం. సీఎం జగన్ గొంతులా మిమిక్రీ చేయడంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా కేకలు వేశారు. మరో లబ్ధిదారుడు మాట్లాడుతూ తన కుమారుడికి ఆరోగ్య శ్రీ కింద ఎంతో మేలు జరిగింది. పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో చేయాల్సిన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగింది. దీంతో, నా కుమారుడు మీ దయతో ఆరోగ్యంగా ఉన్నాడు. దేశంలోనే నెంబర్ వన్ సీఎం జగన్ అని కితాబిచ్చారు. ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి మాట్లాడుతూ మరో 45 రోజుల్లో ఎన్నికలు జరగనున్నందున అందరూ రకరకాల జిమ్మిక్కులతో పగటివేషగాళ్ల మాదిరి మీ ముందుకు వస్తున్నారు. సీఎం జగన్ 2019లో సుదీర్ఘ పాదయాత్ర చేసినప్పుడు అధికారంలోకి వస్తే రైతు భరోసా, అమ్మఒడి, చేయూత వంటి సంక్షేమ పథకాలతో నవరత్నాలను ప్రకటించారు. ఆ పాదయాత్రలో మీ మద్దతు చూరగొని 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ నేరుగా మీకే అందించారు. గత ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అందివ్వకపోగా దాదావు 650 హామీలను ఇచ్చి ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టిన పరిస్థితి. ఇప్పుడు కూడా మనం ఒకటే చెబుతున్నాం మాకు అధికారం ఇస్తే మీ గ్రామాలను మారుస్తాం, మీ పిల్లలకు మంచి బడులు కట్టిస్తాం, మంచి చదువులు చెప్పిస్తాం, మంచి వైద్యం అందుబాటులోకి తీసుకొస్తాం, మహిళలకు చేయూత అందిస్తామని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తామని కోరుతుంటే ప్రతిపక్షాలు ఏం మాట్లాడుతున్నాయో గమనించండి. ఒకడు అధికారంలోకి వస్తే మా దగ్గర ఎర్రబుక్కు ఉంది, అందులో పేర్లు ఉన్నాయని అంటాడు. అంటే మీరు వేసే ఓటు మీకు మంచి జరగడానికి వేయాలా? వాళ్ల పగలు, ప్రతీకారాలు తీర్చుకోవడానికి వేయాలా? అని మీరందరూ ఆలోచన చేయాలి. ఇంకొకడు మేం అధికారంలోకి వస్తే మీరు గుడుల్లో, బడుల్లో దాచి పెట్టుకోవాలంటాడు. మేం కూడా ఆళ్లగడ్డ వాళ్లమే, గుడుల్లో, బడుల్లో దాచిపెట్టుకోవాల్సిన అవసరం రాదు. కలలు మానుకోండి. అధికారంలోకి వచ్చేది వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఎగిరేది వైఎస్సార్ కాంగ్రెస్ జెండా అన్నారు.

జనం కోసం నిలబడిన జగనన్న : వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలతో నేరుగా మాట్లాడటం ఈ రోజే ప్రారంభిస్తున్నది కాదు. నేను విన్నాను..నేను ఉన్నాను అంటూ జనం కోసం నిలబడినటువంటి ఒకే ఒక ముఖ్యమంత్రి మన జగనన్న. ఓదార్పులో, పాదయాత్రలో మన నుంచి విన్నారు. దాని ఫలితం ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో, ఎలా ఉండాలో ఈ ఐదేళ్లలో చేసి చూపారు. ఇప్పుడు మళ్లీ వినడానికి వచ్చారు. పేదల కోసం పెత్తందారులందరితో యుద్ధం చేస్తున్నారు. అక్కచెల్లెమ్మల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం నిలబడాలంటే ఏం చేయాలో వినడానికి వచ్చారు. సామాన్యులకు ఇస్తున్నటు వంటి భరోసా శాశ్వతంగా నిలబడాలంటే ఏం చేయాలో అన్న వినడానికి వచ్చారన్నారు.

## బోండా ఉమా భవిష్యత్తు రాజకీయ సన్యాసం తీసుకోవడమే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస రావు గురువారం నియోజకవర్గంలో స్థానిక 29వ డివిజన్ మధుర నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మిపతి, తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్దిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్ధించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ డివిజన్ పర్యటనలో భాగంగా 29 వ డివిజన్ లో పర్యటించడం జరిగిందన్నారు. అందరితో కలిసి పర్యటించామన్నారు. ఆర్ యు బి కొంత ఆలస్యం అయిందని, కొద్ది రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు కొంత చెప్పారని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు మీటింగ్ లకు స్పందన కరువు అయిందని, ప్రజలు జగన్ సభలకు వేలాదిగా వస్తున్నారన్నారు. బోండా ఉమా ఎమ్మెల్యే గా ఉన్నవుడు ప్రజలకు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు. బోండా భవిష్యత్తు రాజకీయ సన్యాసం తీసుకోవడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకుల నియామకం



వెలగపూడి, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను భారత ఎన్నిక సంఘం నియమించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 1987 బ్యాచ్ కి చెందిన రిటైర్డు ఐ.ఏ.ఎస్. అధికారి రామ్ మోహన్ మిశ్రాను స్పెషల్ జనరల్ అబ్జర్వరుగా, 1984 బ్యాచ్ కి చెందిన రిటైర్డు ఐ.పి.ఎస్ అధికారి దీపక్ మిశ్రాను స్పెషల్ పోలీస్ అబ్జర్వరుగా, 1983 బ్యాక్ కి చెందిన రిటైర్డు ఐ.ఆర్.ఎస్ అధికారి నీనా నిగమ్ ను స్పెషల్ ఎక్సపెన్డిచర్ అబ్జర్వరునిగా నియమించినట్లు ఇ.సి.ఐ. నుండి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు. ఈ ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు భారత ఎన్నికల సంఘం కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరవుతున్నారన్నారు. ఈ ముగ్గురు రాష్ట్ర పత్యేక పరిశీలకులు వచ్చే వారం నుండి రాష్ట్రంలో పర్యటిస్తారని, ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇ.సి. మార్గ దర్శకాలను పటిష్టంగా అమలు పర్చే అంశం, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, సమస్యాత్మకమైన ప్రాంతాలతో పాటు ఓటర్లను ఆకర్షించే, ప్రేరేపించే తాయిలాల నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, లా ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలతో ఎన్నికల సంఘం నిర్వహించే సమావేశాల్లో వీరు పాల్గొని, వారి విలువైన అనుభవాలను, సూచనలు, సలహాలను ఇస్తారని తెలిపారు.

# రాష్ట్రంలో జగనాసుర వధ తథ్యం

● దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చి దళితుల గొంతు కోశాడు ● శింగనమల తిరగబడుతుంది..చరిత్ర తిరగరాస్తుంది ● అనంతపురంలో కియా మన బ్రాండ్...జాకీ పారిపోవడం జగన్ రెడ్డి బ్రాండ్ ● వివేకా హత్యపై జగన్ రెడ్డి చెప్పని అబద్ధమంటూ లేదు ● రాష్ట్రాన్ని సర్వ నాశనం చేయడానికి కంకణం కట్టుకున్న ద్రోహి జగన్ రెడ్డి ● నీళ్లు ఇస్తే బంగారం పండించగల భూములు అనంతపురం సొంతం ● మనం మహాశక్తితో ఆడబిడ్డను గౌరవిస్తే..జగన్ రెడ్డి సొంత చెల్లెళ్ల పుట్టుకనూ ప్రశ్నిస్తున్నాడు యువత తమ భవిష్యత్తు కోసం ముందుకు రావాలి

అనంతపురం జిల్లా, బుక్కరాయసముద్రం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



అనంతపురం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రేపు ఎన్నికల్లో గెలుస్తున్నాం. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం. శింగనమలలో ఈ సారి పసువు జెండా ఎగరేయబోతున్నామని ఇక్కడకొచ్చిన జనం చూస్తే అర్థమైపోతుంది. ఈ ఎన్నికలు మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు మార్చే ఎన్నికలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సభకు వచ్చిన ప్రజా ఉద్యృఎతి చూస్తుంటే మే 13న జరగబోయే ప్రజా సునామీ కళ్లకు కనిపిస్తోంది. ఐదేళ్లలో రాష్ట్రానికి, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నెమరు వేసుకుని ఓటు వేయాలి. నరకాసుర వధ చేసి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి గడువు 46 రోజులు మాత్రమే. బటన్ నొక్కా అని చెప్పే జగన్ రెడ్డి బటన్ నొక్కి వేస్తున్నదెంత, బొక్కుతున్నదెంతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల్లో జరిగిన అన్యాయం, దోపిడీ గురించి ప్రతి ఇంట్లో చర్చ జరగాలని, రూ.10 ఇచ్చి రూ.100 లాక్కుంటున్న జలగ ఈ జగన్ రెడ్డి అన్నారు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని ఎన్నికలకు ముందు చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వరుసగా పెంచుకుంటూ పోయారని, టీడీపీ హయాంలో రూ.200 ఉండే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 అయ్యింది. దీనిపై చర్చించాలి. పెట్రోల్ డీజిల్ ధరలు, ఆర్టీసీ ఛార్జీలు ఎందుకు పెరిగాయో, ఎంతలా పెరిగాయో ప్రజలు ఆలోచించుకోవాలి. చెత్తపై కూడా పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జలగ. మద్యం క్వార్టర్ అప్పుడు రూ.60 ఉంటే ఇప్పుడు రూ.200 చేశాడు. ధరలు పెంచి, పేదల రక్తం తాగుతూ, తాడేపల్లి కొంప నింపుకుంటున్నాడు. కల్తీ మద్యం తాగి ప్రజల ప్రాణాలు పోతున్నాయి. రేట్లు పెంచుకుంటూ పోవడం ద్వారా మద్య నిషేధం చేస్తానంటూ ప్రజల చెవిలో పూలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. వీరోచితంగా పోరాడే యువత మన రాష్ట్రంలో ఉన్నారు. జాబ్ క్యాలెండర్ అన్నాడు. మెగా డీఎస్సీ అన్నాడు. ఐదేళ్లు పూర్తైంది. ఒక్క డీఎస్సీ ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా అర్హుడేనా?. మనం వస్తే పెట్టుబడులొస్తాయి. పరిశ్రమలొస్తాయి. ఉద్యోగాలొస్తాయి. అనంతపురంలో కియా మన బ్రాండ్. జాకీ పారిపోయిందంటే అది జగన్ రెడ్డి బ్రాండ్. పెట్టుబడులు తరిమేయడం జగన్ పని. పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉద్యోగాలివ్వడం మన బ్రాండ్. ముఖ్యమంత్రిగా నా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. పిల్లలకు ఉద్యోగాలివ్వడం లేదు. గంజాయి, మద్యం, డ్రగ్స్ తెచ్చి యువత జీవితాలను నాశనం చేస్తున్నాడు. పిల్లలు బాగుండాలని తల్లిదండ్రులు ఆలోచిస్తారు. బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలనుకుంటారు. జగన్ రెడ్డి అనే దుర్మార్గుడి పాలనలో ఉద్యోగాల్లేక మద్యం, గంజాయి, డ్రగ్స్ కి అలవాటు చేస్తున్నాడు. ఓటింగ్ రోజున గ్రామాలన్నీ ఏకం కావాలి. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఏకం కావాలి. మన భవిష్యత్తు కోసం అందరమూ పని చేయాలి. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన, సర్వ నాశనం చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టి భవిష్యత్తును కాపాడుకుందాం. ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకి ఓటు వేయించేలా ఒప్పించాలి. భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పించాలి. జగన్ రెడ్డి అరాచకానికి ప్రతి వర్గమూ నష్టపోయింది. రైతులు, వ్యాపారులు, కూలీలు, ట్రాన్స్ పోర్టు రంగమూ నష్టపోయింది. నష్ట పోయిన ప్రతి రంగమూ అభివృఎద్ధిలోకి రావాలంటే, లాభాల్లోకి రావాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

సామాజిక న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం : దళితులందరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో 1996-97లోనే ఏ, బీ, సీ, డీ వర్గీకరణ తీసుకొస్తే దాన్ని రాజశేఖర్ రెడ్డి నాశనం చేశారు. కేంద్రం లోని ఎన్డీఏ చేసేందుకు ముందుకు రావడం సంతోషకరం. సామాజిక న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ప్రజలు తెలుసుకోవాలి. దళితులకు న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళితుల గొంతు కోశాడు. దగా చేశాడు. దళితుల కోసం అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి కార్పొరేషన్లు నిర్వీర్యం చేశారని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్స్, కులాంతర వివాహాలు సహా అన్ని దళిత పథకాలు రద్దు చేశారని ఆరోపించారు. విదేశాల్లో చదువుకునే వారికి అంబేద్కర్ విదేశీ విద్య తీసుకొస్తే అంబేద్కర్ పేరు తీసి ఈ దుర్మార్గుడి పేరు పెట్టుకున్నారు. దళితులకు స్వాతంత్ర్యం లేదు. నిలబడి మాట్లాడే పరిస్థితి లేదని, అహంకారంతో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. 6 వేలకు పైగా తప్పుడు కేసులు పెట్టారని. 180 మంది దళితుల్ని హత్య చేశారన్నారు. కాకినాడలో ఏకంగా వైసీపీ ఎమ్మెల్సీ దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే హంతకుడి భుజాలపై చేతులేసుకుని ప్రోత్సహిస్తున్నాడు. దళితులంతా ఏకం కావాలి. దళితులకు న్యాయం చేసే ఏకం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ వెన్నెముక బీసీలు. వారికి ఈ పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుంది. భవిష్యత్తులో అన్ని రకాలుగా ప్రోత్సహించే ఏకైక పార్టీ తెలుగుదేశం. జగన్ రెడ్డి రాగానే బీసీలకు అమలు చేసిన 30కి పైగా పథకాలు రద్దు చేశారని, ఆదరణ, కార్పొరేషన్ రుణాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోతతో ఎవరూ చేయనంతటి దగా చేశారని విమర్శించారు.

## అచ్చెన్నాయుడుకి ఏపీ హైకోర్టులో ఊరట



వెలగపూడి, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :ఏపీ టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అచ్చెన్నాయుడుకి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అచ్చెన్నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఈరోజు హైకోర్టులో వాదనలు జరిగాయి. వాదనల అనంతరం హైకోర్టు కీలక ఉత్తర్వులను జారీ చేసింది. అచ్చెన్నపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇప్పటికే ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఇటీవల ఈ పిటిషన్ పై వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16కి వాయిదా వేసింది.

## ఇంటింటికి జాతీయ మేనిఫెస్టో

● వ్యూహాత్మకంగా ముఖ్యమంత్రి అడుగులు

● పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా రాష్ట్రంగా మారిన జాతీయ గ్యారెంటీలు ● కార్యాచరణ కోసం కమిటీ ఏర్పాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రజల ముంగిట్లోకి జాతీయ మేనిఫెస్టోని తెలంగాణ రాష్ట్రంలో తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ సీట్లను సాధించాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి మరియు టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టాన వర్గం సలహాలు, సూచనలతో ప్రత్యేకంగా జాతీయ మేనిఫెస్టోను ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.రాష్ట్రస్థాయిలో అంటే తెలంగాణలో నేషనల్ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లడం ద్వారా ప్రజలను ఆకర్షించేందుకు ఆయన ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. అంతేకాకుండా పార్టీ యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేశారు. జాతీయ అంశాలతో కూడిన మేనిఫెస్టోను ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం రూపొందించింది. ఆ మేరకు జాతి కోసం విడుదల చేసింది కూడా. అయితే జాతీయ మేనిఫెస్టో లోని అంశాలన్నీ సామాన్య ప్రజలకు కూడా అనుగుణంగా ఉండడంతో దానిని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో సంకల్పించారు. ఆలోచించిందే తడవుగా చక చక పావులు కదువుతున్నారు. ఫలితంగానే గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని పార్టీ పరంగా నియమించడం జరిగింది. ఈ కమిటీకి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోకు చైర్మన్గా వ్యవహరించిన పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మళ్లీ చైర్మన్ గా నియమించారు. మరో ఆరుగురిని సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ కమిటీ 15 రోజుల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ప్రజలకు ఏ విధంగా జాతీయ మేనిఫెస్టో అంశాలు చేరితే ప్రభావితం చేయవచ్చు అనే అనేక అంశాలపై టీపీసీసీకి నివేదికను సమర్పించడం జరుగుతుంది.ఎన్నికల ప్రణాళిక విషయంలో మంత్రి శ్రీధర్ బాబుకు అపారమైన అనుభవం ఉంది. ఫలితంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబుకు మళ్ళీ ఆ బాధ్యతలను అప్పగించారు. ప్రజల ముంగిట్లోకి జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా శ్రీధర్ బాబు ను నియమించగా, మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి అల్దాస్ జానయ్యను కన్వీనర్ గా నియమించారు. సభ్యులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇంటలెక్చువల్ చైర్మన్ గా ఉన్న ఏ .శ్యాంమోహన్ నియమితులయ్యారు. మిగిలిన సభ్యులుగా మాజీ ఎమ్మెల్సీ కమలాకర్ రావు, టి పి సి సి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ అంబాసిడర్ బి ఎం వినోద్ కుమార్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ మహమ్మద్ రియాజ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ప్రకటించిన గ్యారెంటీలను కూడా జాతీయ మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది .అందువల్ల జాతీయస్థాయిలో ప్రాధాన్యత కలిగిన ఆ గ్యారెంటీలను కూడా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రచారం చేయనున్నారు. అదేవిధంగా మైనార్టీల రిజర్వేషన్, ఎస్సీ ఎస్టీ బీసీ లకు అమలు చేస్తున్న పథకాలు కూడా వివరించడం జరుగుతుంది. అదేవిధంగా దేశంలో కాంగ్రెస్ చరిత్ర, వివిధ రాష్ట్రాలలో పరిస్థితులు ,విద్యా, ఉపాధి, వైద్య, సాంకేతిక వంటి అనేక రంగాలపై కూడా కమిటీ పరిశీలించనున్నది. ఈ కమిటీ ఇచ్చే ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకున్న అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరవున విధానపరమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తారు.

## తెలుగుదేశం పార్టీ వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న, వైసీపీ అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ కు ఎన్డీఏ నేతలు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫి, బిజెపి నేతలు డా. పార్థసారథి, పాతూరి నాగభూషణం, జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ శ్రీ కాళహస్తిలో గోడౌన్ గుట్టు రట్టు చేసినా ఆ కలెక్టర్‌కు చీమ కుట్టినట్లు కూడా లేదు.ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయడం మాకు రోజు వారి పనిగా మారింది. గతంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే రాజకీయ పార్టీలు భయపడేవి. కానీ నేడు ఈసీకి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా నవ్విపోదురు నాకేంటి అన్నట్లు జగన్ రెడ్డి పార్టీ వ్యవహారశైలి ఉంది. శ్రీ కాళహస్తిలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు భారీ ఎత్తున వైసీపీ దాచుకున్న గోడౌన్‌ను మా కార్యకర్తలు పట్టుకుంటే జిల్లా కలెక్టర్‌కు చీమ కుట్టినట్లు కూడా లేదు. ఫిర్యాదు చేయడానికి కలెక్టర్ దగ్గరకు వెళ్తె మా అభ్యర్ధనను వినడానికి కూడా విముఖత చూపించారు. తిరుపతి జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడు వైసీపీ నాయకులందరిని కలిసి శాల్ కప్పిన ఘనాపాటి ఆ కలెక్టర్. గోడౌన్‌లో దొరికినవన్నీ ప్రచార సామాగ్రి అని పంచనామాలు రాశారట. కుక్కర్లు, చీరలు, వాచీలు, ఫ్యాన్‌లు ప్రచార సామాగ్రి ఎలా అవుతుందో ఆ కలెక్టర్ సమాధానం చెప్పాలి. పరిపాలన ఎన్నికల కమిషన్ చేతిలో ఉందో లేక జగన్ రెడ్డి చేతిలో ఉందో మాకు అర్థం కావడం లేదు. కో ఆపరేటివ్ సొసైటీకి అధ్యక్షులుగా ప్రైవేటు వ్యక్తులున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే తక్షణమే వారు ఆ బాధ్యతల నుండి తప్పుకోవాలి. కానీ వారు ఇంకా కొనసాగుతున్నారని ఈసీకి ఫిర్యాదు చేసి వెంటనే వారిని తొలంగించాలని కోరాం అని తెలిపారు.

వాలంటీర్ల బంగారు భవిష్యత్తు మాతోనే సాధ్యమన్న వర్ల : వాలంటీరు వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు. అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం.

# ఉదయగిరి అభివృద్ధి మా బాధ్యత

● త్రాగునీరు, సాగునీటి సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం ● జగన్ సభలకు వస్తున్న ఆదరణతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు ● వైఎస్సార్సీపీకి ద్రోహం చేసిన వారికి తరిమికొట్టండి ● నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి



నెల్లూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తామని, తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. గురువారం ఉదయగిరి నియోజకవర్గం సీతారాంపురం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ ప్రభుత్వంలో మండలంలో పొలంగారిపల్లి నుంచి గంధంవారిపల్లి వరకు 9 కిలోమీటర్లు, బెడుసుపల్లి నుంచి క్రిష్ణంపల్లె వరకు 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మించారని గుర్తుచేశారు. సాగునీటి సరఫరాకు, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సోమశిల ప్రాజక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వెలుగొండ ప్రాజక్టు నుండి నీరు తెప్పిస్తూ మరోవైవు సోమశిల నుండి వచ్చే నీరు చెరువుల్లో నింపి ఈ ప్రాంతానికి సస్యశ్యామలం చేస్తామని, తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు. సీతారాంపురంలో చెరువులన్నింటికీ తెలుగుగంగ, సోమశిల నీటితో ప్రతి ఆరు నెలలకు నింపుతాం. దీంతో సాగునీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. నెల్లూరు ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పార్టీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తాను ఈ ప్రాంత అభివృఎద్ధి, ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరవున 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా హోదా అనుభవించి, పార్టీకి వెన్నుపోటు పొడిచి పరాయి పంచన చేరిన ఫిరాయింవుదారులను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించ వద్దని, అటువంటి వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు 14 సంవత్సరాల పరిపాల నలో రాష్ట్రంలో కరువు కాటకాలు తాండవించాయని, ప్రజలు నిక్కృఎష్ట పాలనను చూసారని, అది ప్రజలెవ్వరూ మర్చిపోకూడదని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని గుర్తుచేశారు. దీంతో సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకుని ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30 న పాలనా పగ్గాలు చేపట్టి న నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించారన్నారు. అప్పుడు వేసిన వునాదులే ప్రస్తుత కురుక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని విజయ పథంలో నడిపిస్తున్నాయన్నారు.

జగన్ సభలతో ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు : జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న సభలకు ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య ఆదరణతో ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్ రథచక్ర కింద ప్రతిపక్షాలు నలిగిపోవడం ఖాయమన్నారు. 5 సంవత్స రాల పాటు సీఎం జగన్ సంక్షేమ రాజ్యం, అభివృఎద్ధి పాలన అందించారన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మేకపాటి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృఎద్ధికి చిత్తశుద్ధితో కృఎషి చేస్తానని హామీ ఇచ్చారు. 2012 నుంచి మూడు సార్లు పార్లమెంట్ కి, 2 సార్లు అసెంబ్లీకి పంపించి ఈ ప్రాంత ప్రజలు మేకపాటి కుటుంబ సభ్యులకు ఎంత గానో ఆదరించారని, రానున్న ఎన్నికల్లో మరోమారు మీ అభిమానం చూపించి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జగనన్న కాలనీ, ఇతర పెండింగ్ బిల్లు త్వరలో క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెల్లూరుకు సంబందించి పెండింగ్ బిల్లులు క్లియర్ చేసామని అన్నారు. అంతకు ముందు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు చేరిన జనసమూహం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఈ జనాదరణ చేస్తే సీఎం జగన్ సంక్షేమ పాలనకు ప్రజలు తమ ఓటుతో సరైన న్యాయం చేస్తారని బావిస్తున్నా నన్నారు. త్వరలో కొత్త మేనిఫెస్టో రాబోతుందని, సీఎం జగన్ మచ్చలేని పాలన సాగించారన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత గొప్పగా ఎవరూ పరిపాలన చేయలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు వాలంటీర్ల గురించి భయంకరంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాట వారికే చెప్పుతో కొట్టినట్టు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
29 మార్చి 2024



సంపాదకీయం
editpage@suryaa.com

జలాంతర్గామి నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. ప్రత్యర్థులు జలగర్భ మార్గాల ద్వారా దొంగదెబ్బ తీసే అవకాశం ఉందని క్రీ.పూ. 332లోనే గుర్తించాడు అలెగ్జాండర్. అందుకే జలాల కింద కూడా పహారా కాయాలని అనుచరులను ఆదేశించాడు. ఓ అమోఘమైన ఘంటజాడీ (డైవింగ్ బెల్) ని రూపొందించి దాన్లో ఆయనే స్వయంగా జలాల్లోకి దిగినట్టు ప్రచారంలో ఉంది. పదిహేనో శతాబ్దం చివర్లో.. విఖ్యాత దార్శనికుడైన లియోనార్డో డావిన్సీ.. జల మధ్యంలోకి దూసుకు పోయే సైనిక పాటవం గురించి ప్రస్తావించాడు. ఇంగ్లండ్‌లో ఉంటున్న డచ్ వైద్యుడు కార్నీలియస్ డ్రబ్బెల్ 1620లో ఎక్కువ సమయం నీటిలోపల ఉండి గొర్రె తోలుతో కప్పిన చెక్క పెట్టెలాంటి దీనిలో- తెడ్డువేసే వారితో సహా మొత్తం 20 మంది ప్రయాణించేందుకు వీలైన తొలి జలాంతర గమన వాహనం సిద్ధం చేశాడు.

1776 సెప్టెంబరులో న్యూయార్క్ ఓడరేవులో మోహరించిన బ్రిటన్ యుద్ధ నౌకలపై 'దొంగదాడి'కి అమెరికా సిద్ధం కాగా, ప్రత్యర్థుల కళ్లు గప్పి, వాళ్ల ఓడలకు రంధ్రాలు చేసి, వాటిని ముంచెయ్యటం లక్ష్యంగా, యేల్ విశ్వ విద్యాలయం విద్యార్థి డేవిడ్ బుష్‌నెల్ పైకి కనబడకుండా తాబేలులా నీటిలోనే ప్రయాణించే 'టర్టిల్'ను సిద్ధం చేశాడు. అమెరికాకు చెందిన రాబర్ట్ ఫల్టన్ 1798లో జలాంతర్గామి లోపలి గోడ చుట్టూ మరో పై గోడ నిర్మించి.. మధ్య ఖాళీలో నీరు నింపేలా బలాస్ట్ ట్యాంకులు

## జలాంతర్గాముల నిర్మాణంలో భారత్ ప్రగతి

అమర్చాడు. అమెరికా, రష్యాలు జలాంతర్గాముల తోనే ప్రచ్ఛన్న యుద్ధం సాగించిన క్రమంలో...జలాంతర్గాములు డీజిల్ నింపుకోవటం కోసం పైకి రావడం వల్ల శత్రువుల కంటబడటం జరుగగా, ఆ ఇబ్బందిని అధిగమించ డానికి 1954లో అమెరికా మొట్ట మొదటి సారిగా అణు ఇంధనంతో నెలల తరబడి నీటిలోనే నడిచే 'యుఎస్ఎస్ నాటిలస్'ను, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ జలాంతర్గాములను రూపొందించింది.

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ - ముంబాయి దక్షిణ కమాండ్ - కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ - ఐ ఎన్ ఏస్ షల్కి. 1967 లో డిసెంబర్ 8న భారత నౌకాదళంలో తొలి జలాంతర్గామి - ఐ ఎన్ ఏస్ కల్వరి ప్రవేశ పెట్ట బడింది.

ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియాతో పాటు భారత దేశం ఏడు దేశాలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. కల్వరి తరగతి సబ్‌మెరైన్ ప్రాజెక్ట్-75లో జలాంతర్గామి తరగతికి చెందిన ఐఎన్ఎస్ కల్వరి (2017 డిసెంబర్ 14), ఖండేరి (2019 సెప్టెంబర్ 28), కరంజ్ (2021 మార్చి 10), వేలా (2021 నవంబర్ 25), వా ( 2023 జనవరి 23) జలాంతర్గాములను మన దేశంలో ఇప్పటికే ప్రారంభిం చారు. ఇక ఆరవది వాగ్షీర్ 2022 ఏప్రిల్ 29న నిర్మాణం ప్రారంభం కాగా 2024 మార్చి వరకు పూర్తి కాగలదని అంచనా...

కల్వరి తరగతి సబ్‌మెరైన్ ప్రాజెక్ట్-75లో జలాంతర్గామి తరగతికి వాగిర్ ను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్ యార్డ్ లిమిటెడ్ లో ఇండియన్ నేవీ ప్రాజెక్ట్-75 కింద స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన నావల్ గ్రూప్ సహకారంతో దీన్ని నిర్మించగా.. ఈ జలాంతర్గాముల ఉత్పత్తికి సంబంధించి ఇండియా - ఫ్రాన్స్ మధ్య 2005లోనే ఒప్పందం కుదిరింది. నవంబర్ 12, 2020న వాగిర్ నిర్మాణం ప్రారంభం కాగా, గతేడాది ఫిబ్రవరి 1 నుంచి ట్రయల్ రన్ నిర్వహించారు. కేంద్రం చేపట్టిన 'ఆత్మ నిర్భర్ భారత్'లో భాగంగా ఈ జలాంతర్గామని దేశీయంగానే తయారు చేశారు. జనవరి 23న వాగిర్ జలాంతర్గామిని నౌకా దళానికి నావల్ స్టాఫ్ చీఫ్ అడ్‌ఎమ్ ఆర్ హరి కుమార్ సమక్షంలో అప్పగించారు. స్కార్పీన్ డిజైన్ తో తయారైన డ్రాగన్ నిఘా సామర్థ్యాన్ని గండికొట్టగల ఈవాగిర్ సబ్ మెరైన్ మన నావికా దళాన్ని మరింత బలపేతం చేస్తుంది.

## ఎన్నికల్లో సోదిలోకి రాని ఆర్థిక అంతరాలు.

కొంతమంది ప్రపంచ స్థాయి ఆర్థిక వేత్తల అభిప్రాయం ప్రకారం భారత్ లో నేడు ఆర్థిక అంతరాలు బ్రిటిష్ వారి పాలనలో కన్నా ఘోరంగా ఉన్నాయి. గణాంకాల ఆధారంగా వారు చెప్పిన విషయాలు ఆందోళన కలిగిస్తున్నాయి.దేశంలో సంపద సృష్టి బాగానే జరుగుతున్నా, అది కొద్దిమంది చేతిలోనే కేంద్రీకృతమౌతుంది.దేశ సంపదలో 44 శాతం ఒక్క శాతం ధనికుల చేతిలో ఉంది.ఆ ఒక్క శాతం మంది జాతీయ ఆదాయంలో 22 శాతం మేరకు పొందుతున్నారు. ఏభై శాతం ప్రజలు జాతీయ ఆదాయంలో 15 శాతానికి మించి పొందలేక పోతున్నారు.అంటే జాతీయ ఆదాయం ఎంత పెరిగినా జనాభాలో సగం మందికి దక్కేది అందులో 15 పైసల వాటానే.ఇలా అసమానతలు పెరగడానికి ఇప్పటి ప్రభుత్వ విధానాలే కారణం.ధనికుల పై విధించే పన్నులు తక్కువ.వారు పొందే రాయితీలు ఎక్కువ. పేదలు ప్రత్యక్షంగా,పరోక్షంగా కట్టే పన్నులు ఎక్కువ.వారికి దొరికే ఊరట..ధరల నియంత్రణ ద్వారానో, మరోలానో..తక్కువ.అయితే అసమానతలు తగ్గే విధానాల్ని అమలు చేస్తామని ఎవరూ మాట్లాడక పోవడం గమనార్హం. వృద్ధి వైపు దేశాన్ని పరుగులు పెట్టిస్తామని అందరూ అంటున్నారు తప్పించి,ఆ వృద్ధి ఫలాలు అందరికీ అందేలా విధానాలు రూపు దిద్దగలమని జాతీయ పక్షాలు మాట్లాడడం లేదు.బహుశా దాని వల్ల ధనికులు దూరమై,వారి విరాళాలు అందవని భయమేమో? చూశాం కదా,ఎన్నికల బాండ్ల రూపంలో దివాళా కంపెనీలు కూడా పార్టీలకు ఎలా ఫండ్స్ ఇచ్చాయన్నది.

ఇకపోతే ఆర్థిక అంతరాలు మరీ వారు చెప్పినంత ఘోరంగా లేవని వాదించవచ్చు.కానీ అసమానతలు దండిగా ఉన్న వాతావరణంలోనే ఉన్నామన్నది ఎవరూ కాదనలేరు.వేరే వేరే నివేదికల ప్రకారం 2000 సంవత్సరం లో 35 శాతం ఉన్న నిరుద్యోగిత నేడు 65 శాతం అయ్యింది.పేదరికం,పోషకాహార లేమి గణనీయంగా ఉన్నాయి.ఇప్పటికీ వైద్యం,విద్య పై పౌరులు భరించాల్సిన ఖర్చు ఎక్కువే.వాటివల్ల అప్పులు పాలయ్యే వాతావరణం.ఈ సమస్యల్ని గమనంలో కి తీసుకోకుండా వృద్ధిలో ముందంజ వేయడం సాధ్యమా? పేదలకి,అధిక సంఖ్యలో ఉన్న మధ్యతరగతి కి భారమైన విద్య,వైద్యం చవకగా అందుబాటులోకి రావాలి.అప్పుడే నాణ్యమైన భవిత కు,ఆర్థిక వృద్ధికి పూచీ.యువత గణనీయంగా ఉన్న భారత్ శక్తిమంతం కావడమే కాదు అసమానతలు లేని సమాజంగా మారాలి.ఇప్పుడున్న విధానాలతో అది సాధ్యం కాదు.మెరుగైన విధానాల కోసం,అవి ఎన్నికల్లో ప్రాధాన్యత గల అంశాలుగా మారడం కోసం నడుం కట్టాల్సింది పౌర సమాజమే.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931

## భారత్ వ్యవహారాలతో అగ్రరాజ్యానికి ఏం పని?



- పదే పదే తమ దేశంలో ఘటనలపై ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమన్న భారత్
- అవినీతి అంతం అన్న కేజ్రీవాల్ అవినీతి కేసులో జైలుపాలు
- కేజ్రీవాల్ కోసం న్యాయపరమైన, పారదర్శకమైన సహాయాన్ని అందిస్తామంటున్న అమెరికా
- భారతదేశ న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయన్న భారత్
- పలు అంశాలపై జర్మనీ, అమెరికా దేశాల నేతలు స్పందించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం

వి.వి.వెంకటేశ్వరరావు
63008 66637

దేశంలో అవినీతి వేళ్లూనుకొని ఉందని. దానిని పెకళించడానికే తాను రాజకీయ పార్టీ పెడుతున్నట్లు 2012లో ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించి సరికొత్త చరిత్రకు నాంది పలికారు. తన పార్టీ అవినీతిని అంతమొందించేందుకు మాత్రమే పనిచేస్తుందని ప్రకటించి ఇతర పార్టీల నేతల్లో రైళ్లు పరుగు పెట్టించారు. ఏ నేపథ్యంతో పార్టీని ఏర్పాటు చేశారో అదే అవినీతి ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపడం ఇప్పుడు దేశ వ్యాప్తంగానే కాదు. ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేజ్రీవాల్ అరెస్టుపై జర్మనీ, అమెరికా దేశాల నేతలు స్పందిచడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దేశ న్యాయవ్యవస్థపై జర్మని, అమెరికా దేశాల వ్యాఖ్యలను భారత్ సహించబోదని ఖండిస్తూ.. తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. భారత్ న్యాయవ్య వస్థలో ఇతర దేశాల జోక్యం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు ఒక సంచలనమైంది.

అరవింద్ కేజ్రీవాల్ సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణులై 1995లో ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్‌గా ఇండియన్ రెవెన్యూ సర్వీస్ లో చేరారు. ఫిబ్రవరి 2006లో, అతను న్యూఢిల్లీలోని ఆదాయపు పన్ను జాయింట్ కమీషనర్‌గా తన పదవికి రాజీనామా చేశాడు. 2013 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించింది. ఇప్పటి వరకు అరవింద్ కేజ్రీవాల్ ఆప్ జాతీయ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీని ప్రారంభించిన ఏడాది లోగానే 2013-14లో దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు. వరుసగా 2020లో పంజాబ్ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీపార్టీ పాగా వేసింది. వరుసగా ఉత్తరాధి రాష్ట్రాల్లో అన్ని రాష్ట్రాల్లో పాగా వేసేందుకు ఆమ్ ఆద్మీపార్టీ పావులు కదుపుతూ రావడం దేశంలోనే ఒక సంచలతంగా మారింది.అనూహ్య పరిణామాల మధ్య ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ మద్యం కుంభకోణంపై కాంగ్రెస్ అధ్యక్షుడు చౌదరి అనిల్ కుమార్ ఫిర్యాదు చేయడంతో 3 జూన్ 2022న ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్ 2023 నుండి తొమ్మిది సార్లు కోర్టు సమన్లను దాటవేసారు. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్‌కు ఫెడరల్ ఏజెన్సీ జారీ చేసిన సమన్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించింది. లిక్కర్ పాలసీలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై 2024 మార్చి 22న కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. దీంతో భారతదేశంలో అరెస్టయిన మొట్ట మొదటి ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారు. కేజ్రీవాల్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా ఉన్న మనీష్ సిసోడియాతో సహా ఆప్ అగ్ర నాయకత్వం మొత్తం జైల్లో ఉంది. అంతకు ముందు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు కుమార్తె కల్లకుంట్ల కవిత కూడా ఇదే కేసులో గత పది రోజుల పాటు ఈడీ విచారణను ఎదుర్కొని, ఆతరువాత జుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

దేశంలో సార్వత్రిక ఎన్నికల జరుగుతున్న సమయంలో ప్రతిపక్షపార్టీలకు చెందిన నేతల ఇళ్లను ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించి, ఆ తరువాత వారిని అరెస్టు చేయడంపై ప్రతిపక్షపార్టీల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రతిపక్షపార్టీ నేతల విమర్శలను బీజేపీ అధిష్టానం తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తోంది. గడచిన రెండేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతోందని, తగిన ఆధారాలు లభించినందువల్లే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిందని, దీనిలో అధికార పార్టీ బీజేపీకి సంబంధం ఏమిటని ఎదురుదాడికి ఆపార్టీ నేతలు దిగుతున్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టు తరువాత అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, కేజ్రీవాల్ అరెస్ట్ వార్తలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కోసం న్యాయపరమైన, పారదర్శకమైన సహాయాన్ని అందిస్తామంటూనే.. సమయానకూలమైన, చట్టపరమైన ప్రక్రియను మేం ప్రోత్సహిస్తున్నామని అమెరికా దేశ ప్రతినిధి వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ కేసుకు సంబంధించి ఈ-మెయిల్ ద్వారా తనకు వచ్చిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తున్నట్లు వెల్లడించారు. దీనిపై భారత్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ... తమ దేశ న్యాయ వ్యవస్థ అంశాల్లో ఇతర దేశాల జోక్యాన్ని ఏమాత్రం సహించబోమని విదేశాంగశాఖ మంత్రిత్వశాఖ దీటుగా తిప్పికొట్టింది. ఇదే విషయంలో న్యూఢిల్లీలోని అమెరికా తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌కు సమన్లు పంపించినట్లు భారత వార్తా సంస్థ నివేదించింది.

అమెరికా దేశ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలకు ముందు జర్మనీ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి సెబాస్టియన్ ఫిషర్ కూడా కేజ్రీవాల్ అరెస్టు విషయంలో జోక్యం చేసుకోవడాన్ని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు ఒక తప్పుడు కేసులో అరెస్టు చేసి, జైలుకు పంపారంటూ జర్మనీ విదేశాంగశాఖ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. న్యూ ఢిల్లీ జర్మన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ జార్జ్ ఎంజ్‌వీలర్‌ను పిలిపించి, ఈ వ్యాఖ్యలపై భారత్ తన తీవ్ర నిరసనను తెలియజేస్తూ సమన్లను కూడా పంపించింది. జర్మనీ ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. ఎక్స్ (ట్విటర్)లో ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తన స్పందన తెలియజేస్తూ, "జర్మనీ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలు, న్యాయాన్ని పునరుద్ఘాటించింది. ప్రజాస్వామ్య దేశాలు ఇదే విషయాన్ని దశాబ్దాలుగా చెప్తున్నాయి. బీజేపీ ఈ విషయంలో ఎందుకు ఇలా వ్యవహరిస్తోంది?" అని పోస్ట్ చేశారు. విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి కన్వాల్ సిబల్ మాత్రం జర్మనీ జోక్యాన్ని తప్పుబట్టారు. భారత అంతర్గత విషయాల్లో జోక్యం వద్దని అన్నారు. "మా దేశ అంతర్గత వ్యవహారాల్లో అహంకార పూరిత జోక్యం ఇది. జర్మనీని కచ్చితంగా హెచ్చరించాలి" అని రాశారు.

భారతదేశ ఆంతరంగిక అంశాల్లో జర్మనీ, అమెరికా దేశాల జోక్యాన్ని, న్యాయవ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందిస్తూనే.. వారికి ధీటైన సమాధానం ఇచ్చింది. "భారతదేశ న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయి, ఇవి తన లక్ష్యాలకు, సమయానుకూలమైన ఫలితాలకు పూర్తిగా కట్టుబడి ఉంటుందని. అనవసరమైన అంశాలతో కూడుకున్న ఫలితాలకు కట్టుబడి ఉంటుంది. దానిపై ఆశలు పెట్టుకోవడం అనవసరం' అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది". "దౌత్యంలో ఉన్నంత మాత్రాన ఇతర దేశాలు భారత్‌లో జరిగే న్యాయపరమైన అంశాలలో జోక్యం తగదని, ఇతర దేశాలు భారత్ సార్వభౌమాధికారం, అంతర్గత వ్యవహారాలను పూర్తిగా గౌరవించాలని తాము భావిస్తున్నామని వెల్లడించింది. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని భారత్ స్పష్టం చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా చైనాకు వ్యతిరేకంగా పెరుగుతున్న దేశాలను కొన్ని శక్తులు విడగొట్టేందుకు కంకణం కట్టుకున్నాయని ఈ ప్రయత్నంలోనే వాషింగ్టన్ భారత దేశాన్ని ఒక ముఖ్యమైన వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్న తరుణంలో భారత్‌పై బురదజల్లే ప్రయత్నాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయంటూ భారత్ తిప్పికొట్టింది. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మానవహక్కులకు సంబంధించిన విషయంలో తరచుగా వస్తున్న విమర్శలను కూడా బీజేపీ సున్నితంగా వాటిని ఎదుర్కొంటూ వస్తోంది. మోడీ అధికారపగ్గాలు చేపట్టిన తరువాత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన భారత ఆర్థిక దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%), కనీసం నలుగురు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులపై దర్యాప్తు ప్రారంభించింది.వీరంతా మోడీ రాజకీయ ప్రత్యర్థులనే చెప్పాలి. ఫిబ్రవరిలో, జార ండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అవినీతి ఆరోపణలపై అరెస్టు అయ్యి జైలు పాలయ్యారు.

### ఇదేమీ మొదటిసారి కాదు..

అక్టోబర్ 2022లో అప్పటి పాకిస్తాన్ విదేశాంగ శాఖ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ జర్మనీని సందర్శించారు. ఆ సమయంలో జర్మనీ విదేశాంగ శాఖ మంత్రి అన్నాలెనా బేర్బాక్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. అన్నాలెనా జమ్మూ కశ్మీర్‌ను ఉద్దేశించి, "కేవలం యూరప్ లో నెలకొన్న పరిస్థితుల గురించే కాదు, యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలు నెలకొన్న ప్రాంతాలపై కూడా దృష్టి సారించాలని నేను కోరు తున్నాను. కశ్మీర్ విషయంలో జర్మనీకి కూడా బాధ్యతలు ఉన్నాయి. అయితే, ఐక్యరాజ్య సమితి విధానాలను అనుసరించి, శాంతియుత పరిష్కారానికి మేం కూడా మద్దతునిస్తున్నాం" అన్నారు. అంతకు ముందు జులై 2022లో ఆల్ట్ న్యూస్ కో ఫౌండర్ మహమ్మద్ జుబైర్ అరెస్ట్‌పై జర్మనీ స్పందించింది. "భారత్ తనను తాను ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకొంటుంది. అలాంటప్పుడు ప్రజాస్వామ్య విలువలైన భావ ప్రకటన స్వేచ్ఛకు కూడా భంగం వాటిల్లకూడదు. పత్రికా స్వేచ్ఛను కల్పించాలి" అని ప్రకటించింది. అంతేకాక, ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛకు మేం మద్దతునిస్తున్నాం. పత్రికా స్వేచ్ఛ చాలా ముఖ్యం. భారత్‌లోనూ ఇది వర్తిస్తుంది. ఇండిపెంటెండ్ జర్నలిజం ఏ సమాజానికైనా చాలా కీలకం. జర్నలిజంపై ఆంక్షలు ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా గళం విప్పే జర్నలిస్టులను జైలులో పెట్టకూడదు" అని ప్రకటనలో తెలిపింది . ఈనేపథ్యంలో భారత్ రాజ్యాంగ, న్యాయపరమైన అంశాల పరిధిలోకి ఇతర దేశాల జోక్యాన్ని తామెప్పుడూ సహించబోమని తేల్చి చెప్పింది. ఇటువంటి వ్యాఖ్యల మూలంగా ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## సహజ కష్టాలలో కొట్టుకుంటున్న తెలంగాణ పార్టీ

- అనుచిత వ్యూహాలు వికటిస్తున్న వైనాలు
- పరాభవం మొట్ట మొదటిది కాకున్నా ఏరికోరి కష్టాలు
- తప్పుతున్న కొలదీ అవినీతి అక్రమాలు
- బిజేపి, కాంగ్రెస్‌ల ఆపరేషన్ ఆకర్ష్‌కు లోనవుతున్న నేతలు
- ఇప్పటివరకు పార్టీని నమ్ముకున్న క్యేడర్ కకావికలం

డాక్టర్ సంగని మల్లేశ్వర్,
-9866255355




స్వరాష్ట్ర సాధనలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్ తో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణ గడ్డలో ఒక చారిత్రాత్మక పాత్రను పోషించింది. రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమికతో పాటు ఒక వెలుగు వెలిగిన పార్టీలో అనుచిత వ్యూహాలు వికటించి తార్కికమైన ముగింపును ఏరి, కోరి తెచ్చుకొందనే బావన అందరిలో నెలకొంది.తెలంగాణ కోసం పుట్టిన పార్టీకి 23 సంవత్సరాల చరిత్రలో జరిగిన పరాభవం మొట్ట మొదటిది కాదు.కానీ, అవినీతి, అక్రమాలు తీస్తున్నకొద్దీ నమ్ముకున్న క్యేడర్ కకావికలం అయ్యింది.ఇన్నాళ్లు స్వంత పార్టీలో ఆగడాలు తట్టుకోక అదనుకోసం ముర్తుల రూపంలో వేచిచూసిన శత్రువులు కోవర్టుల ప్రోత్సాహంతో దెబ్బ మీద దెబ్బ కొట్టుతున్నారు. ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో కేసీఆర్ తో ఉన్న వర్గాలను అక్కున చేర్చుకునేందుకు అటు కాంగ్రెస్,ఇటు బీజేపీ పోటాపోటీగా గేట్లు బార్లా తెరచింది. అవకాశవాద నాయకులు వెనుదిరిగి కాంగ్రెస్ లో చేరి బలమైన పునాదులు వేసుకుంటున్నారు. అసెంబ్లీ పర్వం ముగిసిన మూడు మాసాల కాలంలో నాయకుల తీరు చూస్తుంటే బీఆర్ఎస్ ఏదో అంటరానిదిగా చిత్రీకరించడం క్యేడర్ జీర్ణించుకోవడం లేదు.ఈ పరాభవకరమైన స్థితికి బంగారు తెలంగాణ బ్యాచ్ అనే ప్రచారం ఉంది. మొన్నటి వరకు అంట కాగిన పార్టీలు పొత్తుమాట కాదుకదా అసలు వాసన కూడా పట్టడం లేదు.దశాబ్ద కాలంగా వివిధ హోదాల్లో పదవులను అనుభవించిన పాలకులు, రాజకీయ నాయకులు కూడా ఆస్తి, పాస్తులు కాపాడుకోవడానికి ఈ పార్టీ 'అక్రమ సంబంధం' అన్నట్లుగా పరుగులు పెడుతున్నారు.ఉద్యమ నేత కుటుంబం రోజుకొక ఆరోపణతో అతలాకుతలం కావడం,పార్టీలో మనుగడలేదని భావించిన సిట్టింగ్ ఎంపీలు,ఎమ్మెల్యేలు గేట్లు తెరచిన కాంగ్రెస్ వైపు మళ్లటంతో పెను మార్పు మొదలైంది.అధికారంతో అంటకాగిన నాయకులు పోటీజి జంకి పారిపోవడం చూస్తుంటే బీఆర్ఎస్ రాజకీయ మరణ క్రతువు ముగిసింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కవిత అరెస్టు కేసీఆర్ కుటుంబం ఒంటరి అయ్యింది.

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్నంతకాలం కేసీఆర్ కుటుంబం ప్రభుత్వ వ్యవహారాల్లో తనయుడు కేటీఆర్, అల్లుడు హరీశ్,తనయ కవిత పెత్తనం చలాయించారు. తెలంగాణ వచ్చేదా? సచ్చేదా? అనే రీతిలో ఉద్యోగరీత్యా కేటీఆర్, కవిత అమెరికాలో స్థిరపడి, ఉద్రుతలూగుతున్న ఉద్య మ సమయంలో తెలంగాణకు వచ్చి నాన్నకు అండగా నిలిస్తే అందరు సంతోషపడ్డారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వ భవిష్యత్ ను తామే నిర్ణయిస్తున్నట్టుగా వ్యవహరించినా కేసీఆర్ కొరకు భరించారు. పదేండ్లలో వారి పొగరుబోతుతనం, మేధో అహంకారం కొట్టొచ్చినట్టు కన్పించేది. అదనుకోసం చూసిన ప్రకృతి కూడా సహకరించక లేదు.అధికార మార్పిడి తప్పలేదు. లిక్కర్ స్కాం లో పీకల దాకా కూరుకుపోయిందని తెల్సి కవితను అసెంబ్లీ ఎన్నికల ముందు అరెస్టు చేయక పోవడం కేసీఆర్,బీజేపీ ఒక్కటనే భావం ప్రజల్లో తెచ్చింది.అందుకే అధికారం కోల్పోవాల్సి వచ్చింది. దాని ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధోగతి పాలయ్యింది.బీఆర్ఎస్ తో బీజేపీ కి అవగాహన లేదని తెలంగాణ ప్రజలను నమ్మడం కోసం లిక్కర్ కేసు తోడినట్టుగా ప్రచారం జరుగుతున్నది. కవితను అరెస్టు చేసి కటకటాలకు పంపడంతో ఉద్యమస్ఫూర్తి పతనావస్థలో ఉరేగుతున్నది.ఎంపీ గా ఓడిపోయినా కేసీఆర్ తనయ కవితకు ఎమ్మెల్సీ ఇవ్వడం పాపమైంది.ఎవ్వడు తవ్వుకున్న బావిలో వాడే పడుతాడని కేసీఆర్ కు ఇప్పటికైనా అర్థం అయ్యిఉండాలి, అందుకే చరిత్ర పునరావృతమయ్యింది. ఎన్నికల ఘట్టం సమీపిస్తున్న కొద్దీ ఎవరి పాపాలను వారు త్రవ్వకొనడం సహజం.గతంలో కేసీఆర్ నడిచిన దారిలోనే ఇప్పుడు రేవంత్ నడుస్తున్నా.. అసలు సినిమా ముందున్నదనే భావన అందరిలో ఏర్పడింది.దీనికి తోడు ఓటుకు నోటు కేసులో కక్షగట్టి రేవంత్ రెడ్డిని జైలు పాలు చేసిన పాపాలు పండుతున్నాయి. రేవంత్ సర్కార్ క్షమించే అవకాశాలు ఏమాత్రం కనబడడం లేదు.ఇదే అదనుగా రేవంత్ కేసీఆర్ పై అప్రకటిత యుద్ధం ప్రకటించారంటే అతిశయోక్తికాదు.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సబ్బండ వర్ణాలు,పాతిక లక్షల సైన్యాన్ని వదిలి, రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి దఫా 63 సీట్లు కట్టబెట్టినా, అధికారానికి డోకా లేకపోయినా ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పునరేకీకరణ పేరుతో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయాలని, అక్రమ కలయికలను స్వాగతించారు.రెండవ సారి 88 సీట్లను ఇచ్చి అగ్రభాగాన నిల్పినా ఒక పార్టీ టికెట్ మీద గెలిచి,మరో పార్టీలో చేరడం సమంజసమేనని, పనికట్టుకొని కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసుకుని పెద్ద తప్పుచేసారు. తెలంగాణలో ఏ పార్టీ బతుకకూడదనే ఆయన ఉద్దేశం.దశాబ్ద కాలంగా అగుపడని అధికాం దాహన్నీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారనీ,కలలోనైనా ఊహించలేదు. చాపకింది నీరులా ప్రజలు మార్పుకోరుకున్న తర్వాత గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బతికి బట్టకట్టదని,అస్థిరపర్చే కుట్రకు తెరలేపడంతో రేవంత్ రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం మొదలెట్టారు.కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను ఎండగట్టడంతో పాటు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో 100రోజుల పరిపాలనకు రెఫరెండంగా భావించాలని డిప్లమేటిక్ గా పిలుపునిచ్చారు.నియంతగా మారి ముష్టి మూడు వందల కోట్ల ప్రాజెక్టులో చంద్రబాబు లాంటి నేతను జైలులో పెట్టితే చంకలు గుద్దుకున్నారు. బాబు అభిమానులకు తెలంగాణలో నిరసన చెప్పడానికి కూడా అనుమతివ్వకుండా పైశాచిక ఆనందం పొందినారు. ఏ బిడ్డా ఇది కేసీఆర్ అడ్డా అన్న దురహంకార, రాక్షసానందం ఆరు నెలలు కూడా నిలువలేదు. ఆప్ ఉదంతం చూస్తుంటే కవితకు బెల్ వచ్చే పరిస్థితి కన్పించడం లేదు. దశాబ్దకాలంగా ఏకపక్ష రాజకీయ వ్యవస్థను నిర్మించి,రెండు పర్యాయయాలు సీఎంగా పనిచేసిన అపర చాణక్యుడు కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టి రెంటన చెడిన రేవడిలా కాంగ్రెస్,బీజేపీ లకు ప్రధాన శత్రువుగా మిగిలినారు.ఇదొక అనివార్యమైన సహజ కష్టమన్నది తెలంగాణ ప్రజలకు అర్థమవుతున్న విషయమే.తానే తెలివైనవాడిననే అహంకారం ఎంతటి మేధావినైనా కాపాడలేదనడానికి కేసీఆర్ ఉదంతమే ఉదాహరణ.

## బాబాలకు మనుషుల్లాగే రోగాలొస్తాయా?

బాబాలు తమవద్దఉన్న మహిమాలతో భక్తులకురోగాలు పోగొడతాము , మీజీవితసమస్యలు తీరుస్తాము అంటుమోసంచేస్తున్న ఒక్కొక్క బాబా అసలు రూపం బయటపడుతున్నాయి .సద్గురు బాబాకి తలలో మెదడు లేదా !! సద్గురు బాబాగా పిలవబడే జగ్గి వాసుదేవ బాబాకి ఈనెల 17 న ఢిల్లీ లోని అపోలో ఆస్పత్రివారు అయన తలకు ఆపరేషన్ చేసి తలకు కుట్లు వేశారు.అయితే నిన్న బాబా మాట్లడుతూ తలలో ఎదో ఉందని తనతలను డాక్టర్లు కోశారని , తలలో ఏమి లేకపోవటంతో వెంటనె కుట్లు వేశారని చెప్పాడు .నిజమే నీతలలో మెదడు కూడా లేదని ప్రజలకు ఎప్పుడో తెలుసు. నీవు ఇపుడు తెలుసుకున్నావు.ఒక్క జగ్గి బాబాకేకాదు ఏబాబాకి మెదడు ఉన్నా సరిగాపనిచెయ్యదు.

పుట్టపర్తి సాయిబాబాకూడా ఏరోగమో కూడా తెలియకుండా చనిపొయాడు.అయనకు వచ్చిందిఏరోగమో డాక్టర్లు చెప్పలేదు.అంతర్జాతీయంగా పేరుపొందిన కల్కి భగవాణ్ కూడా మూడునాలుగు సంవత్సరాలనుండి భక్తులకు కనబడటంలేదు.పక్షవాతం అనికొందరు , ఇంకెదోజబ్బని కొందరు అనుకుంటున్నారు. ఉన్నాడోలేదో అనికూడా కొంతమంది అనుకుంటున్నారు.వరదయ్యపాలెంలోని నాకుతెలిసిన మిత్రులుమాత్రం ఆయనపోలేదు ఉన్నాడని అంటున్నారు.పెనుగొండలో ఖాళీ ప్రసాద్ బాబాకూడా ఏరోగంతోపోయాడో డాక్టర్లు చెప్పలెదు.బాబాలకుకూడా చెప్పుకోలేని రోగాలు వస్తాయి కాఁబోలు. అంతేకాదు ఇలాంటి దొంగబాబాల వద్దకు వెళ్ళే ప్రధానులకు , ముఖ్యమంత్రులకు , అధికారులకు కూడా మెదడు లేదనుకోవాలి.నిన్న ప్రధానమంత్రి మోడీ అమితంగా ఇష్టపడే రాం దేవ్ బాబాకి సుప్రీంకొర్టు అక్షింతలు వేసింది .ఆధునికవైద్యాన్ని కించపరుస్తూ రాం దేవ్ బాబా గతంలో చేసినవ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోర్టు చెప్పింది. అయినా మరల మరల అవేవ్యాఖ్యలు చెసినందున , ఈసారి రాం దేవ్ బాబాను , మేనేజర్ బాలకృష్ణను స్వయంగా కోర్టుకి హాజరు కావలని అక్షింతలు వేసింది .గతంలోఈసంస్థతయారు చేసిన వస్తువులు నకిలీవి అని నెపాల్ ప్రభుత్వంము వాటిని నిషేదించింది.అంతేకాదు 2017 లో రవిశంకర్ అనేబాబా యమునానది ఒడ్డున 20 లక్షలమందితొ జరిపిన జాతరకు ప్రధానమంత్రి ప్రారంభం చెయ్యగా , నదిలోని జలసంపద , వృక్షసంపద నాశనం అయిందని పర్యావరణ పరిరక్షణ సంస్త వారు వందకోట్లు జరిమానా వెయ్యగా , ఇంతవరకు జరిమాణ కట్టలేదు. కట్టనందుకు రవిశంకర్ ను అరెస్టు చెయ్యలేదు .అదేసమయంలొ సద్గురు బాబా కొయంబత్తూర్ దగ్గర తన అశ్రమంలో శివరాత్రికి 112 అడుగుల శివుని విగ్రహానికి ప్రధాని ఆవిష్కరణచేశాడు .ఆస్థలం గిరిజనులది కాగా మద్రాస్ హైకోర్టు ఆస్థలం గిరిజనులదేనని చెప్పింది.మరి నిఘాసంస్థలు ఏమిచేస్తున్నాయో ?తిరుపతిజిల్లా కల్కి బాబా , నెల్లూరుజిల్లా దొంగ రామదూత అందరు దొంగలే ..వీరిని ప్రభుత్వమే రక్షిస్తుంది.డేరాబాబా ,ఆశారాం బాపు , రాం పాల బాబాలుబైలు కూడాలేకుండా జైళ్లలోగడుపుతున్నారు.ఈమద్య విజయవాడలో కానాల అచ్చిరెడ్డి అనేవాడు మాయక మహిళలవద్ద లక్షలాది రూపాయలుకాజేసి ,చర్లపల్లి జైలులో సంవత్సరం పాటు చిప్పకూడుతున్నాడు.ఇపుడెక్కడున్నది తెలియదు.వీడికి మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కాపలాదారుడిగాఉన్నాడు.వీరుఅక్రమించిన ప్రభుత్వభూములను స్వాధీనంచేసికొని ప్రభుత్వము తనచిత్తశుద్దినినిరూపించుకోవాల్సిన అవసరముంది. ఈవిధంగా దొంగబాబాల ఆశ్రమాలు నేరసామ్రాజ్యాలుగా మారుతుంటే , ఈఆశ్రమాలకు ప్రధానులు, రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు అధికారికంగావెళ్ళి , రాజ్యాంగములో వ్రాసుకున్న లౌకికవాదాన్ని మంటగలుపుతున్నారు.కనుక బుర్రలు లేని బాబాలవద్దకు వెళ్లి ప్రజలుకూడా బుర్ర లేనివారుగా తయారు కావద్దు.బాబా అన్న వాడిని దరిదాపులకు కూడారానివ్వరాదు. ఎందుకంటె వారాంతామోసగాళ్లు.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఆదివారం బ్యాంక్‌లకు సెలవు లేదు

భారతదేశంలో ప్రతి ఆదివారం బ్యాంకులకు సెలవు. ఇది కాకుండా, నెలలో రెండో %డ% నాలుగో శనివారం కూడా మూతబడాయి. అయితే, ఈ వారం అందుకు భిన్నంగా సాగనుంది. ఈ వారంలో శని, ఆదివారాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి.
బ్యాంక్ సెలవుల గురించి రిజర్వ్ బ్యాంక్ ఈ నెల 20న ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం... 2024 మార్చి 30, శనివారం రోజున %డ% మార్చి 31 ఆదివారం రోజున అన్ని ఏజెన్సీ బ్యాంకులు పని చేయాలని, ఆ బ్యాంక్‌ల అన్ని శాఖలు తెరిచి ఉంచాలని ఆదేశించింది. ఆర్‌బిఐనోటిఫికేషన్ వర్తించే అన్ని బ్యాంకుల శాఖలు ఈ శనివారం, ఆదివారం తెరిచే ఉంటాయి. ఈ బ్యాంక్ ఉద్యోగులకు ఈ వారాంతంలో సెలవులు రద్దయ్యాయి.
ఈ వారాంతంలో అన్ని ఏజెన్సీ బ్యాంకులు పని చేయాలని ఆర్‌బీఐ ఆదేశించడానికి కారణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) ముగింపు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తుంది. ఆ తర్వాత, కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25) 01 ఏప్రిల్ 2024 నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి రోజు (మార్చి 31) ఆదివారం నాడు వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిగే అన్ని ప్రభుత్వ లావాదేవీలను ఈ ఆర్థిక సంవత్సరం ఖాతాల్లో నమోదు చేయాలని రిజర్వ్ బ్యాంక్ చెబుతోంది. ఈ కారణంగా, ఈ ఆర్థిక సంవత్సరం చివరి రెండు రోజును ఏజెన్సీ బ్యాంక్‌లు పనిదినంగా పాటించాలని, ఆదివారం అయినప్పటికీ అన్ని శాఖలను తెరవాలని ఆదేశించింది.

## భారీ లాభాల్లో సూచీలు

### సెన్సెక్స్ 655 పాయింట్లు, నిఫ్టీ 203 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజూ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు.. ఐటీ, బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు దూసుకెళ్లాయి. ఓ దశలో సరికొత్త రికార్డులను తిరగరాస్తాయనుకున్న సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1100 పాయింట్ల లాభాల్లోకి వెళ్లినప్పటికీ.. తర్వాత 655 పాయింట్లతో సరిపెట్టుకుంది.
సెన్సెక్స్ ఉదయం 73,149.34 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఓ దశలో 74,190 పాయింట్లకు చేరుకున్న సెన్సెక్స్.. చివరికి 655 పాయింట్ల లాభంతో 73,651.35 వద్ద ముగిసింది. నిఫ్టీ 203.25 పాయింట్ల లాభంతో 22,326.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా రాణించాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ షేర్లు స్వల్ప నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86.70 డాలర్లు, బంగారం ఔన్సు 2,218 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.
**లాభాల పరుగుకు కారణమిదే..** నిన్నటి అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. డౌజోన్స్ 1.22 శాతం, ఎస్అండ్‌పీ 500.. 0.86 శాతం, నాస్‌డాక్ 0.51 శాతం చొప్పున లాభపడ్డాయి. ఇవాళ ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో సానుకూలత కనిపించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా మార్కెట్లు భారీ లాభాల్లో ముగియడంతో మన మార్కెట్లలోనూ అదే ఉత్సాహం కనిపించింది. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లూ సూచీలకు కలిసొచ్చాయి. బుధవారం రూ.2,170 కోట్ల విలువైన షేర్లను వీరు కొనుగోలు చేసినట్లు డేటా చెబుతోంది. దేశీయ మదుపరులు రూ.1198 కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేశారు. గడిచిన రెండు నెలలుగా అమ్మకాలు చేపట్టిన విదేశీ మదుపరులు.. మార్చిలో కొనుగోళ్లకు ముందుకు రావడం గమనార్హం. దేశీయంగా స్థూల ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం అదుపులోకి రావడం, ఈక్విటీ మార్కెట్లు రాణిస్తుండడం వంటివి విదేశీ మదుపరులను ఆకర్షిస్తున్నాయి.బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లూ సూచీల పరుగుకు కారణమయ్యాయి. ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టిన బ్యాంకులు/ఆర్థిక సంస్థలు అధిక మొత్తంలో ప్రొవిజన్లు పక్కన పెట్టాలని డిసెంబర్‌లో ఆర్‌బీఐ నిబంధనలు తీసుకొచ్చింది. తాజాగా ఆ నిబంధనలను సడలించడంతో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు రాణించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2 శాతం మేర లాభపడింది.
**కోటక్ చేతికి సొనాటా ఫైనాన్స్:** ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ కోటక్ మహీంద్రా ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీ సొనాటా ఫైనాన్స్‌ను కొనుగోలు చేసింది. రూ.537 కోట్లకు కొనుగోలు చేసినట్లు కోటక్ బ్యాంక్ తన రెగ్యులేటరీలో పేర్కొంది. సొనాటాకు 10 రాష్ట్రాల్లో 549 బ్రాంచిలు ఉన్నాయి. ఈ కొనుగోలో సొనాటా పూర్తిగా కోటక్ మహీంద్రా అనుబంధ సంస్థగా కొనసాగనుంది.
**మార్కెట్లకు నేడు సెలవు:** గుడ్‌ఫ్రైడే కారణంగా రేపు మార్కెట్లకు సెలవు. సోమవారం హోలీ సందర్భంగా మార్కెట్లు పనిచేయలేదు. దీంతో ఈ వారం మూడు రోజులే ట్రేడింగ్ జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇవాళే చివరి ట్రేడింగ్ సెషన్ కావడం గమనార్హం.

## ఇకపై యుఏఈలోనూ ఫోన్‌పే పేమెంట్లు చేసే సౌలభ్యం



యుఏఈ కు వెళ్లే ఫోన్‌పే యాప్ యూజర్లు ఎవరైనా ఇకపై వారు యుపిఐని ఉపయోగించి మాష్రక్ వారి నియోపే టెర్మినల్స్‌లో పేమెంట్లు చేయవచ్చు, ఇది అనేక రకాల రిటైల్ స్టోర్లు, డైనింగ్ అవుట్‌లెట్లు, అలాగే పర్యాటక, విరామ స్థలాలలో అందుబాటులో ఉంది. ఎలాంటి అవాంతరాలు లేకుండా, వేగవంతంగా పేమెంట్ చేసేందుకు అక్కడ వారు కేవలం కోడ్‌ను స్కాన్ చేస్తే సరిపోతుంది. ఈ లావాదేవీలు చేసుకునే సౌకర్యాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ( కల్పిస్తోంది. ఈ లావాదేవీలు భారతీయ కరెన్సీలోనే ప్రాసెస్ అవుతున్నందున భారతీయ పర్యాటకులకు పారద ఎన్‌పిసిఐఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్తో మాష్రక్ బ్యాంక్ భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా ఈ సహకారం సులభతరమైనది. ఈ భాగస్వామ్యం కారణంగా, నియోపే టెర్మినల్స్‌లో యుపిఐయాప్‌లను పేమెంట్ సాధనంగా అంగీకరించడానికి వీలైంది, దీంతో భారతీయ ప్రయాణీకులు లావాదేవీలు చేసేటప్పుడు యుపిఐ సౌకర్యాన్ని సులభంగా ఉపయోగించుకునేందుకు అవకాశం లభించింది.
ఫోన్‌పే ఇంటర్నేషనల్ పేమెంట్స్‌సిఈఓ రితేష్ పాయ్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, "మాష్రక్‌తో మా భాగస్వామ్యాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భారతీయ సందర్శకుల రాకపోకలతో, యుఏఈ చాలా ప్రసిద్ధమైన గమ్యస్థానంగా మారింది. ఈ భాగస్వామ్యం వల్ల కస్టమర్లు ఇప్పుడు తమకు తెలిసిన పేమెంట్ పద్ధతి అయిన యుపిఐ ద్వారానే సౌకర్యవంతంగా లావాదేవీలు చేయవచ్చు. డిజిటల్ పేమెంట్లను అందుబాటులోకి తీసుకురావడం అనేది యూజర్లకు మంచి సౌకర్యం అందించడంలో ఈ భాగస్వామ్యంతో అవాంతరాలు లేని లావాదేవీలకు ఫోన్‌పే నిబద్ధతతో పాటు, ప్రయాణీకుల ఆధునిక అవసరాలను ప్రతిబింబిస్తుంది. అన్నారు.

## గెలాక్సీ ఏఐ నుండి శాంసంగ్ మరిన్ని ఫ్లాగ్‌షిప్ పరికరాలు




గురుగ్రామ్ దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ మొబైల్ ఏఐ మరిన్ని గెలాక్సీ ఫ్లాగ్‌షిప్ పరికరాలలో గెలాక్సీ ఏఐ ఫీచర్లను విడుదల చేస్తున్నట్లు ఈరోజు ప్రకటించింది. రోల్ అవుట్ ప్రారంభం కానుంది మరియు గెలాక్సీ ఎస్ 23 సిరీస్, ఎస్ 23 ఎఫ్ఈ జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5 మరియు ట్యాబ్ ఎస్ 9 సిరీస్‌లలో అందుబాటులో ఉంటుంది. ఇటీవల ప్రారంభించిన గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో సమలేఖనం చేయడం, అప్‌డేట్ వినియోగదారుల మొబైల్ ఏఐఅనుభవం పెంచుతుంది.వినియోగదారు-స్నేహపూర్వక స్ప్లిట్-స్క్రీన్ వీక్షణ ద్వారా అనువాదకుడు ప్రత్యక్ష సంభాషణలను తక్షణమే అనువదించగలడు, ఒకరికొకరు ఎదురుగా నిలబడి ఉన్న వ్యక్తులు అవతలి వ్యక్తి చెప్పే టెక్స్ట్ అనువాదాన్ని చదవడానికి అనుమతిస్తుంది. ట్రాన్స్‌క్రిప్ట్ అసిస్ట్ వాయిస్ రికార్డింగ్‌లను లిప్యంతరీకరించడానికి, సంగ్రహించడానికి మరియు అనువదించడానికి స్పీచ్-టు-టెక్స్ట్ సాంకేతికతను ఉపయోగిస్తుంది. బ్రౌజింగ్ అసిస్ట్ వార్తా కథనాలు లేదా వెబ్ పేజీల సంక్షిప్త సారాంశాలను రూపొందించడం ద్వారా సమయాన్ని ఆదా చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి మీకు సహాయపడుతుంది.ఫోటో తీసిన తర్వాత కూడా స్థాన పరిమాణాన్ని మార్చడానికి మరియు వస్తువులను సమలేఖనం చేయడానికి జెనరేటివ్ సవరణ మీకు మరింత సృజనాత్మక స్వేచ్ఛను అందిస్తుంది. సవరణ సూచన మీకు మీ స్వంత వ్యక్తిగత ఫోటో ఎడిటర్‌ని అందిస్తుంది, ఇది ప్రతి ఫోటోకు సరిగ్గా సరిపోయే ట్వీక్‌లను సూచించడానికిఉపయోగిస్తుంది.వినియోగదారులు గెలాక్సీ ఎస్ 23 అల్ట్రా కేవలం రూ 99999 ప్రభావవంతమైన ధరతో కొనుగోలు చేయవచ్చు,

## వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్‌పై బిట్స్ పిలానీ విల్ప్‌లో అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్ : బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ పిలానీ వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ విభాగం ఏప్రిల్ 15 మరియు 16, 2024 న తమ హైదరాబాద్ క్యాంపస్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ -2024 ని నిర్వహించనుంది. "వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్" యొక్క క్లిష్టమైన మరియు నిర్దిష్ట డొమైన్‌లో భవిష్యత్తు కోసం నిర్మాణాత్మక దిశలను అభివృద్ధి చేయడంపై విస్తృతమైన దృష్టితో సదస్సు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పండితులు, అభ్యాసకులు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం పై దృష్టి సారించింది. తమ పరిశోధనా ఫలితాలు మరియు వినూత్న ఆలోచనలను పరస్పరం మార్చుకోవడం, విభిన్న అంశాలలో ఉత్తమ అభ్యాసాలు, అనుభవాలు మరియు పరిజ్ఞానం పంచుకోవడం మరియు బోధన మరియు అభ్యాసం రంగంలోని నిపుణులు ఎదుర్కొనే వివిధ ఆచరణాత్మక సవాళ్లకు పరిష్కారాలను చర్చించడం వంటి ఆలోచనలను రేకెత్తించే ఉమ్మడి వేదికను అందించడం దీని లక్ష్యం. భారత ప్రభుత్వం యొక్క అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ సీతారాం, ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని బిట్స్ పిలానీ చేసిన ఆహ్వానాన్ని మన్నించారు.
ఈ సదస్సులో విద్యా రంగం మరియు పరిశ్రమల నుండి అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆలోచనా నాయకులచే కీలక ప్రసంగాలు మరియు ప్యానెల్ చర్చలు (వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ స్పేస్‌లో సమకాలీన అంశాలపై) ఉంటాయి. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రముఖ వక్తలలో ప్రొఫెసర్ మను కపూర్, జూరిచ్, ప్రొఫెసర్ డానియల్ జోనాథన్ బెర్న్‌స్టెయిన్, ప్రొఫెసర్-ఎమిరిటస్, కాన్సాస్ విశ్వవిద్యాలయం, యుఎస్ఏ , ప్రొఫెసర్ నెల్సన్ లేసీ, ప్రొఫెసర్-ఎమెరిటస్, యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్, డాక్టర్ లక్ష్మీనారాయణన్ సామవేదం, అసోసియేట్ ప్రొఫెసర్ , సింగపూర్ విశ్వవిద్యాలయం , డాక్టర్ ఎడమన ప్రసాద్, ప్రొఫెసర్ , ఐఐటి-మద్రాస్ , శ్రీ పిబి కోటూర్, ఇంజినీరింగ్ అకాడమీ గ్లోబల్ హెడ్ , ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ వున్నారు. ఈ సదస్సులో ఐదు ఆకర్షణీయమైన అంశాలపై పరిశోధకులు మరియు అభ్యాసకుల నుండి పేపర్ మరియు కేస్ స్టడీ ప్రెజెంటేషన్‌లు ఉంటాయి,

## స్క్వేర్‌స్పేస్ బిల్డర్స్‌తో జిఓసిఎల్ ఒప్పందం

జిఓసిఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హిందూజా గ్రూప్ కంపెనీ, హైదరాబాద్‌లో ఉన్న స్క్వేర్‌స్పేస్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సుమారుగా 264.50 ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌లో వ్యూహాత్మక మానిటైజేషన్‌ను ప్రారంభించడానికి ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కూకట్‌పల్లిలో ఉంది. ఈ మైలురాయి ఒప్పందం ద్వారా, జిఓసిఎల్‌కి %×%రూ 3402 కోట్ల మొత్తం జమ అవుతుంది. అదనంగా, ఇప్పుడు హిందూజా హెల్త్‌కేర్ లిమిటెడ్ గా పిలువబడే హిందూజా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కింద 32 ఎకరాల భూమిని సంయుక్తంగా అభివృద్ధి చేయడం ఈ ఒప్పందంలో ఉంది. ఈ ప్రక్రియ 18-నెలల వ్యవధిలో జాగ్రత్తగా ప్రణాళిక చేయబడిన విడతలలో పూర్తి చేయబడుతుంది, ఏదైనా అనుబంధిత ఒడంబడికలను నెరవేర్చడంపై ఆధారపడి ఉంటుంది. జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ (జేడీఏ) కింద గతంలో పేర్కొన్న 32 ఎకరాల్లోని 12.50 ఎకరాల భూమిని కంపెనీ వెంటనే విక్రయించడం ప్రారంభించింది. మొదటి విడతగా, కంపెనీ రూ 520 కోట్ల చెల్లింపును అందుకుంటుంది, అందులో రూ 160 కోట్లు 12.50 ఎకరాల విక్రయానికి పరిగణనలోకి తీసుకోబడుతుంది. మిగిలిన నిధులు భవిష్యత్తులో తదుపరి లావాదేవీల ద్వారా కంపెనీకి దశలవారీగా పంపిణీ చేయబడతాయి. మెరుగైన ఆర్థిక సౌలభ్యంతో జిఓసిఎల్ ముందుకు సాగడానికి సిద్ధంగా ఉంది, డైనమిక్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లను వేగంగా నావిగేట్ చేస్తుంది.

## 6 కోట్ల దేశీయ విక్రయాలు చేసిన హోండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా



గురుగ్రామ్ : దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ %డ% స్కూటర్ ఇండియా (%ఎమీ×%) ఈరోజు తన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సగర్వంగా ప్రకటించింది. భారత్‌లో 6 కోట్ల దేశీయ విక్రయాలతో కంపెనీ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ విశేషమైన ఫీట్ హెచ్ఎంఎస్ఐ శాశ్వత ఉనికిని మరియు భారతీయ మార్కెట్ పట్ల తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, హోండా మోటార్‌సైకిల్ %డ% స్కూటర్ ఇండియా ప్రెసిడెంట్ %డ% సిఈఓ. సుత్సుము ఒటాని మాట్లాడుతూ, హెచ్ఎఎస్ఐ ఒక కుటుంబానికి చెందినది అని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. 6 కోట్ల మంది కస్టమర్లు సంతోషంగా ఉన్నారు. ఈ అమ్మకాల మైలురాయిని సాధించడం బ్రాండ్ హోండాపై భారతీయ వినియోగదారులు ఉంచిన విశ్వాసం మరియు విశ్వాసానికి నిదర్శనం. ఈ సాఫల్యం గురించి మేము చాలా గర్విస్తున్నాము మరియు మేము ఎదురు చూస్తున్నప్పుడు, మా కస్టమర్ల అంచనాలను అధిగమించడానికి మరియు భారతీయ ద్విచక్ర వాహన పరిశ్రమ వృద్ధి %డ% అభివృద్ధికి సానూలంగా సహకరించడానికి మేము అంకితభావంతో ఉన్నాము." అని అన్నారు.

## ఈఎస్‌జి రేటింగ్ సాధించిన వెల్‌స్పన్ లివింగ్

ముంబై, : హోమ్ టెక్స్‌టైల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ , 2023 కోసం తమ తాజా %హ్యా% గ్లోబల్ - కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ఐ స్కోర్‌లను ప్రకటించింది, తమ సస్టైనబిలిటీ పరంగా అద్భుతమైన విజయాన్ని ఇది ప్రదర్శిస్తుంది. గ్లోబల్ స్కోర్‌లో మొత్తం 66 స్కోర్‌తో, %ఔబా% ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఈఎస్‌జి రేటింగ్‌లలో టెక్స్‌టైల్, అపెరల్స్ %డ% లగ్జరీ గూడ్స్ విభాగంలో భారతదేశం నుండి అగ్రశ్రేణి వస్త్ర తయారీ కంపెనీగా అవతరించింది. ఆర్థిక సంవత్సరం 2023 స్కోర్‌లు గణనీయమైన మెరుగుదలను చూపించాయి, మునుపటి సంవత్సరం స్కోరు 59 నుండి సుమారు 11 శాతం పెరుగుదలతో, టెక్స్‌టైల్ వేల్యూ చైన్ అంతటా సస్టైనబుల్ పద్ధతులను అవలంబించడానికి కంపెనీ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. కింది నవీకరించబడిన స్కోర్‌లు వెల్లడించినట్లుగా , సస్టైనబి లిటీ లో వెల్‌స్పన్ లివింగ్ యొక్క వృద్ధి పథం అన్ని కోణాలలో స్పష్టంగా కనిపిస్తుంది: ఈ అత్యుత్తమ స్కోర్లు కంపెనీని ప్రపంచవ్యాప్తంగా టెక్స్‌టైల్, దుస్తులు %డ% లగ్జరీ వస్తువుల కంపెనీలలో టాప్ 3 పర్సంటైల్‌లో ఉంచాయి. సస్టైనబుల్ పద్ధతులు మరియు బాధ్యతాయుతమైన కార్పొరేట్ పౌరసత్వానికి దాని నిరంతర అంకితభావానికి ఉదాహరణగానూ నిలిచాయి.
మేము చేసే ప్రతి అంశం లోనూ ప్రధానమైనది. గ్లోబల్ స్కోర్‌లలో గణనీయమైన మెరుగుదల మా ప్రయత్నాలకు నిదర్శనం. మా తాజా స్కోర్‌ల ద్వారా ఉదహరించబడినట్లుగా మొత్తం టెక్స్‌టైల్ వాల్యూ చైన్‌లో మా మెరుగైన సస్టైనబుల్ పనితీరు పట్ల మేము గర్విస్తున్నాము" అని వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ సీఈఓ - ఎండి దీపాలి గోయెంకా అన్నారు.

## హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ 'ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 3'




న్యూ ఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్క విభాగం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ దేశం అంతటా 20 ప్రాంతాల నుండి 40 మంది గ్రాంటీలను తన ఫ్లాగ్‌షిప్ 'ఆర్ట్ ఫర్ హోప్' మూడవ ఎడిషన్‌లో ప్రకటించింది. ' చొరవ. ఆర్ట్ ఫర్ హోప్ భారతదేశం యొక్క గొప్ప సాంప్రదాయ కళ, క్రాఫ్ట్ మరియు సంస్కృతిని పెంపొందించడం మరియు ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది, భారతదేశం అంతటా ఉన్న కళాకారుల యొక్క అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది. ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 3 మార్చి 28-31, 2024 మధ్య న్యూ ఢిల్లీలోని త్రివేణి కళా సంఘంలో నిర్వహించబడుతోంది. ఈ నాలుగు రోజుల ప్రదర్శన మరియు వర్క్‌షాప్ అభివృద్ధి చెందుతున్న కళాకారులు, యువత, మహిళలు, సంఘాలు మరియు స్థానిక ప్రతిభావంతులకు వేదికను అందిస్తుంది.
- ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ కుమార్ తుహిన్, శ్రీమతి కమలిని మరియు శ్రీమతి నళిని ఆస్థాన, ప్రఖ్యాత కథక్ కళాకారులు మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీతలు మరియు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎండి-సిఈఓ శ్రీ ఉన్ సూ కిమ్. , ఆర్ట్ ఫర్ హోప్ - సీజన్ 3 ప్రారంభ వేడుకలో వారి హాజరీ సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హ్యుందాయ్ యొక్క 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' యొక్క ప్రపంచ దృష్టితో సమలేఖనం చేయబడింది, ఆర్ట్ ఫర్ హోప్ కళకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించడానికి ప్రయత్నిస్తుంది, కళాకారులు తమ ప్రదర్శనలను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందిస్తుంది. ప్రతిభ మరియు సృజనాత్మకత. ఈ చొరవ విజువల్ ఆర్ట్, డిజిటల్ ఆర్ట్, పెర్ఫార్మింగ్ ఆర్ట్, సాంప్రదాయ జానపద కళ మరియు సాంస్కృతిక కమ్యూనిటీ ఆర్ట్‌లతో సహా వివిధ కళాత్మక డొమైన్‌లను విస్తరించింది.

## సోలార్ ప్యానెల్ తయారీ ఫ్యాక్టరీ ప్రారంభించిన లుమినస్ పవర్



రుద్రపూర్, ఉత్తరాఖండ్/ఇండియా 28 మార్చి 2024: సస్టైనబిలిటీ మరియు సౌర శక్తి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో భారీ ముందడుగు వేస్తూ, భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ సొల్యూషన్స్ కంపెనీ లుమినస్ పవర్ టెక్నాలజీస్, ఉత్తరాఖండ్‌లోని రుద్రాపూర్‌లో పరిశ్రమలోనే మొదటి సోలార్ ప్యానల్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. సానుకూల మార్పు కోసం ఉత్ప్రేరకం కావడానికి తోడ్పడుతూ ప్రతిష్టాత్మక 'పిఎం సూర్యోదయ యోజన' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి క్క సోలార్ విజన్ మరియు సుస్థిరత లక్ష్యాలతో ఈ ప్రయత్నం సమలేఖనం చేయబడింది.
సోలార్ ప్యానల్ తయారీలో తాజా పురోగతులతో కూడిన ఈ సదుపాయం అత్యాధునిక సాంకేతికత మరియు గరిష్ట సామర్థ్యాన్ని మరియు కనిష్ట పర్యావరణ ప్రభావాన్ని నిర్ధారించడానికి రూపొందించబడిన మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. లుమినస్ పవర్ టెక్నాలజీస్ సీఈఓ %డ% ఎండి ప్రీతి బజాజ్ మరియు ఇంటర్నేషనల్ ఆపరేషన్స్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ విపి, లుమినస్ బోర్డ్ చైర్మన్ - మనీష్ పంత్‌లతో కలిసి లెజెండరీ క్రికెటర్ మరియు ల్యుమినస్ బ్రాండ్ అంబాసిడర్ సచిన్ టెండూల్కర్ దీనిని ప్రారంభించారు.
సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవం లుమినస్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, సోలార్, ఇన్వర్టర్ మరియు బ్యాటరీ విభాగాల్లో అత్యుత్తమ ఉత్పత్తి శ్రేణిని తయారు చేయడం నుండి సమగ్రమైన సౌర శక్తి నిర్వహణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి కంపెనీ వ్యూహాత్మక వ్యాపార నిర్ణయాలను చేపట్టింది. ల్యుమినస్ సోలార్ సొల్యూషన్స్ ఎకోసిస్టమ్ దాని ఫ్లాగ్‌షిప్ కనెక్ట్ %శ% యాప్‌ను కూడా కలిగి ఉంటుంది, ఇది వినియోగదారులకు నిజ-సమయ శక్తి వినియోగం మరియు పర్యవేక్షణ, సౌర శక్తి ఉత్పత్తి మరియు ఇన్వర్టర్ పనితీరుపై తెలివైన సమాచారాన్ని అందిస్తుంది.
ఈ మహత్తర సందర్భంలో లుమినస్ పవర్ టెక్నాలజీస్ యొక్క ఎండి %డ% సీఈఓ శ్రీమతి ప్రీతి బజాజ్ మాట్లాడుతూ, "రుద్రపూర్‌లోని గ్రీన్ సోలార్ ప్యానెల్ ఫ్యాక్టరీ భారతదేశం నెట్-జీరో మార్గంలో పెద్ద పాత్ర పోషించే దిశగా లుమినస్ వేసిన ఒక ముందడుగు. ఈ కొత్త ఉత్పాదక సదుపాయంలో మా పెట్టుబడి సస్టైనబుల్ పద్ధతులను ప్రోత్సహించడంలో మరియు కార్బన్ పాదముద్రను తగ్గించడంలో మా అచంచలమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. సోలార్ మా వ్యాపారంలో ముఖ్యమైన భాగంగా ఉంటుంది మరియు రాబోయే మూడు సంవత్సరాల్లో మా వృద్ధిని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున మేము దీనిని ప్రధాన వృద్ధి చోదకంగా చూస్తున్నాము. సౌరశక్తే భవిష్యత్తు అని మేము నమ్ముతున్నాము మరియు స్వచ్ఛమైన ఇంధన వనరులకు డిమాండ్ పెరుగుతూనే ఉంది, ఈ శక్తి పరివర్తన ప్రయాణంలో మేము ఒక ప్రముఖ కంపెనీగా ఉండటానికి కట్టుబడి ఉన్నాము..." అని అన్నారు.
ష్నైడర్ ఎలక్ట్రిక్, ఎగ్జిక్యూటివ్ విపి - ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ మరియు లుమినస్ బోర్డ్ చైర్మన్ మనీష్ పంత్ మాట్లాడుతూ, "ఇటీవలి సంవత్సరాలలో సౌర విద్యుత్ సామర్థ్యం అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన పురోగతిని సాధించింది. ముఖ్యంగా కోటి కుటుంబాలకు సోలార్ రూఫ్-టాప్ అందించాలనే లక్ష్యంతో 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన' పథకం పరిచయం ప్రధాన పాత్ర పోషించింది.

## టొయోటా కిర్లోస్కర్ మోటార్‌కు 18వ సిఐఐ- ఐటిసి సస్టైనబిలిటీ అవార్డ్




బెంగుళూరు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ కు) 18వ సిఐఐ- ఐటిసి సస్టైనబిలిటీ అవార్డ్స్‌లో అందించబడిన 'ముఖ్యమైన అచీవ్‌మెంట్ కోసం ప్రశంస' విభాగంలో అత్యుత్తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పద్ధతులకు గుర్తింపు పొందింది. ఇది సంస్థ యొక్క కనికరంలేని సామాజిక ప్రయత్నాలకు మరియు సిఎస్ఆర్ పాలన మరియు దాని విజయవంతమైన అమలు కోసం బలమైన ఫ్రేమ్‌వర్క్‌కు నిదర్శనం.
ఈ విషయంపై , టికెఎం కంట్రీ హెడ్ మరియు కార్పోరేట్ అఫైర్స్ అండ్ గవర్నెన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ గులాటీ, మాట్లాడుతూ మేము 18వ సిఐఐ-ఐటిసి సస్టైనబిలిటీ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాము. వ్యాపార వృద్ధికి మరియు సామాజిక పురోగతికి మధ్య ఉన్న బలమైన అనుసంధానం మరియు చేరికపై మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. సహించే జోక్యాలపై నిశితమైన దృష్టితో, మేము ముఖ్యంగా మా పిల్లల ద్వారా కమ్యూనిటీ విధానం ద్వారా సానుకూల ప్రవర్తనా మార్పులను ఉత్ప్రేరకపరచడంపై దృష్టి సారించాము. కమ్యూనిటీలతో చురుగ్గా పాల్గొనడం, వారి ప్రత్యేక అవసరాలు, ఆకాంక్షలు మరియు సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు ప్రధానంగా స్థిరత్వంతో వారు ఎదుర్కొంటున్న నిర్దిష్ట సమస్యలను పరిష్కరించడానికి మంచి ఆలోచనా కార్యక్రమాలను రూపొందించడం మా నిరంతర ప్రయత్నాలు. చేస్తామని అన్నారు.

## 'జగద్ధాత్రి ఇంట మిత్ర, లక్ష్మిల కలయిక




హైదరాబాద్ ఎప్పటికప్పుడు విశేషంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు సీరియల్స్ జగద్ధాత్రి, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి నటీనటులతోపాటు ఇటీవలే ఘనంగా ప్రారంభమైన మా అన్నయ్య సీరియల్ నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమం జగద్ధాత్రి ఇంట మిత్ర, లక్ష్మీల కలయిక, మార్చి 31న రాత్రి 7 గంటలకు, మీ జీ తెలుగులో!
జీ తెలుగు ఇటీవల మంచిర్యాలలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. జగద్ధాత్రి ఇంట మిత్ర, లక్ష్మీల కలయిక పేరున జరిగిన ఈ కార్యక్రమం ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. బుల్లితెరపై అలరిస్తున్న జగద్ధాత్రి(దీప్తి మన్నె)- కేదార్(దర్శ్ చంద్రప్ప), మిత్రనందన్ (రాఘవేంద్ర)- లక్ష్మీ(మహీ గౌతమి) జంటలు ఆడిన టవల్ లాకింగ్ గేమ్, సరదా ఛాలెంజ్లు, ఉట్టి కొట్టడం, అంత్యాక్షరి ఉత్సాహంగా సాగాయి. ఒక్కో రంగుకి ఉన్న అర్థాన్ని సీరియల్లో చూపించే భావోద్వేగాలను జోడించి చెప్పడం.. వంటి కార్యక్రమాలతో హోలీ సంబరం సరదాగా సాగింది.
ప్రముఖ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది . ఈ రెండు సీరియల్స్ నటీనటులతో పాటు మా అన్నయ్య సీరియల్ నటీనటులు కూడా అభిమానులను పలకరించారు. అంతేకాదు వారు అడిగిన సందేహాలకు సమాధానాలు కూడా ఇచ్చి అందరినీ అలరించారు. డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శనలు, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ హృదయాన్ని కదిలించే గానం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

### మారుతి సుజుకి కొత్త ప్రచారం

## 'ఇది నమ్మశక్యం కాదు. ఇది బలమైన హైబ్రిడ్.'




దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు మారుతీ సుజుకి ఇండియా తన తాజా బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది - 'ఇది నమ్మదగనిది. ఐటి స్ట్రాంగ్ హైబ్రిడ్.' అధునాతన గ్రాండ్ విటారా మరియు అసాధారణమైన ఇన్విక్టోని కలిగి ఉంది, ఈ ప్రచారం సరళమైన ఇంకా శక్తివంతమైన ఆలోచన నుండి వచ్చింది: 'స్ట్రాంగ్ హైబ్రిడ్ టెక్నాలజీ యొక్క అసాధారణ ప్రయోజనాలు'. తన వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా స్థిరమైన వాతావరణాన్ని పెంపొందించే సాంకేతికతలను తీసుకురావడానికి మారుతి సుజుకి యొక్క నిబద్ధత గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రచారం రూపొందించబడింది. మారుతి సుజుకి స్ట్రాంగ్ హైబ్రిడ్ సాంకేతికత, వివిధ డ్రైవింగ్ పరిస్థితులలో రెండింటి శక్తిని ఎలా ఉపయోగించాలో, ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (%×జజు%)తో ఎలక్ట్రిక్ మొబిలిటీని శ్రావ్యంగా ఎలా మిళితం చేస్తుందో ప్రచారం చూపిస్తుంది.సిటీ డ్రైవింగ్ కండిషన్‌లో ఈవీ మోడ్‌లో 60% సామర్థ్యంతో, సాంకేతికత పర్యావరణ అనుకూలమైన మరియు అసాధారణమైన నిశ్శబ్ద డ్రైవ్ అనుభవాన్ని అందిస్తుంది. బలమైన హైబ్రిడ్ సాంకేతికత కూడా సరిపోలని ఇంధన-సామర్థ్యాన్ని అందిస్తుంది, ఇది పూర్తి ట్యాంక్‌లో 1200 %ఎఎ%లి కంటే ఎక్కువ పరిధిని అందిస్తుంది మరియు గణనీయంగా తక్కువ కార్బన్ ఉద్గారాలను అందిస్తుంది.
కొత్త ప్రచారాన్ని ప్రారంభించడంపై వ్యాఖ్యానిస్తూ, మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "స్థిరమైన చలనశీలతను ముందుకు నడిపించడంలో బలమైన హైబ్రిడ్ వాహనాలు కీలకం, మరియు మా తాజా ప్రచారం మా గురించి అవగాహన కల్పించడానికి రూపొందించబడింది. ఈ అధునాతన సాంకేతికత అందించే నమ్మశక్యం కాని ప్రయోజనాలపై ప్రేక్షకులు. బలమైన హైబ్రిడ్ టెక్నాలజీ వాహనాలకు డిమాండ్ పెరగడం, గత సంవత్సరం కంటే దాదాపు రెట్టింపు కావడం, వినియోగదారులలో పెరుగుతున్న పర్యావరణ స్పృహను నొక్కి చెబుతుంది. వినియోగదారులలో స్థిరమైన రవాణా కోసం పెరుగుతున్న డిమాండ్ కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో ఎలక్ట్రిక్ వాహనాలతో దాదాపుగా సరిపోయే బలమైన హైబ్రిడ్ విక్రయాలకు అనువదిస్తుంది. ఈ చొరవ ద్వారా, బలమైన హైబ్రిడ్ వాహనాల ప్రయోజనకరమైన లక్షణాలపై సమగ్ర అంతర్దృష్టితో వినియోగదారులకు అందించడానికి మేము ప్రయత్నిస్తున్నామన్నారు.
బ్రేకింగ్ శక్తిని విద్యుత్తుగా మార్చే గేమ్-ఛేంజర్ అయిన రీజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీని చేర్చడం వల్ల బలమైన హైబ్రిడ్ కార్లను వేరు చేస్తుంది. అనుకూలమైన పరిస్థితులలో, బలమైన హైబ్రిడ్ సాంకేతికత వాహనాన్ని ఎలక్ట్రిక్ మోడ్‌లో సజావుగా ఆపరేట్ చేస్తుంది, ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుంది మరియు క్లీనర్, పర్యావరణ అనుకూల డ్రైవింగ్ అనుభవాన్ని ప్రోత్సహిస్తుంది, వినియోగదారులను పచ్చదనం, మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడేలా చేస్తుంది. స్ట్రాంగ్ హైబ్రిడ్ సాంకేతికత ఇంధన వినియోగం మరియు టెయిల్ పైప్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా, సుదూర ప్రయాణాలపై విశ్వాసాన్ని కలిగిస్తుంది, మనశ్శాంతిని మరియు సౌకర్యాన్ని అందిస్తుంది.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
29 మార్చి 2024


# భారత సరిహద్దులు పూర్తి సురక్షితం : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీ: దేశ సరిహద్దులు పూర్తి సురక్షితమని రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు. సాయుధ బలగాలపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఏర్పాటుచేసిన సదస్సులో పాల్గొన్న ఆయన.. అగ్నివీర్ () పథకంపై వస్తోన్న విమర్శలతో పాటు పలు అంశాలపై మాట్లాడారు. ఈసందర్భంగా తన 50 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో పలు విశేషాలను పంచుకున్నారు. భారత్-చైనా సరిహద్దు అంశంలో విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. తాను ఎన్నడూ ఇబ్బందికరంగా భావించలేదన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, నేను చేయగలిగినదంతా వారికి (విపక్షాలకు) చెబుతాను. కానీ, రక్షణరంగంలో మాత్రం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన విషయాలు ఎన్నో ఉంటాయి. వాటిని బహిరంగంగా చెప్పలేం. మన సైన్యం, భద్రతా దళాలపై విశ్వాసం ఉండాలి. రక్షణ మంత్రిగా ఐదేళ్లు, అంతకుముందు హోం మంత్రిగా ఉన్నాను. నేను చూసిన, అర్థమైన, అంచనా వేసిన ఆధారంగా.. మన దేశం, దేశ సరిహద్దులు పూర్తిగా సురక్షితమని హామీ ఇవ్వగలను అని రక్షణమంత్ర రామ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. సాయుధ బలగాల్లో యువతరం ఉండాలన్న వాదనను ప్రతిఒక్కరూ అంగీకరిస్తారు. మన జవాన్ల సరాసరి వయసు 30-50 ఏళ్లు. 18-20ఏళ్ల వయసులో అగ్నివీరులుగా చేరితే.. వారి పోరాట స్ఫూర్తి కొంచెం ఎక్కువగా ఉంటుంది అని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# కేజ్రీవాల్‌కు ఈడీ కస్టడీ పొడిగింపు..

● రౌస్ అవెన్యూ న్యాయస్థానం నిర్ణయం ● కోర్టులో సీఎం స్వీయ వాదనలు!
● ఇది రాజకీయ కుట్ర.. కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్య



ఢిల్లీ: మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని ఢిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్మెంట్లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్వర్డ్లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని ఈడీని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు ఆప్‌ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు బుధవారం ఆందోళన వ్యక్తం చేశాయి. మధుమేహ బాధితుడైన కేజ్రీవాల్ రక్తంలో చక్కెరస్థాయిల్లో హెచ్చు తగ్గులు నమోదవుతున్నాయని వెల్లడించాయి. కేజ్రీవాల్ బ్లడ్షుగర్ లెవెల్ ఒక దశలో 46 ఎంజీకి పడిపోయిందని డాక్టర్లు చెప్పారని, ఇది చాలా ప్రమాదరమని తెలియజేశాయి. మరోవైపు ఇదే కేసులో గోవా ఆప్ లీడర్లకు కూడా ఈడీ తాజాగా సమన్లు అందించింది. నేడు విచారణకు హాజరు కావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో నిజాలను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం కోర్టులో బయటపెట్టబోతున్నట్లు ఆయన భార్య సునీత కేజ్రీవాల్ చెప్పారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈడీ ఆయన్ను అరెస్టు చేసిందంటూ ఆమె బుధవారం వీడియో సందేశం విడుదల చేశారు. మంగళవారం కలిసినప్పుడు నా భర్త నాతో పలు విషయాలు పంచుకున్నారు. ఆయన ఆరోగ్యం సరిగా లేదు. డయాబెటిస్తో బాధపడుతున్నారు. కస్టడీలోనూ ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. ఢిల్లీలో తాగునీటి సమస్యను నివారించాలని లేఖ ద్వారా పంపిన ఉత్తర్వులను కూడా కేంద్రం వివాదాస్పదంగా మారుస్తోంది. ఢిల్లీ నాశనం కావాలని కోరుకుంటోంది. ఈడీ అధికారులు ఇప్పటిదాకా 250 సార్లు సోదాలు నిర్వహించారు. మా నివాసంలో సోదాలు చేసి కేవలం రూ.73 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కుంభకోణంలో చేతులు మారిన సొమ్ము ఇంకా దొరకలేదని ఈడీ చెబుతోంది. మద్యం కుంభకోణంలో నిజ నిజాలు, ఆ డబ్బు ఎక్కడుందో గురువారం కోర్టులో బయటపెడ తానని కేజ్రీవాల్ నాతో చెప్పారు. అందుకు రుజువులు కూడా సమర్పిస్తారు అని వీడియో సందేశంలో సునీత స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం విధానం కేసు రాజకీయ కుట్ర అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

# నాటో దేశాలపై దాడి చేయం

● ఎఫ్-16లను మాత్రం కూల్చివేస్తాం
● పశ్చిమ దేశాల వాదనను కొట్టిపారేసిన పుతిన్



మాస్కో: నాటో దేశాలపై రష్యా దాడి చేస్తుందనే వాదనను ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఖండించారు. కానీ, ఉక్రెయిన్ )కు పశ్చిమ దేశాలు ఎఫ్-16 యుద్ధ విమానాలను అందజేస్తే మాత్రం వాటిని కూల్చేస్తామని స్పష్టం చేశారు. బుధవారం టోర్జోక్ ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి పైలట్లతో ముచ్చటించిన ఆయన కొద్దిసేపు సైనిక హెలీకాప్టర్లోని సిమ్యులేటర్లో కూర్చుని దాన్ని పరిశీలించారు. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్న మైన తర్వాత అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి రష్యా వైపుగా విస్తరించింది. కానీ, నాటో దేశాలపై దూకు డుగా వ్యవహరించాలనే ఆలోచన మాకు లేదు. పోలండ్, చెక్ రిపబ్లిక్లపై రష్యా దాడి చేస్తుందని పశ్చిమ దేశాలు పిచ్చి వాదన చేస్తున్నాయి. వాషింగ్టన్తో మాస్కో సంబంధాలు ఇంతవరకూ దిగజారలేదు. ఒకవేళ ఉక్రెయిన్కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపినా, ఎఫ్-16లను ఇచ్చినా వాటిని కూల్చివేయడం ఖాయం. పొరుగు దేశాల నుంచి రష్యాను లక్ష్యంగా చేసుకున్నా.. అమెరికా కోసం ఆ దేశాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే అని పుతిన్ వెల్లడించారు. దాదాపు రెండేళ్ల నుంచి రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం చేస్తోంది. మాస్కోతో పోరాటంలో ఎఫ్-16ల అవసరం ఉందని కీవ్ చెబుతోంది. పొరుగున ఉన్న బెల్జియం, డెన్మార్క్, నార్వే, నెదర్లాండ్స్ దేశాలు వాటిని తమకు అందజేయాలని కోరింది. ఎఫ్-16లను ఉక్రెయిన్కు ఇచ్చేందుకు అమెరికా అంగీకరించడంతో నెదర్లాండ్స్, డెన్మార్క్ ముందుకొచ్చాయి. త్వరలో ఉక్రెయిన్ పైలట్లు శిక్షణ తీసుకోనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా తెలిపారు. ఈ నేపథ్యంలోనే పుతిన్ వ్యాఖ్యలు చేశారు.

# ప్రచార జోరు.. చేరికల హుషారు

● మల్కాజిగిరి నియోజకవర్గంలో కప్పదాట్లు ● చేరికలతో ముగ్గురు అభ్యర్థుల్లో జోష్
● జోరుగా పర్యటిస్తున్న సునీత, ఈటల, రాగిడి ● గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః దేశంలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం మల్కాజిగిరిలో గెలువు మూడు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 2019 ఎన్నికల్లో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి బంపర్ మెజార్టీతో ఎంపీగా విజయం సాధించారు. సిట్టింగ్ స్థానం కావడంతో ఎలాగైనా గెలిచి నిలవాలని సీఎం రేవంత్ అత్యంత పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే చేరికలకు గేట్లు ఎత్తడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి సమక్షంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారు. మల్కాజిగిరి కోటపై కాషాయ జెండా ఎగురేయాలని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తహతహలాడుతున్నారు. అభ్యర్థిత్వాన్ని ప్రకటించకముందు నుంచే ఆయన నియోజకవర్గంలో జోరుగా పర్యటిస్తున్నారు. స్థానిక నాయకులతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తన విజయానికి దోహదపడుతాయని కమలనాథులు భావిస్తున్నారు. ఈటల రాజేందర్ పేరును మొదటి విడతలోనే ప్రకటించడంతో ఆయన నియోజకవర్గాల వారీగా ముఖ్యనాయకులను కలుస్తూ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాలనీలు, బస్తీలు, డివిజన్ల వారీగా ఇంటింటికి తిరుగుతూ మద్దతు కూడగడుతున్నారు. ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగతో కలిసి త్వరలో ప్రచారం చేయాలని భావిస్తున్నారు.
అభ్యర్థులు ఓ వైపు ప్రచారం నిర్వహిస్తూనే కీలక నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ తమ విజయానికి కృషి చేయాలని కోరుతున్నారు. అదే సమయంలో ఇతర పార్టీలో ఉన్న బలమైన నాయకులను తమ పార్టీలో చేర్చుకునేందుకు తీవ్ర యత్నాలు చేస్తున్నారు. తమ 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి భావిస్తున్నారు. నియోజకవర్గంలోని మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను కలుస్తున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఇతర సీనియర్ నాయకులతో కలిసి తన విజయం కోసం పనిచేయాలని కోరుతున్నారు. సర్కిళ్ల వారీగా పట్టున్న నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రయత్నాలు ప్రారంభించింది. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పార్లమెంట్ పరిధిలోని మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్, మేడ్చల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడంతో ఈజీగా విజయం సాధిస్తానని ధీమాగా ఉన్నారు. ఎమ్మెల్యేలతో కలిసి స్థానికంగా పర్యటిస్తున్నారు. ప్రధానంగా కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పోల్చిచూడాలని ఓటర్లను కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నదని, గ్యారెంటీల పేరుతో మభ్యపెడుతోందని విరుచుకపడుతున్నారు

# పేద విద్యార్థులకు ఇంత భారమా..?

● రూ.200 ఉన్న టెట్ ఫీజును ఎందుకు పెంచారు
● టెట్ ఫీజులను వెంటనే తగ్గించాలి ● సీఎం రేవంత్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః టెట్ ఫీజులను 2 వేల నుంచి 200లకు తగ్గించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాశారు. తంలో పేపర్ కు కేవలం 100 రూ. రెండు పేపర్లకు కలిపి 200 ఉండేది. ఈ పెంపుదల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలకు, పోటీ పరీక్షలకు ఫీజులు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు ఈ పెంపుదలను తీవ్రంగా వ్యతికిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంపుదలను ఉపసంహరించుకొని గతంలో మాదిరిగా పేపర్ కు రూ.100 నిర్ణయించాలని సూచించారు. ఇప్పటికే నిరుద్యోగులు ఇతర పరీక్షలకు కోచింగ్ పరీక్షలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు. అప్పుల పాలయ్యారు. వెంటనే పెంచిన ఫీజును తగ్గించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# నీలం మధును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయం

**టీ కాంగ్రెస్ సీనియర్ నేత నవీన్ ముదిరాజ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం హర్షనీయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతల నవీన్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సరియైన గౌరవం దక్కుతుందన్నారు. అందుకు నిదర్శనమే నీలం మధు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం అన్నారు. బీసీ బిడ్డ అయిన నీలం మధును అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నవీన్ ముదిరాజ్ పేర్కొన్నారు. నీలం మధుకు టికెట్ కేటాయించిన పార్టీ అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నవీన్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిఆర్సి కమిటీతో చర్చలు జరిపిన బ్లైండ్ ఎంప్లాయిస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో పిఆర్సి కమిటీ చర్చలు జరువుతున్న క్రమంలో బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీకి అందిన ఆహ్వానం మేరకు గురువారం పి ఆర్ సి కమిటీ ముందు రాష్ట్ర బాధ్యులు హాజరై రాష్ట్రంలో గల అంద ఉపాధ్యాయ ఉద్యోగుల అవసరాలు సమస్యలను కులంకశంగా చర్చించడం జరిగింది. ఈ చర్చల్లో ప్రధానంగా కన్వీనియన్స్ అలవెన్స్, రీడర్ అలవెన్స్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే అంద ఉద్యోగుల వలె రాష్ట్రంలో పనిచేసే అంద ఉద్యోగులకు కూడా అదనంగా 4 సాధారణ సెలవులు కల్పించాలని, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు పదోన్నతికై రెండు సంవత్సరాలు ఇన్ సర్వీసులో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉన్న అవకాశాన్ని అంద ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా కల్పించాలని పి ఆర్ సి కమిటీ ముందు ప్రతిపాదించడం జరిగింది. అలాగే బ్రెయిలీ లిపిలో డిపార్ట్మెంటల్ టెస్ట్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో లేనందున డిపార్ట్మెంటల్ టెస్ట్ ఎగ్జామ్ నుండి అంద ఉద్యోగ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, అంద ఉద్యోగ మహిళలకు ఒక సంవత్సరం వరకు మెటర్నటీ లీవ్ ఇవ్వాలని. బ్లైండ్ బోధనేతర ఉద్యోగులకు అటెండెంట్ అలవెన్స్ ఇవ్వాలని కోరడం జరిగింది. వీటితోపాటు ప్రతి పి ఆర్ సి లోను దివ్యంగా ఉద్యోగులకు సంబంధించిన ప్రత్యేక చాప్టర్ ను రూపొందించాలని పి అర్ సి కమిటీని కోరుతూ బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరవున ప్రాతినిధ్యం చేసినటువంటి విషయాలకు సంబంధించి పూర్తి నివేదికను పి ఆర్ సి కమిటీకి అందిస్తూ గత పిఆర్సి లలో జరిగిన నష్టాలను కూడా పిఆర్సి కమిటీకి తెలియజేయడం జరిగింది. బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అంద ఉద్యోగుల సమస్యలపై అందించిన సమగ్ర నివేదికను పరిశీలించిన అనంతరం ఈ పిఆర్సి లో తగిన విధంగా న్యాయం చేస్తామని భరోసా కల్పించడం జరిగింది. బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరవున రాష్ట్ర అధ్యక్షులు కె. మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కే. అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీలు ఎన్. రవీందర్,ఎన్. యాదగిరి పి ఆర్ సి కమిటీ చర్చల్లో పాల్గొన్నారు.

# జనం కాంగ్రెస్ వైపే : సుజాతా పాల్

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః యావత్ భారత దేశ ప్రజానీకం కాంగ్రెస్ వైపే ఉన్నారని అధికార ప్రతినిధి,తెలంగాణ మీడియా ఇంచార్జ్ సుజాత పాల్ తెలిపారు. గురువారం గాంధీ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నీ ఆర్థికంగా కుంగతియడనికి ఆదాయ పన్ను కట్టలేదు అని అకౌంట్స్ ఫ్రిజ్ చేస్తున్నారు. ఈడి ఐటీ సిబిఐ లను దుర్వినియోగం చేస్తున్నారు. కాంగ్రెస్ కి ఎంపిలు 14 లక్షల నగదు చందాలు ఇచ్చినందుకు 106 శాతం పెనాల్టీ వేశారు. చందాలు ఇవ్వండి దందాలు చేసుకోండి అన్నట్లు ఎన్నికల బండ్ లు కొనుగోలు చేయించారు. ఈడి ఐటీ సోదాలు చేయించి చందాలు తీసుకున్నారు. 38 గ్రూప్ లు 179 ప్రాజెక్టులు కట్టబెట్టారు. 2004 కోట్లు ఆ కంపెనీల నుంచి చందాలు వసూలు చేశారు. 3,84,800 కోట్ల కాంట్రాక్ట్ లు కట్టబెట్టారు. బీజేపీ కి 419 కోట్లు బోగస్ కంపెనీల నుంచి చందాలు వచ్చాయని సుజాతా పాల్ ఆరోపించారు.

# జనంతో మమేకం

● ప్రధాని పథకాలే ప్రచార అస్త్రాలు
● సుస్థిరమైన , సమర్థమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలంటూ ప్రచారం
● ప్రచారంలో దూసుకుపోతున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతారాం నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. జనంతో మమేకమై తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా వివిధ వర్గాల వారిని, ప్రజలను కోరుతున్నారు. దేశంలో సుస్థిరమైన పరిపాలన అందాలంటే భారతీయ జనతా పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ సమర్థవంతమైన రీతిలో పనిచేసి లక్షల కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆయన పేర్కొంటున్నారు.
ప్రధాని చేపట్టిన పథకాలే తమకు ప్రచార అస్త్రాలని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మాజీ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజలకు సుపరిచితులు. ప్రొఫెసర్ గా,విద్యావంతుడిగా ప్రజల్లో మంచి గుర్తింవు పొందారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఏర్పడిన నూతన ములుగు జిల్లాకు చెందినవారు. చారిత్రాత్మక రామప్ప దేవాలయం నిలయమైన వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతం, మారుమూల చిన్న లంబాడి (బంజారా);గిరిజన తండాలో అజ్మీర లచ్ము - మంగి బాయ్ దంపతులకు సీతారాం నాయక్ జన్మించారు. అక్షరమాల అంటే ఏమిటో తెలియని తండా నుండి, అసౌకర్యాలను అధిగమించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, లంబాడీ జ్యాతి బిడ్డగా పరిశోధనలో సైన్స్ విభాగం లో తొలి డాక్టరేట్ పట్టా పొందినారు. తల్లిదండ్రుల తరువాత గౌరవించబడే అధ్యాపక వృత్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి, కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్గా నియమింపబడి, అతి తక్కువ కాలంలోనే 16 పరిశోధక పత్రాలు ఇద్దరు విద్యార్థులకు డాక్టరేట్ ప్రధానం చేయడంలో సఫలమయ్యారు. విద్యార్థి దశ నుండే అందరితో సన్నిహిత , ఆచార్యునిగా, ముఖ్యంగా అన్ని విద్యార్థి సంఘాలకు అండదండగా ఉండి సహకరించారు. ఆచార్య నాయక్ ప్రతిభను పసిగట్టిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని కాకతీయ విశ్వవిద్యా లయానికి పాలకమండలి సభ్యులుగా నియమించారు. విద్యావంతుడిగా, మాజీ పార్లమెంటొంటు సభ్యుడిగా, అపారమైన అనుభవం కలిగిన తెలంగాణ ఉద్యమ నేతగా గుర్తింవు తెచ్చుకున్న సీతారాం నాయక్ ను భారతీయ జనతా పార్టీ టికెట్ ఇచ్చి గౌరవించింది.. రాష్ట్ర , దేశ సమస్యలతో పాటు, బడుగు బలహీనవర్గాల గొంతుకై సమస్యల సాధనకు పార్లమెంట్ లో ప్రదర్శించిన ప్రతిభకు పి ఎల్ ఆర్ (పార్లమెంటరీ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఆఫ్ ఇండియా సంస్థ) వారికి 294వ స్థానం ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం అడిగిన వెంటనే పనిచేసేందుకు ప్రొఫెసర్ సీతారాం నాయక్ ముందుకు వచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సంచలన విషయాలు

**సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్‌లో 6 వందల లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసిఆర్ కుటుంబం కూడా దేశం విడిచి పారిపోయే పరిస్థితి ఉంది. కేసిఆర్ కుటుంబ సభ్యుల పాస్ పోర్ట్ లు స్తంభింపజేయలనీ డీజీపీ,సీఎం, కేంద్ర హోం శాఖ ను కోరుతున్నాం. షేకిల్ కుమారుడు విదేశాలకు పారిపోయినట్లు వీళ్ళు పారిపోయే అవకాశం ఉంది.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అక్రమంగా దండుకున్న హరీష్ రావు ఆఫీస్ వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. పేదలకు ఇచ్చే రిలీఫ్ ఫండ్ లో కూడా మోసం హరీష్ రావు కార్యాలయం లో జరిగింది. హరీష్ రావు నా పీఏ కాదు.. కంప్యూటర్ ఆపరేటర్ అని చెబుతున్నారు. ఎవరైనా మీ ఆఫీస్ లోనే కదా పని చేసేది. హరీష్ రావు ఆ చెక్కులను తిరిగి వెనక్కి పంపండి అని చెప్పారట..! 250 చెక్కులను కాల్చేశారు అంటే ఎంతటి విపరీతం. చెక్కులు కాల్చి వేయాల్సిన అవసరం ఏం వచ్చింది.
పోర్జరి చేసి ఆ చెక్కులు తీసుకున్నారా అనే అనుమానం వస్తుంది. ఇందులో హరీష్ రావును కూడా పోలీస్ స్టేషన్ కు పిలిచి విచారణ చేయాలి. మోసగాళ్ళకు ఆశ్రయం ఇచ్చిన హరీష్ రావు కూడా మోసగాడే సీఎం కార్యాలయం లో ఇప్పటికీ సీఎం రిలీఫ్ ఫండ్ వ్యవస్థ సరిగ్గా లేదు. నేనే ఒక బాధితులను ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లెటర్ తో పంపడం జరిగింది.
అయినా రశీదు ఇవ్వలేదు. ఒరిజినల్ కాగితాలు పోతే బాధ్యత ఎవరిది. అవి ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదు అంటున్నారని తెలిపారు.

# మోడీ తీరు కుట్రపూరితం

● ఈసీ కాదు, ఈడీతో మోడీ పాలన ● బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:దేశంలో ఏ పార్టీ ఉండకూడదన్నది మోదీ కుట్ర అని భారత రాష్ట్ర సమితి నేత క్రిశాంక్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఏమీ చేయలేదు అన్న అంశం లోక్ సభ ఎన్నికల ఎజెండాగా ఉండరాదన్నది భాజపా ఆలోచన గా మారిందని ధ్వజమెత్తారు. మా ఎమ్మెల్సీ కవితను, కేజ్రీవాల్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు. కేరళ సీఎం విజయన్ కుమార్తెపై ఈడీ కేసు పెట్టారు. ఆర్జేడీ, శివసేన, డీఎంకే, టీఎంసీ, సమాజ్ వాది నేతలకు నోటీసులు ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలా... మోదీ విచారణలో పాల్గొనాలా... ? అన్ని రాష్ట్రాల్లో ఈడీ, ఐటీ, సీబీఐ చే దాడులు చేయిస్తున్నారు. పదేళ్లు మోదీ ప్రభుత్వం ఏం చేసిందో చర్చ లేకుండా చేస్తున్నారు. ఎన్నికలు నడువుతున్నది ఈసీ కాదు... ఈడీ నడువుతోంది. ప్రతిపక్ష నేతలు అందరూ ప్రచారం చేయకుండా ఈడీ కార్యాలయాల చుట్టూ తిరగాలట. భాజపాలో చేరి లొంగితే ఎలాంటి అరెస్టులు ఉండవు. లొంగకుండా పోరాటం చేస్తున్నవారిపై వేధింవులు, దాడులు, కేసులు పెడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలు ఎజెండాగా కాకుండా దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను జైళ్లో పెట్టి ఏకపక్షంగా ఎన్నికల్లో గెలవాలని మోదీ భావిస్తున్నారు. ఈడీ ఆధ్వర్యంలో వెబ్ సీరిస్ నడువుతున్నారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తాం. 400 సీట్లు వచ్చే ధైర్యం ఉంటే మోదీ ఇలా ఎందుకు చేస్తున్నారు. బీఆర్ ఎస్ లేదు అంటున్న కిషన్ రెడ్డి... మా నేతలను ఎందుకు తీసుకొని టికెట్లు ఇస్తున్నారు. ఓటమి భయంతోనే మోదీ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. అని ఆయన పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

**జాతీయ నాయకులు జనక్ ప్రసాద్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని ఆపార్టీ జాతీయ నాయకులు జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి లో 20 వేల ఉద్యోగాలు తొలగించారు. సింగరేణి కార్మికుల కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేస్తాం అన్నారు.. చేయలేదు. సింగరేణి డబ్బులు 18వేల కోట్లు ఉపయోగించుకున్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ముందు సింగరేణి లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రపంచంలో అత్యధిక పవర్ ఉత్పత్తి కి ఉపయోగపడే బొగ్గు మన దగ్గరే ఉన్నాయి. కార్మికులకు జీతాలు పెంచలేదు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో కార్మికుల జీతాలు పెంచుతాం. కాళేశ్వరం కు తీసుకున్న రుణాల వడ్డీ కూడా వెయ్యి ఏళ్లు గడిచినా ఆ పంటల ఆదాయం తో కట్టలేము. బీజేపీ మతం,కులం పేరిట రాజకీయం చేస్తుంది. రైతు చట్టాల గురించి కేసిఆర్ ఎందుకు మాట్లాడలేదు. కాంగ్రెస్ హయాంలో 72వేల కోట్లు రుణమాఫీ చేసింది.. మారీ మోడీ ఎంత రుణమాఫీ చేశారో చెప్పాలి. బీజేపీ లో ఐదుగురి లోక్ సభ సిట్టింగ్ ఎంపిలు పోటీ కి దూరంగా ఉన్నారు. బొగ్గుగని ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఐదుగురిని గెలిపించుకుంటామని జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు.



# జగన్‌కు సపోర్ట్ చేస్తారా? సునీతకు సపోర్ట్ చేస్తారా?: చంద్రబాబు

కదిరి, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. బాబాయ్ ని చంపింది ఎవరు? అంటూ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ముద్దాయి అవినాశ్ రెడ్డిని పక్కన పెట్టుకుని, వైఎస్సార్ సమాధి సాక్షిగా జగన్ అబద్ధాలు చెప్పారని విమర్శించారు. తనకు న్యాయం చేయాలని సునీత కోరుతున్నారు... ఓ ఆడబిడ్డ ఆవేదన విన్నారు కదా... జగన్ కు సపోర్ట్ చేస్తారా? సునీతకు సపోర్ట్ చేస్తారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు కరెక్ట్ కాదని చెబుతున్నాం. నిన్న నంగనాచిలా మాట్లాడాడు. ఇప్పుడు మనం కదిరిలో ఉన్నాం... పక్కనే పులివెందుల ఉంది. పులివెందులలో గొడ్డలివేటు వేస్తే కదిరికి వినిపిస్తుందా, లేదా? ఆ గొడ్డలి ఇక్కడే తయారైందని వార్తలు వచ్చాయి. నిన్న చెబుతున్నాడు... కలియుగంలో నాపై ఆరోపణలు చేస్తున్నారు, నాకేమీ అర్థం కావడంలేదు, మా చిన్నాన్నను చంపేశారు అంటూ మళ్లీ మొదటికొచ్చాడు డ్రామారాయుడు, కరకట్ట కమలహాసన్. బాబాయ్ ని చంపింది ఎవరో ఇక్కడున్న వాళ్లందరికీ తెలుసు. కానీ జగన్ ఏమంటున్నాడో తెలుసా... బాబాయ్ ని చంపింది ఎవరో దేవుడికే తెలుసు, నేను ఏ తప్పు చేయలేదు అని చెబుతున్నాడు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కావాలా?

ఇవాళ తెలంగాణ హైకోర్టు వద్ద వివేకా కుమార్తె సునీత మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఇవాళ ఆమె జగన్ కు కొన్ని ప్రశ్నలు సంధించింది. ఆమె ఆవేదన విన్న తర్వాత మనసున్న వాళ్లు ఏంచేస్తారు? ఇలాంటి నేరాలు ఘోరాలు చేసి, మళ్లీ ఆ నేరాలను మనపై నెట్టాలనుకుంటున్నాడు. హత్యారాజకీయాలపై ప్రజలకు ఈ ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఎవరు హత్య చేసినా శిక్షించాలి... దానికి మీరు సిద్ధమా? అంటూ చంద్రబాబు సీఎం జగన్ కు సవాల్ విసిరారు.

# బాబు వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదు

● నకిలీ కరెన్సీ చంద్రబాబు ఒకటే ● సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రకు ప్రజల ఆశీస్సులు మెండుగా కనిపించాయి ● ప్రజలలో చెల్లుబాటు కాని వ్యక్తి చంద్రబాబు ● తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును చెత్తబుట్టలో పడేశారు ● గతంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు మరిచిపోలేదు ● సీఎం కార్యాలయంకి వచ్చిన కంటైనర్‌కి ఎన్నికల సంఘం అనుమతి ఉంది ● కంటైనర్‌లో ఏదో ఉందని దివాళాకోరుతనంతో మాట్లాడుతున్నారు ● మీడియా ప్రతినిధులతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి





గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు...నకిలీ కరెన్సీ ఒకటే అని అది ఏవిధంగా చెల్లుబాటు కాదో చంద్రబాబు ప్రజలలో చెల్లుబాటు కారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. వైయస్సార్ సిపి కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. వైయస్సార్ సిపి అనగానే ప్రజలలో ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుంది. అంతకుముందు సిద్ధం సభలకు కూడా అలాగే ఉంది. మేం ఎప్పుడూ చెబుతూ ఉంటాం. 2019కు ముందున్న హోప్ ఎలా ఉందో నేడు అదే ఆదరణ కనిపిస్తోంది. జగన్ అధికారంలోకి వస్తే జీవితాలు మెరుగవుతాయని ప్రజలు భావించారు. అనుకున్నదాని కంటే మిన్నగా మా ప్రభుత్వం డెలివర్ చేయడం వల్ల అది రిఫ్లెక్ట్ అవుతుంది. నాలుగు సిద్ధం సభలలోను నేడు వైయస్ జగన్ గారి బస్సు యాత్రలోనూ కనిపిస్తోంది. కార్యకర్తలలో ఉత్సాహం కనిపిస్తోంది. లక్షలాది మంది ప్రజలు బస్సుయాత్ర జరుగుతున్న రోడ్లపైనా కనిపిస్తున్నారు. సభలకు హాజరువుతున్నారు. మంచి చేస్తే ప్రజలు గుర్తుపెట్టుకుంటారని జగన్ ఏదైతే విశ్వాసం ఉంచారో అది నేడు కనిపిస్తోంది. ఏ ధీమాతో అయితే రిక్వెస్ట్ చేశారో నేను మంచి చేశానని భావిస్తే ఆశీస్సులు ఇవ్వండి. అది నిజమని తేలింది.ప్రజలు ఎంతగా జగన్ పై నమ్మకం ఉంచారో కనిపిస్తోందని వివరించారు. రానున్న రోజులలో మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు అనే వ్యక్తిని ప్రజలు రిజెక్ట్ చేశారు.మామ ఎన్టీఆర్ నుంచి కబ్జాచేసిన తెలుగుదేశం పార్టీని,చంద్రబాబును రెండింటిని చెత్తబుట్టలో వేసినా సిగ్గురాలేదా అనే ప్రశ్న జనం వేస్తున్నారు.అది జనం అడుగుతారని తెలిసీ కూడా తన చివరిప్రయత్నంగా ఇప్పుడు తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారు.ఏపి ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు విభజన తర్వాత రాష్ట్రానికి తాను ఏవైతే ద్రోహాలు చేశాడో, ఏఏ పాపాలు చేశాడో, రాష్ట్రాన్ని ఎలా ముంచాడో ప్రజలకు తెలుసు.తాను,తన వారసులు కొన్ని తరాలు తిన్న తరగని విధంగా చంద్రబాబు దోచుకున్నాడు. ఇవన్నీ జగన్ కి ఆపాదించాలని ఈరోజు చూస్తున్నాడు. ప్రజలు చంద్రబాబు ద్రోహాలు గుర్తించి రిజెక్ట్ చేశారని తెలిసినా సరే తన ఊకదంపుడు మూసలో వెళ్తున్నాడు. తన లక్షణాలను జగన్ కి ఆపాదించాలని చూస్తున్నాడు. అవి ప్రజలు ఏమాత్రం నమ్మడం లేదని ఆయన సభలకు హాజరవుతున్న ప్రజల సంఖ్య తెలియచేస్తోంది. అదే సమయంలో జగన్ కదిలితే జనం ఎలా ప్రవాహంలా కదిలివస్తున్నారో కూడా చూడవచ్చు. అక్కడే తేడా తెలుస్తోంది. సీఎం కార్యాలయంకు వచ్చిన కంటైనర్ పై తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ప్రచారం కోసం ఆర్టీసి నుంచి అధికారికంగా తీసుకున్న వాహనం అది. ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి ఈసి నుంచి ప్యాంట్రీ కార్ కోసం అనుమతి పత్రం ఇచ్చింది. చంద్రబాబు కూడా ముఖ్యమంత్రిగా ఉన్నారు. సీఎం వాహనాలకు సంబంధించి అనుమతులు తీసుకుంటారని తెలిసీ కూడా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ఈ అంశంపై లోకేష్ ట్వీట్ చేయడం పై మాట్లాడుతూ తండ్రి కొడుకులు ఇద్దరూ దుర్వినియోగం చేసినట్లు ట్విట్టర్ ప్లాట్ ఫామ్ ను ఎవరూ దుర్వినియోగం చేసి ఉండరని సజ్జల విమర్శించారు. ఎద్దు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్లుగా వారి వైఖరి ఉందన్నారు. శ్రీకాళహస్తిలో మా పార్టీ అధికారికంగా తీసుకున్న గౌడౌన్ లో టాక్స్ లు కట్టి తెచ్చిన సరుకు పెట్టుకున్నా కూడా నానా యాగి చేసారు. చివరకు మా పార్టీ ఆఫీసుకు కూడా వస్తారేమో అన్నట్లుగా ఉంది. అప్పుడు మేం కూడా టిడిపి కార్యాలయంకు వెళ్లాలేమో అని వ్యాఖ్యానించారు. ఆర్టీసిలో ప్యాంట్రీ కార్ అధికారికంగా తీసుకున్న, బిల్లులు చెల్లించి ప్రచార సామాగ్రి తెచ్చినా దానిపై తప్పుడు ఫిర్యాదులు ఇచ్చి దుష్ప్రచారం చేస్తున్నారు. వారికి మీడియా ఉంది కదా అని ఇలా చేస్తున్నారని విమర్శించారు. ఇది దివాళాకోరుతనం అన్నారు. ఎన్నికలలో వారి అజండా ఏంటో ప్రజలకు చెప్పకుండా వారికి చెప్పడానికి ఏమీ లేకపోవడంతో ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఏం చెప్పాలన్నాకూడా లేదు. వాళ్లు వెళ్తే జనం ఛీ కొడుతున్నారు. ఇప్పుడు చంద్రబాబు ఏం చెప్పినా కూడా ప్రజలు నమ్మేస్థితి లేదన్నారు. ఇలా రోజూ ఒకటి సృష్టించడం..తప్పుడు ఫిర్యాదులు చేయడం. వాళ్ళకు దింపుడు కల్లం ఆశ కూడా పోయినట్లు ఉంది.పోతూ పోతూ ఇంత బురద చల్లడం అది మేం కడుక్కోవాలని చూడటం చేస్తున్నారు. మీడియాలో జగన్ కి, మా పార్టీకి స్పేస్ దొరకకుండా చేయాలని ఇదంతా చేస్తున్నట్లుగా ఉందన్నారు. దయచేసి ప్రజలు వీరి ఆగడాలను గమనించాలని కోరారు. బిజెపి అడిగితేనే మేం పొత్తుకున్నామని చంద్రబాబు చెబుతున్నారంటూ అనే అంశంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పొత్తుకోసం చంద్రబాబు వెంపర్లాడిన విషయం లోకానికంతటికి తెలుసున్నారు. బహుశా అమిత్ షాకు,నరేంద్రమోదిలకు తెలుగురాదని చంద్రబాబు ఇలా మాట్లాడుతున్నారని అనిపిస్తుందన్నారు. ఇక్కడ బిజెపి స్టేట్ లీడర్ షిప్ లో ఉండేది మన ఏజంట్లే కదా వాళ్ళు ఎటూ స్పందించరని చంద్రబాబు ఇలా మాట్లాడుతున్నాడని అనిపిస్తుందన్నారు. కేసులు నుంచి బయటపడాలని బిజెపితో పొత్తుకు ప్రయత్నించడం,పొత్తుకు రాయబారిగా పవన్ కల్యాణ్ వ్యవహరించడం ప్రజలకు తెలుసన్నారు. తాను ఏదంటే అది మీడియాలో వస్తుంది కాబట్టి పదే పదే చంద్రబాబు అలా మాట్లాడుతున్నారన్నారు.

నరసాపురం ఒక్కటి కూడా రఘురామరాజుకు ఇచ్చి ఉంటే బిజెపికి ఇచ్చిన ఎంపీ స్దానాలన్నీ చంద్రబాబే డిసైడ్ చేసినవే వచ్చినట్లు ఉండేది. అది ఎందుకో ఇవ్వలేదు. అలా జరిగిఉంటే ఎన్నికలలో రిజల్ట్స్ తేలిసేది. మిగిలినవాటిలో కూడా చూస్తే బిజెపిలో ఉన్న టిడిపి ఏజంట్లతో నింపించారని మీడియాలో వస్తున్న కథనాలు చూస్తే అర్ధమయిపోతుందన్నారు. మూడు కోట్లు ఇస్తే స్దానం మారుస్తామని ఆడియో కూడా బయటకు వచ్చిందన్నారు.

సీరియస్ గా ప్రజలకు సేవచేయాలనుకుంటే ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. నాయకుడు ఎలాంటి వాడు అనేది ప్రజలకు మనం అర్ధం కావాలి.పార్టీ ఎలాంటిది అనేది కూడా తెలియాలి. సింగిల్ పార్టీగా ప్రజలముందుకు వెళ్లినప్పుడే బాగుంటుంది. కలగూరగంపలాగా ఎన్నికలకు వెళ్లి అతుకులు వేసుకుని ముందుకు వస్తే అది అష్టావక్రలాగా ఉంటుందన్నారు. ఇటు చూస్తే ప్రస్తుతం జగన్ తాము ప్రజలకు ఏమి చేశారో చెప్పారు. నాయకులు కూడా కిందకు వెళ్లి చెప్పారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబు



కదిరి, 'సూర్య' బ్యూరో ప్రతినిధి : కదిరి పట్టణలోని ఎస్ ఆర్ ఎస్ ఎన్ కళాశాల మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది. చిత్తశుద్ధితో ముస్లిం సోదరులు దీక్షలు చేస్తారు. ప్రజలు గెలిచి రాష్ట్రం నిలిచేందుకు మీ అందరి సహకారం కోరుతున్నా. రాష్ట్ర భవిష్యత్తును దృాఎష్టిలో పెట్టుకుని ఎన్డీయేలో టీడీపీ, జనసేన చేరాయి. ముస్లింల అభివృాఎద్ధికి కృాఎషి చేసింది..చేసేది టీడీపీయే. 1995-2004 వరకు ముస్లింలకు అనేక పథకాలను ప్రవేశపెట్టాం. హజ్ హౌస్ ల. నిర్మాణం, హజ్ యాత్రకు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు ఉర్దూను రెండో భాషగా ప్రకటించాం. 2014లో అధికారంలోకి వచ్చాక కడప, విజయవాడలో హజ్ హౌస్ ల నిర్మాణాన్ని చేపట్టాం. 90 శాతం మనం పూర్తి చేస్తే 10 శాతం జగన్ ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసింది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని నెలకొల్పాం. మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతన విధానాన్ని తీసుకొచ్చాం. పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించాం. భవిష్యత్తులోనూ ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని ఐదేళ్లలో జగన్ కోలుకోలేని దెబ్బ తీశారు. రాష్ట్రాన్ని కాపాడేందుకే టీడీపీ, జనసేన బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. అందరి కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా..ఆశీర్వదించండని చంద్రబాబు కోరారు.

## మానవాళి కోసం కరుణామయుని
# మహాత్యాగమే గుడ్ ఫ్రైడే



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జీసస్ జీవితమే మానవాళికి గొప్ప సందేశం అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏసు ప్రభువును శిలువ వేసిన గుడ్ ఫ్రై డే రోజు, ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవన్నీ తన జీవితం, బోధనలు ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలని ముఖ్యమంత్రి అన్నారు.

# తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించవద్దు

● నీటి ఎద్దడి గల ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించండి ● అన్ని సిపిడబ్ల్యుఎస్ పథకాలను పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోండి ● సురక్షిత తాగునీటిని అందించేందుకు ప్రతిరోజు నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించాలి ● తాగునీటి సరఫరా పరిస్థితులను గ్రామ స్థాయి వరకూ ప్రతి రోజు పర్యవేక్షించండి ● తాగునీటి సరఫరాపై సిద్ధం చేసిన యాప్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురండి ● నీటి వృధాను అరికట్టి తాగునీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంపొందిచాలి ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జల వనరులు, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, మున్సిపల్ తాగునీటి సరఫరా విభాగాల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి ఆదేశించారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితులపై గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన జల వనరులు, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృాఎద్ధి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, పట్టణ మంచినీటి సరఫరా విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ నీటి ఎద్దడి అధికంగా గల ప్రాంతాలు,ఆవాసాలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని అందించాలని ఆదేశించారు.ఇటీవల బెంగుళూరు వంటి మహానగరాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో తాగునీటి కోసం సరఫరా చేసే నీటిని ఇతర అవసరాలకు అనగా వాహనాలు, ఫ్లోర్లు శుభ్రం చేయడం గార్డెన్లకు వాడడం వంటి అవసరాలకు ఉపయోగించ కూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుళాయిల ద్వారా నీటిని వృాఎధాగా పోనీయకుండా చేయడం పైన, తాగునీటిని పొదుపుగా వినియోగించు కోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృాఎత అవగాహన కలిగించేందుకు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని సిపిడబ్లుఎస్ స్కీమ్ లన్నీ సమగ్రంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆర్డబ్లుఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే ప్రక్రియలో భాగంగా ప్రతిరోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. తాగునీటి సరఫరా పరిస్థితులను గ్రామ స్థాయి వరకూ సంబంధిత శాఖల అధికారులు ప్రతిరోజు మానిటర్ చేయాలని ఆదేశించారు. తాగునీటి ఎద్దడి గల ఆవాసాలకు ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేసే విధానాన్ని మానిటర్ చేసేందుకు రూపొందించిన యాప్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరులు,పంచాయితీరాజ్ , గ్రామీణాభివృాఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ ఇటీవల వివిధ జిల్లాల కలక్టర్లు, జలవనరులు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యుఎస్,మున్సిపల్ వాటర్ వర్క్సు విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో తాగునీటి పరిస్థితులపై సమీక్షించామని తెలిపారు. 26 జిల్లాలకు గాను 9 జిల్లాల్లో తాగునీటికి పెద్దగా ఇబ్బంది లేదని కలక్టర్లు నివేదించారని చెప్పారు.మిగతా 17 జిల్లాల్లో తాగునీటి ఇబ్బందులను అధిక మించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను నీటితో నింపేందుకు అవసరమైన నీటిని కాలువల ద్వారా విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.అనంతరం జిల్లాల వారీగా తాగునీటి చెరువులు వాటికి ఆధారమైన రిజర్వాయర్లు,కాలువల గురించి వివరించారు. ఇప్పటి వరకూ జిల్లా కలక్టర్ల నుండి కరువు మండలాల్లో 388,ఇతర మండలాల్లో 492 మొత్తం 885 ఆవాసాలకు ట్యాంకులు ద్వారా నీటని సరఫరా చేయాలని ప్రతిపాదనలు రాగా ఈనెలలో 109 ఆవాసాలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు.ట్యాంకులు ద్వారా నీట సరఫరాపై ప్రత్యేకంగా ఎస్ఓపి(స్టాండర్డ్ ఆఫరేటింగ్ ప్రొసీజర్)ని రూపొందించామని అంతేగాక ప్రత్యేక యాప్ ను కూడా సిద్దం చేసి పరీక్షించామని సమగ్రమంగా పనిచేస్తోందని శుక్రవారం ఈయాప్ ను అందుబాటులోకి తేనున్నట్టు వివరించారు.గ్రామ స్థాయిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంబంధిత ఇంజనీర్ ఆమోదంతో ట్యాంకరు ద్వారా నీటి సరఫరా డిమాండ్ ను యాప్ లో అప్ లోడ్ చేసి జిల్లా కలక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే ఆమోదం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నీటిని సరఫరా చేసే ట్యాంకరు ధర,సోర్సు,రోజుకు ఎన్ని ట్రిప్పులు వేయాలనే అంశాలకు సంబంధించిన ఉత్తర్వులను జిల్లాకలక్టర్ జారీ చేస్తారని చెప్పారు. సిడిఎంఏ కేశ్ బాలాజీ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలకు గాను 29 యుఎల్బిల్లో రోజుకు రెండు సార్లు, 52 యుఎల్బిల్లో రోజుకు ఒక సారి, 35 యుఎల్బిల్లో రెండు రోజులకు ఒకసారి, 7 యుఎల్బిల్లో 3 రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నట్టు వివరించారు. నీటి ఎద్దడి గల శివారు ప్రాంతాలు,కాలనీలకు ట్యాంకరులు ద్వారా నీటిని అందించడం జరుగుతోందని తెలిపారు. 60 యుఎల్బిలకు ఈ వేసవిలో ఎలాంటి మంచినీటి ఇబ్బంది లేదని వివరించారు. కాగా 2 యుఎల్బిలకు ఏప్రిల్ 15 వరకూ,16 యుఎల్బిలకు ఏప్రిల్ 30 వరకూ, 25 యుఎల్బిలకు మే 31 వరకూ,20 యుఎల్బిలకు జూన్ 30 వరకూ తాగునీటికి ఇబ్బంది లేదని సిడిఎంఏ బాలాజీ రావు సిఎస్ కు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ధికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఆర్ధికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, జల వనరుల శాఖ ఇఎన్సి నారాయణ రెడ్డి, భూగర్భ జల వనరుల శాఖ డైరెక్టర్ జాన్ సత్యరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలవపూడి శివకు బ్రహ్మరథం



పశ్చిమగోదావరి: పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) కు ప్రజలు భ్రమరతం పడుతున్నారు. గతంలో రెండు సార్లు శాసనసభ్యునిగా పనిచేసిన కలవపూడి శివ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ టికెట్ ను నిరాకరించడంతో కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజల్లోకి వెళ్తున్నారు. గురువారం ఉండి మండలం కలిగుట్ల గ్రామంలో కలవపూడి శివ ఆటో ట్రాలీపై నిలబడి అభివాదం తెలుపగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు బ్రహ్మరథం పలికారు. అన్ని వర్గాల ప్రజలు శివకు మేమున్నామంటూ జనమే మీ బలం అంటూ రాబోయే ఎన్నికల్లో కలవపూడి శివను భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. అంతకుముందు రోజు ఆకివీడు నగర పంచాయతీకి చెందిన తెలగపాముల వారు స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి శివరామరాజు అంటే నడుస్తామంటూ. సుమారు 100 మంది సోమవారం భీమవరంలోని శివ కార్యాలయం వద్దకు చేరుకుని. కలవపూడి శివకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా శివకు మద్దతు తెలిపి ఆయన గెలువు కోసం కృాఎషి చేస్తామని తెలిపారు. అనంతరం జై శివన్న, రావాల శివ కావాలి శివ, శివ నాయకత్వం వర్ధిల్లాలి అంటూపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలవపూడి శివ వారితో కలిసి భోజనం చేసి అందరికీ కృాఎతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ డ్రగ్స్ కేసుతో మాకు
# సంబంధం లేదు

● విశాఖ పోర్టులో డ్రగ్స్ కంటైనర్ కలకలం ● మీదంటే మీది అనుకుంటున్న అధికార, విపక్షాలు ● పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడి పేర్లు ప్రస్తావిస్తున్న వైసీపీ ● అనవసర ఆరోపణలు చేయొద్దన్న పురందేశ్వరి




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల విశాఖ పోర్టుకు బ్రెజిల్ నుంచి వచ్చిన ఓ కంటైనర్ లో 25 వేల కిలోల డ్రగ్స్ ఉండడం కలకలం రేపింది. అయితే, ఇది వైసీపీ నేతలకు చెందిన డ్రగ్స్ డీల్ అని టీడీపీ ఆరోపిస్తుండగా... బీజేపీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి కొడుకు, వియ్యంకుడి ప్రస్తావన తీసుకువస్తూ వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై పురందేశ్వరి స్పందించారు. విశాఖ డ్రగ్స్ కేసుతో తన కుటుంబానికి సంబంధంలేదని ఆమె స్పష్టం చేశారు. తమ కుటుంబంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పురందేశ్వరి ఇవాళ రాజమండ్రి లోక్ సభ నియోజకవర్గ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఏపీ బీజేపీ వ్యవహారాల సహ ఇన్చార్జి సిద్ధార్థ్ నాథ్ సింగ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పైవిధంగా స్పందించారు. ఇక, రాష్ట్రంలో కూటమి గెలువు చారిత్రక అవసరం అని నొక్కి చెప్పారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా విధ్వంసక, అరాచక పాలన చూస్తున్నామని, ఆఖరికి రాష్ట్ర సచివాలయాన్ని కూడా తనఖా పెట్టిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పురందేశ్వరి పిలుపునిచ్చారు.

# దొంగల పాలనను అంతం చేయాలి

● దొంగలే దొంగ..దొంగ..అని అరుస్తున్నారు ● దొంగ పాలకులను రానున్న ఎన్నికల్లో ఓడించాలి ● నూజివీడు పర్యటనలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

నూజివీడు బ్యూరో ప్రతినిధి : వైసీపీ పాలనలో దొంగలే దొంగ...దొంగ..అని అరుస్తున్నారని, అమాయకులను, ప్రతిపక్ష నేతలను కక్షపూరితంగా దొంగలుగా చిత్రీకరించేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. నూజివీడు నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటనలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు, పార్టీ అభిమానులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, ఇసుకమాఫియా, భూకబ్జాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారు తమను ప్రశ్నించే వారిని దొంగలుగా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైసీపీ అక్రమార్జనను నిలదీస్తున్నారనే కక్షతో ఆధారాలు లేని తప్పుడు కేసులో ఇరికించి రూ.3వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించి నేడు రూ.27కోట్లు అని చెబుతున్నారని, కానీ నేటికీ చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకున్నారని నిరూపించలేదన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని గంజాయి మత్తులో ముంచుతున్నారు. మహిళలకు కూడా వైసీపీ నాయకులు గంజాయిని అలవాటు చేసి ఆ మత్తులో వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. చిత్తూరుజిల్లా, పూతలపట్టు నియోజకవర్గంలో హంసవేణి అనే మహిళ నీళ్లు కావాలని అడిగినందుకు ఆమె రెండుకళ్లను వైసీపీ కిరాతకులు పీకేశారు. నేడు హంసవేణి కుటుంబాన్ని పోషించేవారు లేక వాళ్లు అనాధలయ్యారని, రాష్ట్ర యువతకు ఉద్యోగావకాశాలు లేక చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ప్రోత్సహించారని, వైసీపీ పాలనలో ఏపీకి ఒక్క పెట్టుబడి లేదా కంపెనీ రాలేదన్నారు. టీడీపీ పాలనలో వచ్చిన కంపెనీలన్నీ ఏపీని వదిలి ప్రక్కనున్న రాష్ట్రాలకు పారిపోయాయని, దీనివల్ల యువతకు ఉద్యోగావకాశాలు పోయాయన్నారు. చంద్రబాబు



నిర్మించిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని, మూడు రాజధానులు పెడతామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క రాజధాని కూడా ఏపీకి లేకుండా చేసి అవమానపరుస్తున్నారన్నారు. అమరావతికి భూములిచ్చిన రైతులపై వైసీపీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. మహిళలు అని కూడా చూడకుండా అమరావతి రైతులను పోలీసులతో కొట్టించారు. అయినా వాళ్లు ఎక్కడా వెనక్కి తగ్గకుండా 1,600రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారన్నారు.

## అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దును
# తిరస్కరించలేమన్న హైకోర్టు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి :వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో దస్తగిరి పిటిషన్ వేశారు. ఈ కేసులో దస్తగిరి అప్రూవర్ గా మారిన సంగతి తెలిసిందే. దస్తగిరి పిటిషన్ పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. వాదనల సందర్భంగా అవినాశ్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... అప్రూవర్ గా మారిన దస్తగిరికి బెయిల్ రద్దు చేయాలని కోరే అధికారం లేదని చెప్పారు. ఈ సందర్భంగా హైకోర్టు స్పందిస్తూ... ఇటీవలే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటిషన్ ను డివిజన్ బెంచ్ అనుమతించిందని తెలిపింది. పిటిషన్ వేసే హక్కు అప్రూవర్ కు ఉంటుందని చెప్పింది. దస్తగిరి పిటిషన్ ను తిరస్కరించలేమని స్పష్టం చేసింది. తరుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. మరోవైపు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ పిటిషన్లపై విచారణను ఏప్రిల్ 3కు హైకోర్టు వాయిదా వేసింది.


# 30 నుంచి పవన్ కల్యాణ్ 'వారాహి విజయభేరి'

● చేబ్రోలులో తొలి బహిరంగ సభ ● పవన్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారు ● మూడు విడతల్లో ఎన్నికల ప్రచారం ● పవన్ ప్రచారానికి 'వారాహి విజయభేరి'గా నామకరణం

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి :జనసేనాని పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 30 నుంచి ఆయన ఎన్నికల ప్రచార బరిలోకి దిగనున్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి 'వారాహి విజయభేరి' అని నామకరణం చేశారు. తాను అసెంబ్లీకి పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచే పవన్ తన వారాహి విజయభేరి ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టనున్నారు. తొలి సభ ఈ నెల 30న చేబ్రోలు రామాలయం సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానుంది.

కాగా, పవన్ ప్రచార కార్యక్రమాల్లో భద్రతా వ్యవహారాల సమన్వయకర్తలుగా అందె నరేన్, మిథిల్ జైన్ లను నియమించారు. వీరి నియామకానికి పవన్ ఆమోద ముద్ర వేశారు. జనసేన ఈ ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో, మూడు విడతల్లో పవన్ ఎన్నికల ప్రచారం కొనసాగనుంది. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు, సీఎం జగన్ ఎన్నికల ప్రచార బరిలో కత్తులు దూస్తుండగా, ఇక పవన్, నారా లోకేశ్ ఎంట్రీ ఇవ్వడమే మిగిలుంది. చంద్రబాబు ప్రజాగళం యాత్ర పేరిట ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుండగా, సీఎం జగన్ మేమంతా సిద్ధం పేరిట సభలకు హాజరవుతున్నారు.





## ప్రజలందరి రక్షణ కోసం

# జీవితం త్యాగం

### ఏసుక్రీస్తుకు శిలువ వేసిన రోజే గుడ్ ఫ్రైడే

**: క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన పండుగలు మూడు. లోకరక్షకుడు పుట్టిన రోజు క్రిస్మస్, శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే, సమాధి నుంచి తిరిగి పునరుత్థానుడిగా వచ్చిన రోజు ఈస్టర్. యేసు క్రీస్తు వారిని శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. క్రైస్తవులు ఆరోజు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. చర్చికి వెళ్ళి ప్రార్థనలు చేస్తారు. తాము చేసిన పాపాల నుంచి రక్షించమని వేడుకుంటారు. . దైవ కుమారుడైన యేసుక్రీస్తు సాధారణ మనిషిగా భూమి మీదకు వచ్చి మనుషులు పడే కష్టాలన్నీ అనుభవించాడు. బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే అనేది ఒక విచారకరమైన రోజు కానీ మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన రోజు. పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం తనని తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజు. అందుకే ఆ రోజునే మంచి రోజుగా భావిస్తారు. గుడ్ ఫ్రైడే గా పిలుస్తారు. యేసుక్రీస్తు వారు శిలువ మీద ఏడు మాటలు పలికారు. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులు ప్రతి ఒక్కరూ ఆ ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటారు. తమని పాపాల నుంచి రక్షించడం కోసం యేసు క్రీస్తు అనుభవించిన బాధను తలుచుకుంటారు. ఆ ఏడు మాటలు మా సూర్య పాఠకులకోసం**

**యేసు సిలువలో పలికిన – మొదటి మాట**

"యేసు "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని" చెప్పెను". లూకా 23:34

అనుదిన మన ప్రార్ధనలో అనేక సంగతులు ఉంటూనే ఉంటాయి. చేసే పనిలో ఒత్తిడి పెరిగిపోయినప్పుడు ప్రార్ధన, ప్రార్ధన భారాలు రెండు తగ్గిపోతాయి. అనుకోకుండా ఏదైనా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తే ప్రార్ధనలో ఎక్కువ భాగం మనకోసమే...చివర్లో కాస్త కుటుంబంకోసం లేదా అత్యవసరం ఉన్న సన్నిహితుల కోసం.

సిలువలో యేసు క్రీస్తు జీవితం దాదాపుగా ముగిసినప్పుడు, బాధ తీవ్రంగా ఉన్నా, సిలువను వీక్షిస్తున్న తల్లికోసం లేదా శిష్యులకోసం ప్రార్ధన చేయలేదు. అంతేకాదు సిలువలో ఆయన మరణంద్వారా భవిష్యత్తు ప్రణాళికలో నిర్మించబడే సంఘంకోసం ప్రార్ధన చేయలేదు. ఆ వేదనకు బదులుగా, శత్రువుల కొరకు ప్రార్ధించాడు. ఆయన హింసకు కారణమైన వాళ్ళు కఠినంగా శిక్షించాలని కాదు గాని వారిని క్షమించమని తండ్రిని వేడుకుంటున్నాడు.

శత్రువుల కొరకు ప్రార్ధించే క్రీస్తు ప్రేమలోని గొప్పతనం గూర్చి మనం నేర్చుకోవలసిన వారమై యున్నాము. ఈ ప్రేమ ఎటువంటి శత్రువులనైనా మిత్రులుగా మార్చేయగలదు. దోషులు ఉండవలసిన స్థానంలో వారికి బదులుగా ఏ తప్పు చేయని వ్యక్తి ఆ స్థానంలో శిక్ష పొందడం... ఇదే ఆ సిలువ గొప్పతనం.

యేసు క్రీస్తు షరతులు లేని ప్రేమను నేర్పించాడు. ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏడు మారులమట్టుకైనా క్షమించాలి. ఎటువంటి పాపాత్ములనైనా, చివరికి ఆయనను సిలువేసిన వారినైనా క్షమించగల ప్రేమా స్వరూపి. అసమానమైన ప్రేమ ఆ కలువరి ప్రేమ. అట్టి క్షమాపణ జీవితమే మనకు క్షమాపణ, విడుదల. మనంకూడా ఈ క్షమాపణ ప్రార్ధనను చేయ ప్రయత్నిద్దామా?

**యేసు సిలువలో పలికిన – రెండవ మాట**

"నేడు నీవు నాతోకూడ పర దైసులో ఉందువు" . లూకా 23:43

మన జీవితాల్లో ఏదైనా మంచి జరిగినప్పుడు నిజంగా దేవుడున్నాడని, వ్యతిరేక పరిస్థితి ఎదురైతే అసలు దేవుడున్నాడా? అని ప్రశ్నవేసే వారు మనలోనే ఉన్నారు. నిజముగా దేవుడుంటే నాకెందుకు ఈ కష్టాలు వస్తాయని ఒకరంటే అర్హతలేని నా జీవితానికి నీ దయ ప్రసాదించు దేవా అని ప్రాధేయపడే వారు మరొకరు.

సర్వశక్తిగల సర్వాంతర్యామియైన దేవుడు తన శక్తిని బట్టి ఏ పనైనా సుళువుగా చేయగలడను మాట నమ్మని వారెవరు లేరు. అయితే, మనం అనుకున్నట్టు ఏ పనైనా జరగకపోయేసరికి... ప్రశ్నలు అనేకం. నేను ప్రార్ధించాను కదా, నా ప్రార్ధనకు జవాబు ఎందుకు రాలేదు? నా ప్రార్ధన దేవుడు విన్నాడా? వినలేదా? అసలు దేవుడున్నాడా...? ఇటువంటి ప్రశ్నలు ఎన్నో.

నేనంటాను, నా ప్రార్ధన దేవుడు విని కూడా ఎందుకు నాకు ఇలా జరిగింది అని ఆలోచించే వారి కంటే, నా ప్రార్ధన దేవుడు వినేలా లేదు అని తనను తాను పరిశీలించుకునే వారు – మరియు – నా ప్రార్ధన దేవుడు వినికూడా నాకు సహాయం చేయలేకపోయాడంటే నాలో ఏదైనా అయిష్టత ఉందేమో అని సరిచేసుకునే వారంటేనే దేవునికి ఇష్టం.

ఈ రెండు స్వభావాలు కలిగిన ఇద్దరు దొంగలు యేసు సిలువకు ఇరువైపులా ఉన్నారుబీ వారు కూడా యేసుతో సిలువ వేయబడ్డారు. శ్రమ కలిగినప్పుడు ఒకడు దూషించాడు కాని మరొకడు తన జీవితంలో తాను పొందబోయే శ్రమ తనకు తగదని, చేసిన పాపాలకు తగిన శిక్ష పొందుతున్నానని ఒప్పుకున్నాడు. అంతేకాదు, యేసు క్రీస్తు ప్రభువని నమ్మి "నీ రాజ్యంలో జ్ఞాపకము చేసుకోమని" వేడుకున్నాడు.

మరణపు అంచుల్లో ఆ వ్యక్తికి కలిగిన పశ్చాత్తాపం ఆక్షణమే అతని జీవితాన్ని మార్చేసింది. యేసు క్రీస్తు ఆ వ్యక్తి మాటలను విన్నాడు... ప్రశ్నలు అడుగలేదు, తీర్పు చెప్పలేదు, కారణాలు అసలే అడగలేదు. మారు మాట్లాడకుండా "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు" అని అన్నాడు. సిలువలో గొప్పతనం ఇదే. మనం ఎటువంటి జీవితం జీవించినా, ఎటువంటి పరిస్థితిలో మనమున్నా...సిలువ దగ్గరే క్షమాపణ దొరుకుతుంది. ఇదే యేసు క్రీస్తు క్రమాపణతో కూడిన ప్రేమలో మనం పొందే రక్షణ.

**యేసు సిలువలో పలికిన – మూడవ మాట**

యిదిగో నీ కుమారుడు...యిదిగో నీ తల్లి – యోహాను సువార్త 19:26,27

ముగ్గురు వ్యక్తులు.. మూడు వ్యక్తీకరణలు

1. కుమారుని పోగొట్టుకుంటున్న (మరియ) తల్లి బాధ:


ప్రథమఫలమైన యేసు క్రీస్తును పరిశుద్ధాత్మద్వారా పొందినప్పుడు ఆమె జీవితం ధన్యమయింది. ఆయన్ని రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా చూడాలనుకుంది. ఈ లోకంలో ఏ తల్లైనా తన కుమారుని యెడల ఎన్నో ఆశలు కలిగి ఉంటుంది. కాని సిలువలో తన కుమారుణ్ణి చూడవలసి వచ్చేసరికి ఆమె హృదయం పగిలిపోయింది. ప్రసవ వేదన కంటే భయంకరమైన సిలువ శ్రమ చూస్తూ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కన్నీరు మున్నీరై విలపించింది. కడవరకు కుమారుని కనిపెట్టుకొని ఉంది.

2. తల్లి పట్ల కుమారుని బాధ్యత:

కుటుంబం యొక్క ప్రాధాన్యత, కుటుంబం పట్ల మన బాధ్యత ఎలా నిర్వర్తించాలో యేసుక్రీస్తు మాటలను బట్టి నేర్చుకోవచ్చు. అంతేకాదు, నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుమను ఆజ్ఞ యెడల ఆయన విధేయత చూసి నేర్చుకోగలం. తలిదండ్రులను గౌరవించి వారి ప్రతి సమస్యలో ఇబ్బందిలో మనవంతు బాధ్యత కలిగియుండడం క్రీస్తును పోలి నడుచుకునే క్రైస్తవ జీవితం.

3. తనకు అప్పజెప్పిన పనిని నెరవేర్చిన శిష్యుడు:

మనమాయనకు అందుబాటులో ఉండాలని దేవుడు పని అప్పజెప్పాడు గాని, దేవునికి అందుబాటులో ఉన్నవారికే పని అప్పజెప్పుతాడని గ్రహించాలి. ఈ అనుభవం కేవలం క్రీస్తును సంపూర్ణంగా అర్ధం చేసుకున్నవారికే సాధ్యం. యోహాను క్రీస్తును సంపూర్ణంగా అర్ధం చేసుకున్నాడు కాబట్టే సిలువకు దగ్గరగా, ఆయనకు అందుబాటులో ఉన్నాడు. ఇదిగో నీ తల్లి అని చెప్పగానే తన యింట చేర్చుకొన్నాడు. క్రీస్తుకు ఎంత సన్నిహితంగా మనం జీవిస్తే, అంత దేవుని చిత్తాన్ని తెలుసుకోగలుగుతాము. అప్పుడే మన జీవితం ధన్యమవుతుంది, క్రీస్తుతో మన అనుబంధం పరిపూరణ్ణం అవుతుంది. ఈ అనుభవం గుండా ప్రయాణించే మనకు దేవుడు పని అప్పజెప్పుతాడు. అప్పజెప్పిన పనిని నెరవేర్చినప్పుడు దేవుడు మనలను అశీర్వదించి అభివృద్ధిపరుస్తాడు.



**యేసు సిలువలో పలికిన – నాలుగవ మాట**

"నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివి". మార్కు 15:34

తండ్రి! ఆస్తిలో నాకు రావలసిన భాగము నాకిస్తే నీకు దూరంగా, స్వేచ్ఛగా బ్రతుకుతానని చిన్న కుమారుడంటేబీ తండ్రి వానికి ఆస్తి పంచిపెట్టాడు. ఆస్తి సమకూర్చుకున్న కుమారుడు దూర దేశం వెళ్లాడుబీ దుర్వ్యాపారంలో ఆస్తి కరిగిపోయింది, అంతస్తు దిగిపోయింది, వీధులపాలయ్యాడు, చివరకు పందులు తినే పొట్టు తినవలసి వచ్చింది. కాని ఇంటి దగ్గర తండ్రి ప్రతి రోజు గుమ్మము దగ్గర నిలబడి ఏదో ఒకరోజు నా కుమారుడు ఇంటికి తిరిగొస్తాడని ఆశతో ఎదురుచూస్తున్నాడు. ఆ రోజు రానే వచ్చింది. పశ్చాత్తాపంతో కుమారుడు ఇంటికి దూరంగా ఉన్నప్పుడే తండ్రి పరుగెత్తి కౌగలించుకొని, ముద్దుపెట్టుకొని తిరిగి తన ఇంట చేర్చుకున్నాడు. – ఇది యేసుక్రీస్తు చెప్పిన ఉపమానము

అయితే, తన స్వరూపంలో తన పోలికలో సృష్టించిన మానవుడు దూరంగా వెళ్ళిపోతే, ఏరోజైనా తిరిగొస్తాడని వేచి చూస్తున్నాడు మనలను సృష్టించిన మన పరమ తండ్రి. మనమింకా పాపులమై ఉన్నప్పుడు తన ఏకైన కుమారుని ఈ లోకానికి పంపించి ఆయన ద్వారా దగ్గరకు రమ్మని ప్రాధేయపడ్డాడు. ఏ పాపమైతే తండ్రి నుండి మనలను వేరు చేసిందో ఆ పాపమునుండి మనం వేరు చేయబడితేనే తండ్రికి మరలా దగ్గరవుతామనుకున్నాడు.

దేవుని అనాది కాల సంకల్పంబీ ఇప్పుడు క్రీస్తుతో మనలను దగ్గర చేసుకోవాలనుకుంటున్నాడు. తన కుమారుడు పొందబోయే ప్రతి గాయం మనలను స్వస్థపరచి విడుదల కలుగజేస్తుందని, తాను పొందబోయే ప్రతి నింద, బాధ, శ్రమ సర్వమానవాళిని నరకము నుండి తప్పించగలదని తండ్రి నిశ్చయించి నిన్ను నన్ను ప్రేమించి తన కుమారుని తృణీకరించి శాపగ్రస్తమైన శిక్షను విమోచన క్రయధనంగా తండ్రి కుమారుని చేయి విడిచేస్తేబీ మన పాప భారాన్ని మోస్తూ "నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని" యేసు ప్రాణము విడచి తండ్రికి మనలను దగ్గరగా చేర్చాడు.

ఇదే తండ్రి ప్రేమ!

క్రీస్తు పొందిన ప్రతి శ్రమ మనకొరకేనని, కుమారుని మనకనుగ్రహించిన తండ్రి ప్రేమను గ్రహించి. మన జీవితాలను మార్చుకొని ఆ క్రీస్తు సిలువలో సంపూర్ణ రక్షణానుభవం పొంది తండ్రి దగ్గరకు చేరుకుందామా!



**యేసు సిలువలో పలికిన – అయిదవ మాట**

"నేను దప్పిగొనుచున్నాను". యోహాను 19:28

మదర్ థెరిస్సా తన ఆశ్రమంలోని ప్రార్ధనా గదిలో గోడపై "దప్పిగొనుచున్నాను" అనే ఆంగ్ల భాషాలో పదాలు వ్రాసియుండేవట. పరిశుద్ధ గ్రంథంలో ఎన్నో మాటలుంటే మీరెందుకు కేవలం ఈ చిన్న పదమే వ్రాసారని ఆమెను అడిగితే ఆమె ఇచ్చిన జవాబు "ఆత్మలకొరకైన దాహం".

యేసు క్రీస్తు అనేక సందర్భాల్లో తాను దప్పిక కలిగియున్నాడని గమనించగలం. "నేను దప్పి గొంటిని, మీరు నాకు దాహమియ్యలేదను" సంగతి వివరిస్తూ మిక్కిలి అల్పులైన వారి దాహమును తీర్చితే నాకు తీర్చినట్టేనని ప్రభువు బోధించాడు. అనగా మన సమాజంలో బలహీనులైనటువంటి వారికి మనవంతు సహాయం చేయడం ధన్యకరం. మదర్ థెరిస్సా ఆలోచనలు కూడా ఇవే.

దాహమునకు కొన్ని నీళ్లు ఇవ్వమని సమరయ స్త్రీతో యేసు పలికిన మాటలు తన శారీరక దప్పికను గూర్చి కాదు గాని ఆత్మీయ దప్పిక అని గమనించగలం. యూదులు మాత్రమే కాదు సమరయులు కూడా రక్షించబడాలనే ఉద్దేశం ఆ స్త్రీ ద్వారా సమరయుల మధ్య సువార్త ద్వారాలు తెరువబడ్డాయి. ఎప్పుడైతే రాబోయే మెస్సయ్య యేసయ్యేనని కనుగొన్నదో తన జీవితాన్ని క్రీస్తుకు అంకితం చేసుకుంది. సమరయయంతట సువార్తను ప్రకటించింది. "నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడుబీ నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని" సమరయ స్త్రీతో చెప్పిన దేవుడు సిలువలో దప్పిగొనుచున్నాడు. ఆశ్చర్యంగా ఉంది కదా!

సిలువలో తన పని సంపూర్ణమైనప్పుడు "దప్పిగొనుచున్నాను" అను మాట, రక్షించబడిన మన ఆత్మలు తన దగ్గరకు రావాలనే ఆత్మీయ దప్పిక.

కలువరిలో క్రీస్తు పొందిన శ్రమ మనకొరకేనని గ్రహించి ఆ సిలువ యొద్దకు చేరి రక్షించబడిన అనుభవం కలిగియున్నమనం ఆ శ్రమను అనేకులకు వివరించే ప్రయత్నంతో సిలువలో క్రీస్తు దాహమును తీర్చినవారమవుతాము.

**యేసు సిలువలో పలికిన – ఆరవ మాట**

"సమాప్తమైనది". యోహాను 19:28

"సమాప్తమైనది" అను మాట గ్రీకు భాషలో అర్ధం "పూర్తిగా చెల్లించెను".

యేసు క్రీస్తు సిలువలో ఈ మాటను పలికినప్పుడు, తండ్రి తనకిచ్చిన పనిని నెరవేర్చి సిలువలో సమాప్తము చేశాడు. "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమ పరచితిని". ఆయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనిబీ అనగా, మనం తండ్రికి చెల్లించవలసిన రుణాన్ని మనకు బదులుగా క్రీస్తు సిలువ శ్రమ ద్వారా పూర్తిగా చెల్లించాడు.

మెస్సయ్యను గూర్చిన ప్రవచనాల నెరవేర్పు సిలువ త్యాగంలో సంపూర్ణమై సమాప్తమైనది. నశించినదానిని వెదకి రక్షించాలనే తన మొదటి రాకడ ఉద్దేశం నెరవేర్చబడింది. తండ్రి తనకిచ్చిన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చి సిలువలో సమాప్తము చేశాడు. ఏ భేదమును లేక అందరునూ పాపము చేసి దేవుడు అనుగ్రహించే మహిమను మనం పొందలేనప్పుడు యేసు క్రీస్తు ద్వారా పాప బంధకాల్లో ఉన్నమనం విడిపించబడి నీతిమంతులుగా తీర్చబడాలనే ఉద్దేశం నెరవేర్చబడింది.

"నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదుబీ నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని." అను మాటను సంపూర్ణంగా నెరవేర్చాడు. ఎట్లనగా, తండ్రి మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, యేసు క్రీస్తు ద్వారా మనలను పరిశుద్ధపరచెనను కార్యము సిలువలో సమాప్తమైనది. సిలువలో శ్రమ, సిలువలో మరణంపై విజయం సమాప్తమైనది.

పరిపూర్ణమైనవాడు, అసంపూర్ణమైన మన కొరకు తన్ను తాను అర్పించుకొనుటకు సిద్ధపడ్డాడు. తద్వారా అసంపూర్ణులమైన మనం ఆయనలో పరిపూర్ణులం అవుతాము.ప్రస్తుతం నేను అసంపూర్ణుడను, క్రీస్తు సిలువ సంపూర్ణమవుతేనే, ఒకనాడు మహిమలో క్రీస్తుతో నేను పరిపూర్ణుడవుతాను. అప్పుడు యేసులాగే ఉంటాను. ఆమేన్!



**యేసు సిలువలో పలికిన – ఏడవ మాట**

తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను. లూకా 23:46

ఇంచుమించు ఉదయం 9 గంటలకు యేసు నేరస్తుడని తీర్పు ప్రకటించి సిలువవేయాలని సిద్ధమైంది వ్యతిరేకపు అధికారం. సమాజ బహిష్కరణ చేసి, పాళెము వెలుపట వధకు సిద్ధపరిచారు. శరీరమంతా గాయాలతో నిలువెల్లా నలుగ గొట్టి, మోమున ఉమ్మివేసి, పిడుగుద్దులు గుద్ది, దూషించి, అవమానించారు. యూదుల రాజువని తలకు ముళ్ళ కిరీటము పెట్టి అపహసించారు.

రక్తం ఏరులై పారింది. నడినెత్తి మొదలుకొని అరికాలు వరకు రక్తసిక్తమైన శరీరం, అడుగు ఆపితే అహంకారుల ఆగడాలు... చెళ్ళన చీల్చే కొరడా దెబ్బలు, బలహీనమై... భారమైన సిలువను మోయలేక మోస్తూ మోస్తూ, హాహాకారాల ఊరేగింపు... గొల్గొతా కొండకు చేరింది 6 గంటల సిలువ ప్రస్థానం.

సిలువను వీక్షిస్తున్న కళ్ళన్నీ నిప్పు కణికలై లేస్తుంటే, విస్తుపోయిన క్షణం సర్వజగతికి – దేవునికి మధ్య తెర చినిగింది. తులువల మధ్య వ్రేలాడిన ప్రేమ బావుటాకు మేకులు కొడితే... క్షమించింది, బాధ్యత గుర్తుచేసింది. విధేయతకు అర్ధం తెలియజేస్తూ రక్షణ ద్వారాలు తెరుచుకున్నాయి. నా శరీరం నీకొరకేనని, నా రక్తం మీ అందరి కొరకేనని ధారపోసి తన ఆత్మను తండ్రి చేతికి అప్పగించి చివరకు తన ప్రాణాన్ని మనకొరకు అర్పించాడు యేసు క్రీస్తు.

సముద్రమంత సిరాతో రాసినా వర్ణించలేని ఆ క్రీస్తు ప్రేమ మన ఊహలకే అందనిది ఈ సిలువ త్యాగం. మన పాప శాప దోషములు ఆయన్ని సిలువేస్తే మౌనంగా భరించగలిగింది ఆ అమర ప్రేమ.

సమూల మార్పే లక్ష్యంగా, చివరి బొట్టువరకు కార్చిన రుధిరం మన రక్షణకు ఆధారమైతేబీ విరిగి నలిగిన హృదయాలతో ఆయన్ను చేరుకోలేకపోతే ఆ సిలువ సమర్పణకు అర్ధమేముంది?

విలువలేని మన జీవితాలకు విలువైన తన జీవితం సిలువలో అర్పించాడు. వెలపెట్టిన ఆయన ప్రాణం మనకు ఉచితముగా రక్షణనిస్తేబీ రక్షించబడి, మన ఆత్మలను క్రీస్తుకు అప్పగించుకొనగలిగితేనే ఆ త్యాగానికి, సిలువకు అర్ధం.

ప్రభువా... నీ చేతికి నా ఆత్మను అప్పగించుకుంటున్నాను. ఆమేన్!

**సుదర్శన్ బెన్ హర్, సీనియర్ పాస్టర్, న్యూ హోప్ క్రిస్టియన్ ఫెలోషిప్, 9052308441**

## చరిత్ర సృష్టించిన రిషభ్ పంత్.. ఒకే ఒక్కడిగా..!




ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 100 మ్యాచ్లు మైలురాయి అందుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో జరుగుతున్న మ్యాచ్తో రిషభ్ పంత్ ఈ ఫీట్ సాధించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఈ ఘనతను అందుకున్న తొలి ప్లేయర్గా నిలిచాడు.

రిషభ్ పంత్ మినహా ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మరే ప్లేయర్ కూడా 100 మ్యాచ్ల మైలురాయి అందుకోలేదు. 2016లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్లో అరంగేట్రం చేసిన రిషభ్ పంత్.. అప్పటి నుంచి ఈ జట్టుకే ఆడుతున్నాడు. ఘోర రోడ్డు ప్రమాదంతో గత సీజన్కు దూరమైన అతను.. ఏడాదిన్నర తర్వాత ఈ సీజన్తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు.

పంజాబ్ కింగ్స్తో జరిగిన గత మ్యాచ్లో 18 పరుగులే చేసి నిరాశపర్చినా.. కీపింగ్లో మాత్రం సత్తా చాటాడు. అరంగేట్ర సీజన్లో రూ. 1.90 కోట్ల ధర పలికిన పంత్.. ఇప్పుడు కెప్టెన్గా రూ. 16 కోట్లు తీసుకుంటున్నాడు. ఇప్పటి వరకు 99 మ్యాచ్లో 34.41 సగటుతో 2856 పరుగులు చేశాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున రిషభ్ పంత్ తర్వాత అమిత్ మిశ్రా 99, శ్రేయస్ అయ్యర్ 87, డేవిడ్ వార్నర్ 82, వీరేంద్ర సెహ్వాగ్ 79 మ్యాచ్లు ఆడారు.ఓవరాల్గా ఐపీఎల్లో ఓ జట్టు తరఫున 100 మ్యాచ్లు పూర్తి చేసుకున్న ఏడో ప్లేయర్గా రిషభ్ పంత్ నిలిచాడు.

అందరి కన్నా ముందు సీఎస్కే తరఫున సురేశ్ రైనా 100 మ్యాచ్ల మైలురాయి అందుకున్నాడు. అతని తర్వాత హర్భజన్ సింగ్(ముంబై ఇండియన్స్), విరాట్ కోహ్లీ(ఆర్సీబీ), గౌతమ్ గంభీర్(కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్(అజింక్యా రహానే), సన్రైజర్స్(భువనేశ్వర్ కుమార్), రిషభ్ పంత్(ఢిల్లీ)లు ఈ ఫీట్ సాధించారు.

మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రిషభ్ పంత్ తెలిపాడు.

# రియాన్ పరాగ్ కిర్రాక్ కొట్టుడు




- రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరు
- ఐపీఎల్‌లో నేడు రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్
- టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్
- 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు
- 45 బంతుల్లో 84 పరుగులు చేసిన రియాన్ పరాగ్
- 7 ఫోర్లు, 6 సిక్సర్లతో బీభత్సం

యువ ఆటగాడు రియాన్ పరాగ్ చెలరేగడంతో రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరు చేసింది. ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 185 పరుగులు చేసింది.

రాజస్థాన్ ఇన్నింగ్స్ లో రియాన్ పరాగ్ ఆటే హైలైట్. ఓ దశలో రాజస్థాన్ 150 పరుగులు చేయడమే గొప్ప అనుకుంటే, ఆఖర్లో రియాన్ పరాగ్ విజృంభణతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది.

ఆన్రిచ్ నోర్జ్యా విసిరిన ఇన్నింగ్స్ చివరి ఓవర్లో పరాగ్ కొట్టుడు పతాకస్థాయికి చేరింది. ఆ ఓవర్లో పరాగ్ 3 ఫోర్లు, 2 సిక్సులు బాదడం విశేషం. దాంతో ఆ ఓవర్లో రాజస్థాన్ జట్టుకు ఏకంగా 25 పరుగులు లభించాయి. మొత్తమ్మీద 45 బంతులు ఎదుర్కొన్న పరాగ్ 7 ఫోర్లు, 6 సిక్సులతో 84 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

ఇక రవిచంద్రన్ అశ్విన్ కూడా తన బ్యాట్ ఝుళిపించాడు. అశ్విన్ 19 బంతుల్లో 3 సిక్సర్లతో 29 పరుగులు చేశాడు. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ 12 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులు సాధించాడు. హెట్మెయర్ 1 సిక్స్, 1 ఫోర్ కొట్టి 14 పరుగులతో అజేయంగా నిలిచాడు.

అంతకుముందు, ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (5), జోస్ బట్లర్ (11) విఫలమయ్యారు. కెప్టెన్ సంజు శాంసన్ (15) కూడా అదే బాటలో నడిచాడు. అయితే, రియాన్ పరాగ్ అదిరిపోయే పెర్ఫార్మెన్స్ తో ఇన్నింగ్స్ స్వరూపాన్ని మార్చివేశాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 1, ముఖేశ్ కుమార్ 1, ఆన్రిచ్ నోర్జ్యా 1, అక్షర్ పటేల్ 1, కుల్దీప్ యాదవ్ 1 వికెట్ తీశారు.

# క్లాసెన్‌కు కావ్య మారన్ స్పెషల్ గిఫ్ట్!

ఉప్పల్ వేదికగా జరిగిన సన్రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్ను క్రికెట్ అభిమానులకు ఎప్పటికీ మరిచిపోలేరు. ఈ పోరు ఫ్యాన్స్కు ఫుల్ మీల్స్ అందించింది. మ్యాచ్లో తొలి బంతి నుంచి ఆఖరి వరకు ప్రేక్షకులు ఎంజాయ్ చేశారు. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్లో వినోదంతో పాటు రికార్డులు నమోదయ్యాయి. ఐపీఎల్లో కొత్త చరిత్ర లిఖించబడింది.

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక టీమ్ స్కోరు ( 277/3), అత్యధిక ఛేజింగ్ స్కోరు ( 246/5), అత్యధిక సిక్సర్ల (38) సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. అంతేగాక టీ20 క్రికెట్లోనే అత్యధిక పరుగులు (523) నమోదైన మ్యాచ్గా ఈ పోరు నిలిచింది. ఇక తరఫున కూడా ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి. అత్యంత వేగంగా అర్ధశతకం సాధించిన సన్రైజర్స్ బ్యాటర్గా అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు.

523 పరుగులు నమోదైన ఈ మ్యాచ్లో అంతిమంగా ముంబైపై హైదరాబాద్ 31 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట సన్రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 277 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ (62; 24 బంతుల్లో), అభిషేక్ శర్మ (63; 23 బంతుల్లో), మార్క్రమ్ (42★; 28 బంతుల్లో), క్లాసెన్ (80★; 34 బంతుల్లో) సత్తాచాటారు. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లకు అయిదు వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. తిలక్ వర్మ (64; 34 బంతుల్లో), టిమ్ డేవిడ్ (42★; 22 బంతుల్లో), ఇషాన్ కిషన్ (34; 13 బంతుల్లో) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

అయితే సన్రైజర్స్ హైదరాబాద్ రికార్డు స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించిన క్లాసెన్కు ఫ్రాంచైజీ ప్రత్యేక బహుమతి ఇచ్చింది. గోల్డ్ కలర్లో ఉన్న భారీ మెడల్తో సత్కరించింది. అయితే దీనిపై నెటిజన్లు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. 'కోకాపేట క్లాసెన్ను సన్రైజర్స్ సీఈవో కావ్య మారన్ బహుమతిగా ఇచ్చింది' అంటూ ఫన్నీ కామెంట్లు పెడుతున్నాడు.

కాగా, సన్రైజర్స్ హైదరాబాద్, ఆరెంజ్ ఆర్మీ అనుబంధం గురించి క్లాసెన్ మాట్లాడాడు.'నా గడ్డం ఆరెంజ్,నా షూ కూడా ఆరెంజ్, అంతేగాక నాకు ఆరెంజ్ అంటే చాలా ఇష్టం' అంటూ అభిమానులను ఉద్దేశిస్తూ క్లాసెన్ పేర్కొన్నాడు. కాగా, ఆదివారం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో హైదరాబాద్ తలపడనుంది. సాయంత్రం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.



# కెప్టెన్‌గా చెత్త రికార్డు సాధించా.. హ్యాపీనే!




ముంబై ఇండియన్స్ కెప్టెన్గా బాధ్యతలు అందుకున్న తర్వాత హార్దిక్ పాండ్యకు ఏదీ కలిసి రావట్లేదు. జట్టులో, బయటా హార్దిక్పై ప్రతికూలత వాతావరణం నెలకొంది. రోహిత్ మద్దతుదారులు హేళన చేస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ 17వ సీజన్లో ముంబై వరుసగా రెండు మ్యాచ్లో ఓటమిపాలవ్వడం ఈ స్టార్ ఆల్రౌండర్పై ఒత్తిడి మరింత పెంచింది.అయితే విజయాలు పక్కనపెడితే కెప్టెన్గా ఎవరూ కోరుకోని రికార్డును తన పేరిట హార్దిక్ మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థి జట్టుకి అత్యధిక స్కోరు ఇచ్చిన సారథిగా చెత్త రికార్డు నమోదుచేశాడు. ఉప్పల్ వేదికగా నిన్న సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో ఈ పేలవమైన రికార్డు నమోదైంది. అంతేగాక హార్దిక్ కెప్టెన్సీ వ్యూహాలపై దారుణంగా విమర్శలు వస్తున్నాయి. బుమ్రాకు మరోసారి ఆలస్యం బంతిని అందించి మూల్యం చెల్లించుకున్నాడని మాజీ క్రికెటర్లు సైతం విమర్శిస్తున్నారు. మరోవైపు బ్యాటింగ్లోనూ హార్దిక్ నిరాశపరిచాడు. 20 బంతుల్లో 24 పరుగులే చేశాడు. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్యపై నెట్టింట్లో ట్రోల్స్ మొదలయ్యాయి. 'అత్యధిక పరుగులు ఇచ్చిన కెప్టెన్గా ఉండటం సంతోషమే. ప్రత్యేకంగా ఉన్నా' అంటూ హార్దిక్పై మీమ్స్ వస్తున్నాయి.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 277 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్ (62; 24 బంతుల్లో) మొదలుపెట్టిన విధ్వంసాన్ని అభిషేక్ శర్మ (63; 23 బంతుల్లో) కొనసాగించాడు. మార్క్రమ్ (42★; 28 బంతుల్లో)తో కలిసి క్లాసెన్ (80★; 34 బంతుల్లో) ఊచకోతతో ఇన్నింగ్స్ ముగించాడు. అనంతరం ఛేదనలో ముంబై అసాధారణ పోరాటం చేసింది. 20 ఓవర్లకు అయిదు వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. తిలక్ వర్మ (64; 34 బంతుల్లో), టిమ్ డేవిడ్ (42★; 22 బంతుల్లో), ఇషాన్ కిషన్ (34; 13 బంతుల్లో) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

## తిలక్ వర్మ..నీకు దండంరా బాబు!



ఉప్పల్ వేదికగా ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్హెచ్ ఇన్నింగ్స్ అనంతరం మ్యాచ్ ఫలితంపై అందరూ ఓ అంచనాకు వచ్చారు. హైదరాబాద్దే గెలువు అని భావించారంతా.

ఎందుకంటే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా సన్రైజర్స్ నిలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 277 పరుగులు చేసింది. గత ఆర్సీబీ 263 పరుగుల రికార్డును బ్రేక్ చేసింది. ట్రావిస్ హెడ్ (62; 24 బంతుల్లో) మొదలుపెట్టిన విధ్వంసాన్ని అభిషేక్ శర్మ (63; 23 బంతుల్లో) కొనసాగించాడు. మార్క్రమ్ (42★; 28 బంతుల్లో)తో కలిసి క్లాసెన్ (80★; 34 బంతుల్లో) ఊచకోతతో ఇన్నింగ్స్ ముగించాడు.

టీ20లో 278 పరుగుల లక్ష్యాన్ని సాధించాలంటే ఏ జట్టుకైనా అసాధ్యమే. కానీ ముంబై గొప్పగా ప్రయత్నించింది. 20 ఓవర్లకు అయిదు వికెట్లు కోల్పోయి 246 పరుగులు చేసింది. ఐపీఎల్ ఛేదనలో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా ముంబై నిలిచింది. హైదరాబాద్ అభిమానులు భయపడేలా తిలక్ వర్మ (64; 34 బంతుల్లో) బ్యాటింగ్ చేశాడు.

టిమ్ డేవిడ్ (42★; 22 బంతుల్లో), ఇషాన్ కిషన్ (34; 13 బంతుల్లో) కూడా గొప్పగానే ఆడారు.

అయితే తిలక్ వర్మ క్రీజులో ఉన్నంతసేవు ముంబై రికార్డు విజయాన్ని అందుకునేలా కనిపించింది. తిలక్ ధాటికి ముంబై 14 ఓవర్లలో 182/3 స్కోరు చేసింది. తిలక్ జోరు చూస్తుంటే ముంబైని గెలిపించేలా ఉన్నాడు. కానీ బ్రేక్ తర్వాత బంతి అందుకున్న కమిన్స్ స్లో బౌన్సర్తో తిలక్ను ఔట్ చేశాడు. తిలక్ ఔటవ్వడంతో సన్రైజర్స్ అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.

ఫ్యాన్స్ మాత్రమే కాదు ఎస్ఆర్హెచ్ సీఈవో కావ్య మారన్ కూడా ఓ భారం తీరిపోయిందన్నట్లుగా ఎక్స్ప్రెషన్స్ ఇచ్చింది. తిలక్ మైదానాన్ని వీడుతుంటే దండం పెడుతూ ఊపిరిపీల్చుకుంది. ఆ తర్వాత హైదరాబాద్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి జట్టును గెలిపించారు. విజయానంతరం సంతోషంతో కావ్య చిందులు వేసింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది.

## రెండుగా చీలిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ మాట వినని రోహిత్ గ్రూప్!



ఐపీఎల్ 2024 సీజన్లో ముంబై ఇండియన్స్ వరుసగా రెండో ఓటమి చవిచూసింది. సన్రైజర్స్ హైదరాబాద్తో బుధవారం జరిగిన మ్యాచ్లో 31 పరుగుల తేడాతో చిత్తయ్యింది. పేలవ బౌలింగ్తో ప్రత్యర్థి జట్టుకు 277 పరుగులు సమర్పించుకున్న ఐపీఎల్ టీమ్గా అప్రతిష్టను మూటగట్టుకుంది. వరుసగా రెండు మ్యాచ్ల ఓడిన నేపథ్యంలోముంబై ఇండియన్స్ రెండు గ్రూప్లుగా చీలిందనే ప్రచారం ఊపందుకుంది.

మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రస్తుత కెప్టెన్ హార్దిక్ పాండ్యాలు జట్టులో రెండు గ్రూప్లు మెయింటేన్ చేస్తున్నారని ఓ జాతీయ దినపత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. హార్దిక్ పాండ్యాను కెప్టెన్గా నియమించడాన్ని సహించలేని జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ రోహిత్ శర్మ గ్రూప్లో ఉన్నారని, హార్దిక్ పాండ్యా వైపు ఇషాన్ కిషన్తో పాటు మరికొందరు ఆటగాళ్లు ఉన్నారని తెలిపింది.

రోహిత్ శర్మ గ్రూప్.. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ఏ మాత్రం సహకరించడం లేదని, తొలి రెండు మ్యాచ్లో వారి మధ్య ఉన్న విభేదాలు మైదానంలో స్పష్టంగా కనిపించాయని పేర్కొంది. హార్దిక్ సూచనలను బుమ్రా పట్టించుకోకపోవడం.. హార్దిక్తో కలిసి తిలక్ వర్మ సరైన సమన్వయంతో బ్యాటింగ్ చేయకపోవడం ఈ వాదనకు బలం చేకూరుస్తోందని తెలిపింది.

హార్దిక్ పాండ్యాకు టీమ్ మేనేజ్మెంట్ నుంచి పూర్తి సపోర్ట్ ఉందని, జట్టులోని అంతర్గత విభేదాలు తొలగించేందుకు ప్రయత్నిస్తుందని కూడా రాసుకొచ్చింది. ఈ క్రమంలోనే హార్దిక్ పాండ్యా ఓ అడుగు వెనుకేసి రోహిత్ శర్మ సలహాలు కోరుతున్నాడని, ఫీల్డ్ సెటప్ విషయంలోనూ రోహిత్ సలహాలు తీసుకుంటున్నాడని పేర్కొంది.

మరోవైపు సోషల్ మీడియా వేదికగా హార్దిక్ పాండ్యాపై కొందరు అభిమానులు, మాజీ క్రికెటర్లు విపరీతంగా ద్వేషిస్తున్నారు. గుజరాత్ టైటాన్స్తో తొలి మ్యాచ్లో హార్దిక్ పాండ్యాను తీవ్రంగా అవమానించిన అభిమానులు.. సన్రైజర్స్ హైదరాబాద్తో మ్యాచ్లోనూ అలానే ఎగతాళి చేశారు. హార్దిక్ చేసే ప్రతీ పనిని భూతద్దంలో చూస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. బ్యాటింగ్కు సిద్దమైన హార్దిక్ పాండ్యా డగౌట్లో మలింగాను లేపి అతని కుర్చిలో కూర్చోమనడాన్ని కూడా తప్పుబడుతూ ట్రోల్ చేస్తున్నారు.

జట్టులో గ్రూప్ మెయింటేన్ చేయడం రోహిత్ శర్మకు అలవాటేనని, విరాట్ కోహ్లీ కెప్టెన్గా ఉన్నప్పుడు కూడా అతను ఇలానే గ్రూప్ల మెయింటేన్ చేశారని మరికొందరు ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# టిల్లు స్క్వేర్ థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది

## ఫ్యామిలీ స్టార్ చూస్తూ సమ్మర్ మొత్తం ఎంజాయ్ చేస్తారు

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దిల్ రాజు. దర్శకుడు పరశురామ్ పెట్ల పాల్గొన్నారు. ప్రేక్షకుల సందడి మధ్య ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా... దర్శకుడు పరశురామ్ పెట్ల మాట్లాడుతూ – ఫ్యామిలీ స్టార్ సినిమా గురించి నేను ఒక్కటే మాట చెప్పదలుచుకున్నాను. ఈ సినిమాను, హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ను ప్రతి



తెలుగు ప్రేక్షకుడు, ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్ల పాటు గుర్తుంచుకుంటారు. ఈ సినిమాను ఏప్రిల్ 5న థియేటర్స్ లో హాయిగా చూడండి. ఐ ఫీస్ట్ లాంటి సినిమా ఇది. విజయ్, మృణాల్ క్యారెక్టర్స్, విజువల్స్, మ్యూజిక్, ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ ..వంటి అన్ని అంశాలు మీకు నచ్చేలా ఉంటాయి. థియేటర్ లో మిమ్మల్ని కలుస్తాను. అన్నారు. ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ చూస్తే – ట్రైలర్ కూల్ ఫ్యామిలీ, లవ్ ఎంటర్ టైనర్ గా ఉండి ఆకట్టుకుంటోంది. హీరోయిజం, ఫ్యామిలీ ఎలిమెంట్స్, లవ్, హ్యూమర్, యాక్షన్ ..అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో అన్ని వర్గాల ఆడియెన్స్ ఎంజాయ్ చేసేలా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. సివిల్ ఇంజినీర్ గోవర్థన్ క్యారెక్టర్ లో విజయ్ దేవరకొండ, ఇందుగా మృణాల్ ఠాకూర్ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. విజయ్, మృణాల్ జంట మధ్య కెమిస్ట్రీ బాగుంది. డైరెక్టర్ పరశురామ్ పెట్ల హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ రూపొందించడంలో తన ప్రత్యేకతను మరోసారి చూపించారు. ఫ్యామిలీ స్టార్ ష్యూర్ సమ్మర్ బ్లాక్ బస్టర్ అనే ఇంప్రెషన్ ట్రైలర్ కలిగించింది. ఫ్యామిలీ స్టార్ సినిమా మీదున్న హైప్ కు తగినట్లు ట్రైలర్ కట్ చేశారు. కథను ఏమాత్రం మిస్ లీడ్ చేయకుండా ట్రైలర్ ఉండటం మరో విశేషం. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ వంటి టెక్నికల్ అంశాల్లో ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ టాప్ క్వాలిటీతో కనిపిస్తోంది.

## శశివదనే సాంగ్ రిలీజ్.. ఏప్రిల్ 19న విడుదల

*గోదారి అటు వైపో*
*నాదారి ఇటు వైపో*
*అమ్మాయి నీదారెటువైపో...*



అంటూ అమ్మాయిని చూసి మన హీరో పాట పాడేస్తున్నాడు. మనసు పడ్డ అమ్మాయి కనిపించకపోతే అబ్బాయి మనసు ఎలా ప్రశ్నలతో నిండిపోతుందో.. ఈ పాట వింటే అర్థమవుతుంది. అమ్మాయి కోసం వెతికే అబ్బాయి అన్వేషణ తెలుసుకోవాలంటే శశివదనే సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. పలాస 1978 ఫేం రక్షిత్ అట్లూరి కోమలీ ప్రసాద్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం శశివదనే. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్.స్టూడియోస్ బ్యానర్స్పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు.
ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన మూవీ టైటిల్ సాంగ్ శశివదనే.., డీజే పిల్లా.. అనే సాంగ్కు ట్రెమెండెస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే రీసెంట్గా విడుదలైన టీజర్కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి గోదారి అటు వైపో... పాటను మేకర్స్ విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తూ పాడిన ఈ పాటను కిట్టు విస్సా ప్రగడ రాశారు. శరవణన్ వాసుదేవన్ సంగీతం సమకూరుస్తోన్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రాఫర్గా, ఎడిటర్గా గ్యారీ బి.హెచ్ వర్క్ చేస్తున్నారు.

## ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా టిల్లుస్క్వేర్

ఈమధ్య కాలంలో తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సీక్వెల్ అంటే 'టిల్లు స్క్వేర్' అని చెప్పవచ్చు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన 'డీజే టిల్లు' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ చిత్రం యువత మరియు సినీ ప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్ను సంపాదించుకుంది. దాంతో ఈ చిత్రానికి సీక్వెల్ గా వస్తున్న 'టిల్లు స్క్వేర్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పాటలు, ప్రచార చిత్రాలు ఆ అంచనాలను రెట్టింపు చేశాయి. చిత్ర దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా 'డీజే టిల్లు' పాటలను, మాటలను మీ జీవితంలో ఒక భాగం చేశారు. ఇప్పుడు 'టిల్లు స్క్వేర్' చిత్రాన్ని కూడా అలాగే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. మార్చి 29న థియేటర్లకు వెళ్ళి చూడండి, ఖచ్చితంగా ఈ సినిమా మీకు నచ్చుతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నాగవంశీకి, చినబాబుకి, త్రివిక్రమ్కి ధన్యవాదాలు. సిద్ధుతో ఈ రెండేళ్ల ప్రయాణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ కృతజ్ఞతలు. 'డీజే టిల్లు' మిమ్మల్ని ఎంతలా అలరించిందో.. 'టిల్లు స్క్వేర్' మిమ్మల్ని అంతకుమించి అలరిస్తుంది.



## శివమల్లాల నిర్మాతగా నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా



టాలీవుడ్లో నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా పేరుతో ప్రారంభం అయ్యింది. సీనియర్ జర్నలిస్ట్ శివమల్లాల ఈ బ్యానర్ నిర్మాత. ఈ సినిమా శివమ్ మీడియా లోగో మరియు బ్యానర్ను ప్రముఖ నటులు అలీ నిర్మాత, దర్శకులు ప్రవీణా కడియాల , అనిల్ కడియాల చేతుల మీదుగా బ్యానర్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ శివ నా తమ్ముడు లాంటివాడు. గత 20 ఏళ్లుగా వ్యక్తిగతంగా నాకు ఎంతో సన్నిహితుడు. చిన్న స్థాయి నుండి కెరీర్ను ప్రారంభించి నిర్మాతగా తన బ్యానర్ను స్థాపించి ముందుకు వెళ్లటం ఆనందంగా ఉంది అన్నారు. జ్ఞాపిక ఎంటర్టైన్మెంట్స్ నిర్మాత ప్రవీణా కడియాల మాట్లాడుతూ ఈరోజు నాకు ఎంతో ఆనందంగా ఉంది. మా ముందు చిన్న రిపోర్టర్గా పిఆర్వోగా పనిచేసిన మా శివాయేనా ఒక బ్యానర్ని పెట్టింది అనిపిస్తుంది. శివమ్ మీడియా విషయంలో నేను ఎంతో ప్రౌడ్గా ఫీలవుతున్నాను. ఈ బ్యానర్ద్వారా డబ్బింగ్ సినిమానా, స్ట్రెయిట్ సినిమానా అనే తేడా లేకుండా అనేక మంచి సినిమాలు వస్తాయని రావాలని కోరుకుంటున్నా అన్నారు.

---

ఈ మధ్య కాలంలో తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సీక్వెల్ అంటే 'టిల్లు స్క్వేర్' అని చెప్పవచ్చు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన 'డీజే టిల్లు' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఈ చిత్రం యువత మరియు సినీ ప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్ను సంపాదించు కుంది. దాంతో ఈ చిత్రానికి సీక్వెల్గా వస్తున్న 'టిల్లు స్క్వేర్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పాటలు, ప్రచార చిత్రాలు ఆ అంచనాలను రెట్టింపు చేశాయి. 'టిల్లు స్క్వేర్' చిత్రానికి సిద్ధు జొన్నలగడ్డ కథనం, సంభాషణలు అందించగా.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహించారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్,ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. 'డీజే టిల్లు'కి మించిన వినోదాన్ని అందించడానికి 'టిల్లు స్క్వేర్' చిత్రం మార్చి 29న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గురువారం మీడియాతో ముచ్చటించిన కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. డీజే టిల్లు సమయంలో ప్రేక్షకుల్లో అంచనాల్లేవు. హీరో పాత్ర ఎలా ఉంటుంది అనేది ముందు తెలీదు. అందుకే ఆ పాత్రను చూసి ప్రేక్షకులు సర్ ప్రైజ్ అయ్యారు. ఇప్పుడు అదే పాత్రతో మరోసారి మ్యాజిక్ చేయాల్సి రావడంతో కాస్త ఒత్తిడి ఉండటం సహజం. అయితే ఒత్తిడిని జయించి మెరుగైన అవుట్ పుట్ ని అందించడానికి కృషి చేశాం. రెండింటికి కొనసాగింపుగా ఉంటుంది. పాత్ర కొనసాగింపు పూర్తి స్థాయిలో ఉంటుంది. కథ కొనసాగింపు కూడా కొంత ఉంటుంది కానీ.. అది పాత కథను గుర్తుచేస్తూ కొత్త అనుభూతిని ఇస్తుంది. టిల్లు పాత్ర కూడా సీక్వెల్ లో ఇంకా ఎక్కువ ఎనర్జిటిక్ గా ఉంటుంది. ఎందుకంటే ఈసారి ఇంకా పెద్ద సమస్యలో ఇరుక్కుంటాడు. ఆ సమస్య ఏంటి అనేది ఇప్పుడే చెప్పను. థియేటర్ లో చూసి ఎంజాయ్ చేస్తారు. చాలా సర్ ప్రైజ్ లు, షాక్లు ఉంటాయి. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు ఎక్కడా నవ్వడు.. కానీ అందరినీ ఫుల్గా నవ్విస్తాడు. కథలో ఏ పాత్రకు ఉం డాల్సిన ప్రాధాన్యత ఆ పాత్రకు ఉంటుంది. డీజే టిల్లులో కూడా హీరో, హీరోయిన్ రెండు పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పుడు టిల్లు స్క్వేర్ కూడా అలాగే ఉంటుంది. హీరో పాత్ర లేకపోతే హీరోయిన్ పాత్ర పండదు, అలాగే హీరోయిన్ పాత్ర లేకపోతే హీరో పాత్ర పండదు. సినిమాకి ఎంత అవసరమో అంత ఉంచాము. కామెడీ సినిమా కాబట్టి ఎక్కువ నిడివి లేకపోతేనే ఎక్కడా బోర్ కొట్టించకుండా ప్రేక్షకులను పూర్తిస్థాయి వినోదాన్ని అందించగలం.



## నటనకు ప్రాధాన్యం ఉన్న సినిమాలే చేస్తాను

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో. కొత్త కాన్సెప్ట్తో రాబోతోన్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న రాబోతోంది. ఈ క్రమంలో హీరోయిన్ ఆయుషి పటేల్ మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే.. నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలా ఉండదు. ఒక్కో సీన్లో ఒక్కోలా ప్రేక్షకులకు అనిపిస్తుంది. నా పాత్రకు ఇంటర్వెల్లో ఒకలా, క్లైమాక్స్లో మరో ఒపీనియన్ వస్తుంది. చిన్నతనం నుంచీ నాకు సినిమాలంటే ఇష్టం. నేను పవన్ కళ్యాణ్ గారి అభిమానిని. ఆయనలానే ఎదగాలని అనుకునేదాన్ని. ఈ మూవీ నాకు ఓ మేనేజర్ వల్ల వచ్చింది. ఈ మూవీ కోసం ఎన్నో వర్క్ షాప్స్ చేశాం. ఆ టైంలోనే హీరో విశ్వతో కలిసి ఎన్నో సీన్ల గురించి చర్చించుకున్నాం. కడపలో అందమైన లొకేషన్స్ చాలా ఉన్నాయి. అక్కడి ప్రజలు ఎంతో సపోర్ట్ చేశారు. అక్కడ ఈ చిత్రాన్ని ఎంతో సరదాగా షూట్ చేశాం. చాలా పార్ట్ అక్కడే షూట్ చేశాం. కొంత మాత్రం హైద్రాబాద్లో షూట్ చేశాం. ప్రస్తుతం మేం ఈ మూవీ ప్రమోషన్స్ కోసం టూర్స్ వేస్తున్నాం. వెళ్లిన ప్రతీ చోటా మంచి రెస్పాన్స్ వస్తోంది. మమ్మల్ని అందరూ గుర్తు పడుతున్నారు. మా సినిమా టీజర్, ట్రైలర్ గురించి చెబుతున్నారు. మా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అందరూ కూడా నా గురించి, నా ఫస్ట్ సినిమా గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు.
రెండు గంటలకు పైగా నాకు కథను నెరేట్ చేశారు. ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది. మా దర్శకుడు ఎప్పుడూ కూడా కట్ చెప్పరు. కట్ చెబితే ఎండ్లో వచ్చే ఎక్స్ప్రెషన్స్ మిస్ అవుతాయ్ అని కట్ చెప్పరు. మా దర్శకుడు ఎంతో సరదాగా షూటింగ్ చేసేవారు. కథ ఏం చెప్పారో.. అదే తీశారు. ఆర్ఆర్ వల్ల సినిమా మరోస్థాయికి వెళ్లింది.

## అక్షయ్కుమార్ బడే మియాన్ చోటే మియాన్



బాలీవుడ్ యాక్టర్స్ అక్షయ్కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ సినిమా బడే మియాన్ చోటే మియాన్. ఈ మూవీకి అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజు సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీలో మానుషి ఛిల్లార్, అలయ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీని ఈద్ సందర్భంగా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల చేయనున్నారు. ఇక ఈ మూవీ నుంచి విడుదలైన గ్లింప్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్లో భాగంగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు. ట్రైలర్ ను గమనిస్తే... స్టన్నింగ్ యాక్షన్ సీన్స్తో సాగుతూ సిని మాపై క్యూరి యాసిటీ పెంచు తోంది. యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ తెరకెక్కుతున్న ఈ మూవీలో అక్షయ్కుమార్, టైగర్ ష్రాఫ్ ఆర్మీ పాత్రలో ఫుల్ యాక్షన్ మోడ్లో కనిపించారు. ఈ సినిమాని పూజా ఎంటర్టైన్మెంట్స్, ఆజ్ ఫిలింస్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీని హిందీతో పాటు అన్ని దక్షిణాది భాషల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాకు సుల్తాన్, టైగర్ జిందా హై వంటి పలు బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహించారు.

## మనమే ఫస్ట్ సింగిల్

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్మార్క్ 35వ చిత్రం 'మనమే' ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్తో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. టైటిల్ గ్లింప్స్ కూడా చాలా ప్లజంట్ గా ఉంది. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తోంది. వివేక్ కూచిభొట్ల సహ



నిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్ మేకర్స్ ఫస్ట్ సింగిల్– ఇక నా మాటను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభిం చారు. కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ రీసెంట్ ఆల్బమ్లు ఖుషి, హాయ్ నాన్న బ్లాక్బస్టర్లుగా కావడంతో టాప్ ఫామ్ లో వున్నారు. హేషమ్ ట్యూన్ స్కోర్ చేయడంతో పాటు, ఈ ఫుట్ ట్యాపింగ్ పాటకు వోకల్స్ కూడా అందించారు. ఈ పాటలో ఉపయోగించిన ప్రతి ఇన్స్ట్రుమెంట్ నేచర్ ఎలక్ట్రానిక్. ఇది ఖచ్చితంగా కాలేజ్ కి వెళ్లే యువతలో, ప్రత్యేకంగా సింగిల్స్ ను అలరించబోతుంది. కృష్ణ చైతన్య సాహిత్యం సింగిల్ గా ఉండటం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. హేషామ్ అబ్దుల్ వహాబ్ వినగానే ఆకట్టుకునే పాటని అందించారు, అతని వాయిస్ మరింత ఫన్ ని యాడ్ చేసింది.

## సముద్రుడు ట్రైలర్ విడుదల

కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధా వత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ సముద్రుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో నేడు ఫిల్మ్ ఛాంబర్ లో చిత్ర యూనిట్ ట్రైలర్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్ రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షులు



వీరశంకర్, డైరెక్టర్స్ సముద్ర, ప్రముఖ నిర్మాతలు రామసత్యన్నారాయణ, ముత్యాలరాందాస్, పీపుల్ మీడియా ఎగిక్యూటివ్ ప్రొడ్యూ సర్ కాసుల శ్రీధర్, చిత్ర కో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, సొములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ నార దాసి మాట్లాడుతూ మత్యకారుల జీవితాలను ప్రతిబిం బిస్తూ రూపొందించిన చిత్రమిది..సముద్రమే వారి జీవనాధారం.. అలాంటి సము ద్రంలోకి వారు వెళ్లకుండా ప్రభుత్వం ఆంక్షలు విధించే పరి స్థితుల్లో వారి జీవన పోరాటం, వారి మనో వేదనే ఈ చిత్రం అన్నారు..మా చిత్రంలో పెద్ద ఆర్టిస్టులు అందరూ నటిం చారు. మా చిత్ర ట్రైలర్ను, పాటలను పాత్రి కే యుల సమ క్షంలో ప్రదర్శించడం ఆనందంగా ఉందని, త్వరలోనే సినిమా రిలీజ్ కూడా చేస్తామన్నారు.



## ఫైటర్ రాజా థ్రిల్లింగ్ టీజర్

పచ్చీస్ సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన పాపులర్ స్టైలిస్ట్ రామ్స్ తన రెండవ సినిమా 'ఫైటర్ రాజా'ని కృష్ణ ప్రసాద్ వత్యం దర్శకత్వంలో చేస్తున్నారు. రన్వే ఫిల్మ్స ప్రొడక్షన్ నెం.2గా దినేష్ యాదవ్, పుష్పక్ జైన్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. రీసెంట్గా ఈ సినిమా ఫస్ట్లుక్ని విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు టీజర్ను విడుదల చేశారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్



టీజర్ ను గ్రాండ్ గా లాంచ్ చేశారు.
హిరో తన తండ్రి అడుగుజాడలను అనుసరిస్తూ స్క్రాప్ అమ్మడం ద్వారా డబ్బు సంపాదిస్తుంటాడు. కానీ తన ఆసక్తి ఫైటింగ్ చేయడమే. అతను సినిమాల్లో ఫైటర్గా పనిచేస్తాడు. అతనికి అదే డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న గర్ల్ ఫ్రెండ్ కూడా ఉంది. అతను వివిధ సమస్యలకు పరిష్కారాలను ఇవ్వడానికి సెటిల్మెంట్ వ్యాపారాన్ని ప్రారంభిస్తాడు. రామ్స్ తన సొంత బిజినెస్ ని నిర్వహించే ఫైటర్ పాత్రలో అద్భుతంగా నటించాడు. యూనిక్ కామిక్ టైమింగ్ తో ఆకట్టుకున్నాడు. అతని క్యారెక్టర్ సీరియస్ గా కనిపించినా ఫన్ జనరేట్ చేసింది. అయితే, దర్శకుడు సినిమాలోని కోర్ ఎలిమెంట్ను ఇంకా రివిల్ చేయలేదు.
తనికెళ్ల భరణి, శివ నందు, రోషన్, తాగుబోతు రమేష్, సత్య ప్రకాష్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో మాయ కృష్ణన్ కథానాయిక. శ్రీధర్ కాకిలేటి కెమెరా పనితనం, స్మరన్ సాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఆకట్టుకున్నాయి. హరిశంకర్, అవంతి రుయా ఎడిటర్స్ గా పని చేస్తున్నారు.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044